
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
16
గురువారం 4 జనవరి 2018

ప్రమాదానికి గురైన వాహనం ఇదే..



కూలిన వలస బతుకులు

- ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురి మృతి..
- మృతుల్లో ఆరుగురు మహిళలు
- నల్గొండ జిల్లా ద్వారపల్లి నుంచి వస్తుండగా..
- అరగంట ఉంటే ఊరికి చేరేవారు
- అందరూ హొళగుంద మండలం కొత్తపేట వాసులు
- వాహనం టైరు పగలడం వల్లే ప్రమాదం



ఊహాచిత్రం

వారంతా చెమటతో మట్టిని బంగారం చేస్తారు. కరువు తరిమేసింది. ఊర్లో ఆకలి తీరలేదు. ఉపాధి పథకం ఆదుకోలేదు. జీవనం దుర్భరంగా మారింది. పస్తులుండలేక పొట్ట చేతపట్టుకుని వలస బాట పట్టారు. నల్గొండ జిల్లా ద్వారపల్లిలో పత్తి తీసే పనికి వెళ్లారు. రెండు నెలలపాటు కూలి చేసుకుని తిరుగు పయనమయ్యారు. వస్తూ బియ్యం కొనుక్కొని ఓ వాహనంలో బయల్దేరారు. 13 గంటలు.. 580 కిలోమీటర్లు ప్రయాణించారు. మరో అరగంటలో సొంతూరికి చేరుకుంటారు. అందరూ నిద్రమత్తులో ఉన్నారు. అంతలోనే ఘోరం జరిగిపోయింది. టైరు పగిలిపోవడంతో వాహనం అదుపు తప్పింది. బోల్తాపడి పది అడుగుల దూరంలో ఆగిపోయింది. హాహాకారాలు.. చెల్లాచెదురుగా మృతదేహాలు.. చావుబతుకుల పొలిమేరలో రక్తగాయాలు.. బతుకు పోరులో ఏడు జీవితాలు ఛిద్రమై పోయాయి. పది కుటుంబాల్లో విషాదం అలముకుంది.

మృతి చెందిన గోవిందమ్మ, హనుమంతమ్మ, ఈరమ్మ, నర్సమ్మ, శేకమ్మ, చిన్నమంగమ్మ, నారాయణ (ఫైల్ ఫొటోలు)

2





కథనం 8లో..

నివారించలేమా?

- రక్తమోడుతున్న రహదారులు.. మూడు రోజుల్లో 17 మంది మృతి
- వాహనచోదకుల్లో మితిమీరిన నిర్లక్ష్యం.. అతి వేగమూ కారణమే..
- ప్రజల్లో మార్పు వస్తేనే తగ్గుతాయంటున్న అధికారులు

● కొత్తపేటకు చెందిన భీమలింగప్పకు ఇద్దరు భార్యలు. నర్సమ్మ (45), ఈరమ్మ (42). ఇద్దరూ అక్కాచెల్లెళ్లు. మొదటి భార్యకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, రెండో భార్యకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు జన్మించారు. ఐదేళ్ల క్రితం భీమలింగప్ప మృతి చెందారు. పిల్లలకు పెళ్లిళ్లు చేశాక అక్కాచెల్లెళ్లు కూలీ చేసుకుని బతుకుతున్నారు. ఊరివాళ్లతోపాటు వీరూ కూలి పనులకు వెళ్లారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ మృతి చెందారు.

● నారాయణ తన భార్య సుంకమ్మతో కలిసి పత్తి పనులకు వెళ్లాడు. 4వ తరగతి చదువుతున్న స్రవంతిని తన తండ్రి వద్దే ఉంచి వెళ్లాడు. తండ్రికి ఆరోగ్యం సరిగా లేకుంటే వారం క్రితం చూసేందుకు కొత్తపేట గ్రామానికి వచ్చాడు. ఆ సమయంలో స్రవంతి తాను కూడా వస్తానని వెంటపడడంతో తీసుకెళ్లాడు. తిరుగు ప్రయాణంలో నారాయణ చనిపోగా కూతురు స్రవంతి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది.



ముత్యాలపాడులో ఎద్దుల బండిపై మంత్రి అఖిల

సమస్యలు తెలుసుకుంటూ..

7

జిల్లాలో బుధవారం జరిగిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, మంత్రి అఖిలప్రియ, శాసనమండలి చైర్మన్ ఫరూక్ తదితరులు వేర్వేరుచోట్ల పాల్గొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

నేడు నీలకంఠేశ్వరుడి రథోత్సవం

16

తరలిరానున్న వేలాది మంది భక్తులు

ఏర్పాట్లు చేసిన అధికారులు

2 8 మంది ఉపాధ్యాయులకు సావిత్రీబాయి పూలే అవార్డు

పెద్దాసుపత్రిలో ఇంటి దొంగలు!

రోగి ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు

ప్రభుత్వాసుపత్రిలో అంజియోగ్రామ్

ప్రైవేట్ ఆసుపత్రిలో స్టంట్ వేశారు

ఎన్టీఆర్ వైద్యసేవ ఆదాయానికి గండి కొట్టిన వైనం 3

అదేమీ లేదంటున్న అధికారులు

'కూలి'న వలస బతుకులు

- ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురి మృతి
- మృతుల్లో ఆరుగురు మహిళలు
- నల్గొండ జిల్లా ద్వారపల్లి నుంచి వస్తుండగా..
- అరగంట గడిచి ఉంటే ఊరు చేరేవారే..
- వాహన టైరు పగలడం వల్లే ప్రమాదం


మృతి చెందిన గోవిందమ్మ


ప్రమాదంలో మృతి చెందిన హనుమంతమ్మ

ఆదోని, జనవరి 3: హొళగుంద మండలం కొత్తపేట వాసుల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. చినుకుపడితే తప్ప మొలకెత్తని మెట్టపొలాలు. వానొస్తే పంట.. లేదంటే పస్తులతో పూట గడపాల్సిన దైన్యం. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు, వారిని నమ్ముకున్న కూలీల బతుకులు దర్భరంగా మారాయి. ఊళ్లో పనులు లేవు. చేద్దామంటే ఉపాధి పనులు చూపలేదు.. పస్తులతో ఉండలేక బతుకు తెరువు కోసం రెండు నెలల క్రితం తెలంగాణలోని నల్గొండ జిల్లా ద్వారపల్లికి వలస వెళ్లారు. అక్కడ పొలంలో పత్తి తీస్తే కిలోకు రూ.8 ఇస్తారంటే కొత్తపేట నుంచి నారాయణ, అనుమంతమ్మ, చిన్న మంగమ్మ, గోవిందమ్మ, నర్సమ్మ, శేఖమ్మ, ఈరమ్మ, నీలమ్మ, బాలరాజు, దుర్గమ్మ, లక్ష్మి.. ఇలా 10 కుటుంబాలకు చెందిన 18 మంది వెళ్లారు. ఆ ఊళ్లో పనులు అయిపోవడంతో సొంతూరు కొత్తపేటకు వెళ్లాలని తమ గ్రామానికి చెందిన ఏపీ21వై 5669 నెంబరు గల వాహన డ్రైవర్, యజమాని అయిన నందప్పకు రెండు రోజుల క్రితం ఫోన్ చేశారు. ఆయన మంగళవారం సాయంత్రం ద్వారపల్లికి చేరుకున్నారు. అప్పటికే మూటాముల్లె సర్దుకున్న కూలీలు.. అక్కడ తక్కువ ధరకే బియ్యం దొరకడంతో ఏడాదికి సరిపడా బస్తాలు వేసుకుని సాయంత్రం 6 గంటలకు బయల్దేరారు. అర్ధరాత్రి 12 గంటలకు జడ్చర్లకు చేరుకోగానే వాహనం వెనుక టైరు పంక్చరైంది. మరో టైరును మార్చుకుని అరగంటలో బయలుదేరారు. కర్నూలు, కోడుమూరు, ఆస్పరి దాటి ఉదయం 7.30 గంటలకు చిన్నహోతూరు సమీపానికి చేరుకోగానే వెనుక వైపు ఎడమ టైరు పెద్ద శబ్దంతో పేలిపోయింది. వాహనం బోల్తాపడి 10 అడుగుల దూరం రోడ్డుపైనే దొర్లుకుపోయింది. క్షతగాత్రుల ఆక్రందనలు మిన్నంటాయి. మృతదేహాలు రోడ్డుపై చిందరవందరగా పడిపోయాయి. కాలు, చేతులు విరిగి కొందరు.. తలకు బలమైన గాయాలై మరికొందరు ఆ బాధతో రోదిస్తున్నారు. నర్సమ్మ (45), శేకమ్మ (45) అక్కడికక్కడే చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ నందప్ప అక్కడి నుంచి పరారయ్యాడు. వాహనంలోని మరో 16 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం తెలుసుకున్న ఆస్పరి ఎస్‌ఐ శంకరయ్య, హెడ్‌కానిస్టేబుల్ కిష్టప్పనాయక్, హోంగార్డు నజీర్‌అహమ్మద్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఆదోని ఏరియా ఆస్పత్రికి ఆటోల్లో తరలించారు. వీరిలో హనుమంతమ్మ (20), గోవిందమ్మ (55) ఆదోని ఏరియా ఆస్పత్రికి చేరుకునేలోగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈరమ్మ (55), నారాయణ (40), చిన్నమంగమ్మ (45)లకు వైద్యులు చికిత్స చేశారు. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. కర్నూలుకు తీసుకెళ్తుండగా వారు కూడా మృతి చెందారు. వీరితో పాటు తీవ్రంగా గాయపడిన బాలిక స్రవంతి కోమాకు చేరుకుంది. ఈ బాలికతో పాటు వెంకటేష్, మంగమ్మ, నీలమ్మ, దుర్గమ్మ, లక్ష్మి, బాలరాజు, శేకన్నలను కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు. ఒక్క స్రవంతి మినహా మిగతా వారు కోలుకుంటున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు.

పరామర్శించిన నాయకులు..

ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, ఆయన తండ్రి ముద్దుబసవన్నగౌడ్ ఆస్పత్రికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సీఐ అబ్దుల్‌గౌస్, ఎస్‌ఐ శంకరయ్య, హొళగుంద ఎస్‌ఐ మారుతి, వైద్యులతో చర్చించారు. తీవ్రంగా గాయపడిన వారిని కర్నూలుకు తరలించేందుకు వీరభద్రగౌడ్ వెంటనే అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయాన్ని వెంటనే బాధిత కుటుంబాలకు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్పీ గోపినాథ్‌జెట్టి కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు.

కేసు నమోదు

త్వరగా గమ్యం చేరాలన్న ఆత్రుతతో వాహనాన్ని ఎక్కడా ఆపకుండా వేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు గుర్తించారు. 600 కి.మీల ప్రయాణంలో జడ్చర్లలో మాత్రమే డ్రైవర్ వాహనాన్ని ఆపాడు. అదీ పంక్చర్ కావడంతో ఆపి అక్కడ స్టెప్నీ వేశాడు. ఆ తర్వాత ఎక్కడా నిలపకుండా నడపడంతో టైర్‌లో వేడిపుట్టి పగిలిపోవడం వల్లే ప్రమాదం జరిగిందని సీఐ అబ్దుల్‌గౌస్ పేర్కొన్నారు. ఏడుగురు మృతికి కారణమైన డ్రైవర్ నందప్పపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఒక అరగంట గడిచి ఉంటే కూలీలు గమ్యస్థానానికి చేరుకునేవారని, లేదా మార్గమధ్యంలో ఓ గంట ఎక్కడైనా వాహనం నిలిపి ఉన్నా ప్రమాదం జరిగేదని కాదని అంటున్నారు.

బాధితుల వివరాలు..

● గంగమ్మ, మల్లేష్ కుమార్తె హనుమంతమ్మ (20) ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. హనుమంతమ్మ ఇంటికి పెద్ద కుమార్తె. మృతురాలు హనుమంతమ్మతో పాటు తల్లి గంగమ్మ, తమ్ముడు వెంకటేష్ కూడా వలస వెళ్లారు. పత్తి కోతల్లో కొంత డబ్బు సంపాదించుకున్నారు. ఇక పనులు లేకపోవడంతో వచ్చిన డబ్బుతో కొన్ని బియ్యం కొనుక్కొని ఊరికి బయల్దేరారు. వీరు బయల్దేరిన వాహనం టైరు పగిలి ఆదుపు తప్పి బోల్తా పడటంతో హనుమంతమ్మ మృతి చెందింది. మృతురాలు తల్లి గంగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. తమ్ముడు వెంకటేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

● గోవిందమ్మ (55) కుటుంబానికి సెంటు పొలం, ఇల్లు లేవు. రోజువారీ కూలీ వీరి జీవనోపాధి. భర్త సిద్దప్ప మృతి చెందడంతో కుమారుడు వెంకటేష్ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఊళ్లో పనులు లేకపోవడంతో కేజీ పత్తి కోస్తే రూ.8 ఇస్తున్నట్లు తెలుసుకొని నల్గొండ జిల్లా ద్వారపల్లి గ్రామానికి వెళ్లారు. కూలీ చేయగా వచ్చిన సొమ్ముతో బియ్యం కొనుక్కొని బయల్దేరారు. రోడ్డు ప్రమాదంలో గోవిందమ్మ మృతి చెందగా కుమారుడు వెంకటేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

● కొత్తపేటకు చెందిన భీమలింగప్పకు ఇద్దరు భార్యలు. ఒకరు నర్సమ్మ (45) కాగా, మరొకరు ఈరమ్మ (42). వీరిద్దరూ అక్కాచెల్లెళ్లు. నర్సమ్మకు సంతానం కలగకపోవడంతో ఆమె చెల్లెలు ఈరమ్మను పెళ్లి చేసుకున్నాడు. రెండో పెళ్లి చేసుకున్నాక మొదటి భార్యకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు పుట్టారు. రెండో భార్య ఈరమ్మకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు జన్మించారు. ఐదేళ్ల క్రితం భర్త భీమలింగప్ప మృతి చెందాడు. పిల్లలకు పెళ్లిళ్లు చేశాక అక్కాచెల్లెలు కూలీ చేసుకొని బతుకుతున్నారు. ఊరివాళ్లతోపాటు వీరు కూడా కూలి పనులకు వెళ్లారు. ఈ ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు ఇద్దరూ మృతి చెందారు. వీరితో పాటు నర్సమ్మ కూతురు లక్ష్మి కూడా అదే వాహనంలోనే ప్రయాణిస్తోంది. ఆమె గాయాలతో బయటపడింది. లక్ష్మి కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

● శేకమ్మ (45) ఈ వాహన ప్రమాదంలో మృతి చెందింది. భర్త ఐదేళ్ల క్రితం మృతి చెందాడు. కూతురు దుర్గమ్మతో పాటు శేకమ్మ కూడా పత్తి పంట పనులకు వెళ్లింది. తిరిగి ఇంటికి చేరుకుంటామన్న సమయంలో మృత్యువు కబళించింది. కూతురు దుర్గమ్మ గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

● నారాయణ (40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. భార్య సుంకమ్మ, కూతురు స్రవంతితో కలిసి పత్తి పనులకు వెళ్లాడు. ఈ ప్రమాదంలో నారాయణ చనిపోగా భార్య సుంకమ్మ తీవ్ర గాయాలపాలైంది. కూతురు స్రవంతి కోమాలోకి వెళ్లింది. 4వ తరగతి చదువుతున్న స్రవంతిని నారాయణ తన తండ్రి రంగయ్య దగ్గరే ఉంచి వలస వెళ్లారు. తండ్రి రంగయ్యకు అనారోగ్యం సరిగాలేనందున వారం క్రితం తండ్రిని చూసేందుకు నారాయణ కొత్తపేట గ్రామానికి వచ్చాడు. ఆ సమయంలో స్రవంతి తాను కూడా వస్తాను అంటూ వెంటపడడంతో తీసుకెళ్లాడు. తిరుగు ప్రయాణంలో నారాయణ చనిపోగా కూతురు స్రవంతి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది.

● చిన్నమంగమ్మ (45) ఆస్పరి రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకోలేక కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందింది. ఈమెకు ఒక కుమారుడు, నలుగురు కూతుర్లు. ఈమె ఒక్కతే వలస వెళ్లింది.

వాహనంలో బియ్యం లేకుంటే..

హొళగుంద మండలం కొత్తపేటకు చెందిన 18 మంది వలస కూలీలు నల్గొండ జిల్లా ద్వారపల్లి గ్రామంలో కూలి పనులు ముగించుకొని వచ్చిన డబ్బుతో బియ్యం కొనుక్కొని బయల్దేరారు. దాదాపు 30 క్వింటాళ్ల బియ్యం వాహనంలో ఉన్నాయి. వాహనం టైరు పగిలి బోల్తా పడడంతో వాహనంలో ఉన్న బియ్యం బస్తాలు మీద పడి ఎక్కువ మంది మృత్యువాత పడ్డట్లు తెలుస్తోంది. ఒక వేళ బియ్యం లేకుంటే ఇంత పెద్ద ప్రమాదం జరిగేది కాదని పోలీసులు అంటున్నారు. వీరి మృతికి కారణంగా అధిక లోడు, 600 కి.మీలు ఏకధాటి ప్రయాణం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని అంటున్నారు.

కొత్తపేటలో విషాదం

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 3: హొళగుంద మండలం కొత్తపేట గ్రామంలో విషాదం నెలకొంది. బుధవారం ఉదయం ఆస్పరి మండలం చిన్నహోతూరు సమీపంలో జరిగిన ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంతో ఆ గ్రామంలో ఒక్కసారిగా నిశబ్ద వాతావరణం నెలకొంది.


మృతి చెందిన ఈరమ్మ


మృతి చెందిన నర్సమ్మ


మృతి చెందిన శేకమ్మ


మృతి చెందిన చిన్నమంగమ్మ

చికిత్స పొందుతూ ఈరయ్య మృతి

- ఐదుకు చేరిన మృతుల సంఖ్య


ఈరయ్య(ఫైల్)

ఎమ్మిగనూరు టౌన్/రూరల్: ఎమ్మిగనూరు మండలం కొటేకల్లు మలుపు వద్ద మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఈరయ్య(45) బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం జరిగిన లారీ, ఆటో ప్రమాదంలో నలుగురు మృతి చెందగా మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. వీరిలో కొటేకల్లు గ్రామానికి చెందిన ఈరయ్యను మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా బుధవారం మరణించాడు. మృతుడికి భార్య భాగ్యమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహమైంది. మృతుడు కూలి పనులు చేస్తూ ఇంటి వద్ద చిన్నపాటి దుకాణం నిర్వహిస్తుండేవాడు. భార్య అంగన్‌వాడి కేంద్రంలో ఆయాగా పనిచేస్తుంది. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. కాగా గ్రామంలో రహదారి ప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సావిత్రీబాయి పూలే అవార్డులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 3: విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కాన్వొకేషన్ హాల్‌లో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్నారు. కర్నూలు జిల్లా నుంచి 8 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. వీరిలో డోన్ కేజీబీవీ సీఆర్‌టీ బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు జి.లక్ష్మి జ్ఞాన ప్రసూనాంబ, గణిత ఉపాధ్యాయురాలు జి.లక్ష్మి, కల్లూరు కేజీబీవీ (సోషియల్) సీఆర్‌టీ జయలక్ష్మి, నంద్యాల కేజీబీవీ ప్రత్యేకాధికారిణి రమాదేవి, బనవాసి రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ సాజిదాబేగం, అవుకు మండలంలోని వేములపాడు ఎంపీయూపీ స్కూల్ స్కూల్ అసిస్టెంట్ రాజేశ్వరి, బేతంచెర్ల మండలంలోని హనుమాన్ నగర్ ఎస్‌జీటీ వి.రుక్మిణమ్మ, గూడూరు ఐఈఆర్‌టీ ఎస్.ఎస్తార్‌రాణి ఉన్నారు.


అవార్డును అందుకుంటున్న రమాదేవి


రాజేశ్వరి



జి.లక్ష్మి


కె.జ్ఞానప్రసూనాంబ


జి.జయలక్ష్మి

రోగులను ప్రైవేట్‌కు షిఫ్ట్ చేస్తున్న వైద్యులు

- ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు
- ప్రైవేట్ హాస్పిటల్స్‌లో స్టంట్లు
- ఎన్టీఆర్ వైద్యసేవ ఆదాయానికి గండి
- కొందరు ప్రభుత్వ వైద్యుల నిర్వాకం


CARDIAC CATH. LAB. DEPARTMENT OF CARDIOLOGY,
GOVT. GENERAL HOSPITAL, KURNOOL.

Name: SHAIKSHAVALI	Age/Sex: 70/M.	Cath.No: 17-761
I.P. NO: 59148	Procedure on: 07.10.2017	
Ref. Dr.P.Chandrasekhar, M.D.,D.M., Dr.Mohammed Ali S, MD.,DM.,	Claim No: 1366378	CathTech: P.SIVUDU A.NAGARJUNA B.RADHA
Diagnosis: AC-ASMI.		

షేక్షావలి వద్ద ఉన్న రిపోర్టు

కర్నూలు(హాస్పిటల్), జనవరి 3: కర్నూలు ప్రభుత్వాసుపత్రి కార్డియాలజి విభాగంలో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ రోగులకు ఆసుపత్రిలో పరీక్షలు చేసి చికిత్స మాత్రం కొందరు డాక్టర్లు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేస్తూ లక్షలు దండుకొంటున్నారు. కర్నూలుకు చెందిన 70 ఏళ్ల వయసు ఉన్న షేక్షావలి, 2017 అక్టోబర్ 6న గుండెపోటుతో ప్రభుత్వాసుపత్రి కార్డియాలజీ విభాగంలో చేరారు. 7వ తేదీ వైద్యులు రోగికి అంజియోగ్రామ్ చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఈ పరీక్షకు దాదాపు రూ.30వేలు క్లెయిమ్ చేశారు. ఆసుపత్రిలో స్టంట్ వేసే అవకాశం ఉన్నా ఓ వైద్యుడు వృద్ధుడిని ఎన్టీఆర్ వైద్యసేవ గుర్తింపు ఉన్న నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి 21వ తేదీ పంపి 25వ తేదీ రెండు స్టంట్లు వేసి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా దాదాపు రూ.80వేలును ప్రైవేటు ఆసుపత్రికి ఆదాయం సమకూర్చారు. ఫలితంగా కర్నూలు ప్రభుత్వాసుపత్రి ఆ ఆదాయాన్ని కోల్పోయింది. కొద్ది నెలల క్రితం ఆసుపత్రి నుంచి ప్రైవేట్ ఆసుపత్రికి రోగులను షిఫ్ట్ చేస్తున్నారని, ఎన్టీఆర్ వైద్య సేవ రోగుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి.

కేసులు బయటకు పోవడం లేదు

ప్రస్తుతం కేసులు బయటకు పోవడం లేదు. ఇక్కడే స్టంట్లు వేస్తున్నారు. బుధవారం కూడా స్టంట్లు, అంజియోగ్రామ్ చేశాం. నెలకు 40 స్టంట్లు, 70 అంజియోగ్రామ్‌లు చేస్తున్నాం.

- డాక్టర్ పి.చంద్రశేఖర్, సూపరింటెండెంట్

యువకులకు కౌన్సెలింగ్


యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్య

కర్నూలు, జనవరి 3: 'త్రిబుల్ రైడింగ్ వెళ్లం.. హెల్మెట్ ధరించే వెళ్తాం..' అని యువకులతో ప్రతిజ్ఞ చేయించారు ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్య. నగరంలో బుధవారం ఆయన విస్తృత తనిఖీలు చేశారు. త్రిబుల్ రైడింగ్ వెళ్లే 69 బైకులను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 200 మంది యువకులను ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ కొని తమకు చూపితేనే బైకు తిరిగిఇస్తామని యువకులకు చెప్పి పంపారు.

ఎక్సైజ్ శాఖ దాడులు

- నీరు కలిపిన తెలంగాణ మద్యం సీసాల స్వాధీనం
- ముగ్గురి అరెస్టు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కర్నూలు స్టేషన్ పరిధిలోతిని మద్యం దుకాణాలపై బుధవారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండలో కేసీఆర్ మద్యం దుకాణంలో నీళ్లను కలిపి మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు విజయవాడ స్పెషల్ టాస్క్‌ఫోర్సు(ఎస్‌టీఎఫ్) సీఐ క్రిష్ణమూర్తి, పట్టణ సీఐ పద్మావతి దాడులు నిర్వహించి 271 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. లోకేష్‌రెడ్డి, శివశకంర్ రెడ్డిని అరెస్టు చేశారు. దాడుల్లో ఎస్టీఎఫ్ ఎస్‌ఐ బి.లక్ష్మీనారాయణ, ఎం.శంకర్, హెడ్‌కానిస్టేబుల్ సీ.లీలామోహన్ పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

కర్నూలు మండల పరిధిలోని ఆర్.కొంతలపాడులో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి తెలంగాణ మద్యాన్ని విక్రయిస్తున్న కే.వెంకటేశ్వరమ్మను అరెస్టు చేసి 41 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఎస్‌ఐ ఎం.హరికృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ సి.మల్లికార్జున తపాల్గొన్నారు.

బైక్ ఢీ.. వృద్ధురాలి మృతి

ఆళ్లగడ్డ, జనవరి 3: కర్నూలు-కడప జాతీయ రహదారిలో నల్లగట్ల వద్ద బైక్ ఢీకొన్న ప్రమాదంలో యర్రగుంట్ల గ్రామానికి చెందిన ఉసేన్‌బీ (60) అనే వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. శిరివెళ్ల మండలం యర్రగుంట్లకు చెందిన ఉసేన్‌బీ రోజు నల్లగట్లలో పూల అమ్మేందుకు బస్సు దిగి రోడ్డు దాటుతుండగా నంద్యాల నుంచి ఆళ్లగడ్డకు వస్తున్న వెళ్తున్న బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఈమెను 108 అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. వృద్ధురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ రామయ్య తెలిపారు.

పోలీస్ కాలనీలో చోరీ

కర్నూలు, జనవరి 3: నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్లూరు ఎస్టేట్ పోలీస్ కాలనీలో పట్టపగలే చోరీ జరిగింది. ప్రకాష్ అనే వ్యక్తి ఇంట్లో ఇద్దరు దొంగలు 6 తులాల బంగారు నగలు, సుమారు రూ.4లక్షల నగదు అపహరించారు. ప్రకాష్ స్థానికంగా సబ్బుల ప్యాక్టరీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి బయటికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ ఖాదర బాషా, నాలుగో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న రైతు నారాయణ

డోన్(రూరల్), జనవరి 2: పంటల సాగుకు చేసిన అప్పులు రైతులను మింగేస్తున్నాయి. డోన్ మండలం తాడూరులో అప్పుల బాధతో బుధవారం ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి బంధువుల కథనం మేరకు.. తాడూరుకు చెందిన రైతు బత్తిన నారాయణ(60)కు మూడెకరాల పొలం ఉంది. రూ.4 లక్షలకుపైగా అప్పు చేసి కంది, వేరుశెనగ పంటలు సాగు చేశాడు. ఏటా ఆశించిన స్థాయిలో పంట చేతికి రాక అప్పులు పెరిగిపోయాయి. దీంతో వాటిని తీర్చే దారిలేక గ్రామ సమీపంలోని తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నారాయణ భార్య లక్ష్మీదేవి, కుమార్తె సుజాత అనారోగ్యంతో ఐదేళ్ల క్రితం చనిపోయారు. కుమారుడు మల్లికార్జున ఉన్నాడు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పురుగు మందు తాగి..

వెల్దుర్తి, జనవరి 3: మండలంలోని పుల్లగుమ్మికి చెందిన గొల్ల రమేష్(35) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. గొల్ల రమేష్‌కు, యాదరాళ్ళ గ్రామానికి చెందిన సుజాతతో వివాహం జరిగింది. కొంతకాలంగా అత్తారింట్లోనే ఉంటున్నాడు. ఇటీవల పుల్లగుమ్మిలో ఇల్లు కట్టుకోవడానికి అప్పు చేశాడు. వాటిని తీర్చే దారిలేక మంగళవారం రాత్రి పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు కర్నూలుకు ప్రభుత్వాసుపత్రికి తరలించేలోపే మృతిచెందాడు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నల్లమల ఘాట్‌లో ప్రమాదం

- డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ఆత్మకూరురూరల్, జనవరి 3: నల్లమల అటవీ ప్రాంతం రోళ్లపెంట ఘాట్‌రోడ్డు సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. విజయవాడ నుంచి మంత్రాలయానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కర్నూలు నుంచి వినుకొండ మండలం ఎల్లాల చెరువుకు వెళ్తున్న తిరుమల పాల డెయిరీ వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పాలడెయిరీ వాహనం డ్రైవర్ శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. శ్రీనివాసరావును ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం చేయించారు. ఘటనా స్థలాన్ని ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య పరిశీలించారు.



బస్సును ఢీ కొట్టిన లారీ

22వరోజు పనులు అంతంతే

పత్తికొండ/తుగ్గలి, జనవరి3: చెన్నంపల్లి కోటలో ప్రభుత్వం చేపడుతున్న తవ్వకాలు 22వరోజు బుధవారం కొనసాగాయి. తహసీల్దార్ గోపాల్‌రావు, మైనింగ్ ఏడీ నటరాజ్ ఆధ్వర్యంలో పనులు సాగాయి. కోట బురుజులో జరుగుతున్న తవ్వకాల్లో ఐదుగుర కూలీలు సాయంత్రం వరకు తవ్వకాల పనులు చేశారు. తవ్వకం ప్రాంతంలో అడ్డుగా ఉన్న బండరాళ్లను తొలగించారు. మరో రెండు రోజుల్లో మిషన్లు వచ్చే వరకు నామమాత్రపు పనులే జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.


తవ్వకాలు జరుపుతున్న కూలీలు

వ్యభిచారులకు మూడు రోజులు జైలుశిక్ష

కర్నూలు, జనవరి 3: ఇటీవల కొత్తబస్టాండ్ సమీపంలో పోలీసులకు దొరికిన 21 మంది వ్యభిచారులకు కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. గత నెల 25వ తేదీ షీటీమ్ పోలీసులు కొత్త బస్టాండ్ సమీపంలో వ్యభిచారం చేస్తున్న 18 మంది మహిళలు, ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పర్చగా కోర్టు జైలు శిక్ష విధించిందని మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకటాద్రి తెలిపారు.

అమ్మకం పన్ను అధికారుల దాడులు

బనగానపల్లె, జనవరి 3: పట్టణంలో జీఎస్టీ బిల్లులు వినియోగదారులకు ఇవ్వడం లేదని తెలుసుకుని అమ్మకం పన్ను అధికారి సువర్ణరాణి ఆధ్వర్యంలో దుకాణాల్లో సిబ్బంది దాడులు చేశారు. కిరాణ, బంగారు, వస్త్ర దుకాణాల్లో తనిఖీ చేశారు.

20 మంది దుకాణదారులకు రూ.20వేల చొ

- రూ.4లక్షల జరిమానా

ప్పున రూ.4లక్షల జరిమాన విధించారు. మరో 20 మంది దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేశారు. కోవెలకుంట్ల, బేతంచెర్ల మండలాల్లో కూడా అమ్మకంశాఖాధికారులు దాడులు చేశారు.

ఆర్టీసీ డ్రైవర్లపై కేసు కొట్టివేత

ఆళ్లగడ్డ, జనవరి 3: జిల్లాలోని ఆళ్లగడ్డ, నంద్యాల, ఆత్మకూరు ఆర్టీసీ డిపోల్లో పని చేస్తున్న 42 మంది బస్సు డ్రైవర్లపై నమోదు చేసిన కేసులను కొట్టివేస్తూ కడప జిల్లా రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి బుధవారం తీర్పు చెప్పారు. తిరుపతికి వెళ్లే బస్సులో తమిళనాడు ఎర్రచందనం కూలీలను బస్సుల్లో ఎక్కించుకుని నల్లమల అటవీ ప్రాంతాల్లో వదిలారన్న ఆర్టీసీ ఉన్నతాధికారుల ఫిర్యాదు మేరకు కడప జిల్లా రాజంపేట పోలీసులు 2014లో ఆళ్లగడ్డ డిపోకు చెందిన 11 మంది, నంద్యాల డిపోకు చెందిన 24 మంది, ఆత్మకూరుకు డిపోకు చెందిన ఏడుగురిపై కేసు నమోదు చేశారు. దీంతో ఆయా డిపో మేనేజర్లు డ్రైవర్లను సస్పెండు చేశారు. సాక్ష్యాధారాలు లేకపోవడంతో రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి కేసును కొట్టివేశారు. కేసు నమోదైన 42 మంది డ్రైవర్లలో ఒకరు అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఈ 42 మంది డ్రైవర్లను తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది.

సస్పెన్షన్‌తో ఇబ్బందిపడ్డాం

బస్సుల్లో తమిళనాడుకు చెందిన ఎర్రచందనం కూలీలను ఎక్కించుకున్నామన్న అభియోగంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆ తర్వాత కుటుంబం గడవడం కష్టమైంది. తాము ఎర్రచందనం కూలీలను ఎక్కించుకోలేదని ఉన్నతాధికారులకు నిజం చెప్పినా నమ్మలేదు. కోర్టు తీర్పు మాకు ఎంతో ఆనందానిచ్చింది.

- డ్రైవరు

నంద్యాల టౌన్

బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ డీఎం

నంద్యాల రూరల్, జనవరి 3: నంద్యాల ఆర్టీసీ డీఎంగా సర్దార్ మహమ్మద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నంద్యాల డీఎంగా పని చేసిన శ్యాంసుందర్ బదిలీపై తెలంగాణకు వెళ్లడంతో ఆయన స్థానంలో కర్నూలు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయంలో పీవోగా పని చేస్తున్న సర్దార్ మహమ్మద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని లాభాల బాటలో నడిపించాలంటే కార్మికులు, సిబ్బంది, అధికారులు కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం దీప్తి సుజన, సీటీఎం మధు, కార్మిక సంఘం నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

నంద్యాల పెద్ద మార్కెట్‌లో కూరగాయల ధరలు (కిలో. రూ.)

బంగాళాదుంప	-	20
క్యాబేజీ	-	30
క్యారెట్	-	50
పచ్చిమిర్చి	-	20
బీన్స్	-	35
కాకరకాయలు	-	25
బెండకాయలు	-	30
బీట్రూట్	-	45
వంకాయలు	-	25
టమోటాలు	-	05
దొండకాయలు	-	10
మట్టికాయలు	-	25
చిక్కుడుకాయలు	-	30
బీరకాయలు	-	30
ముల్లంగి	-	40
ఉల్లిగడ్డలు	-	50

నంద్యాలలో సినిమాలు

ప్రతాప్	: హలో
మినీ ప్రతాప్	: ది లాస్ట్ హర్రర్
సంగీత్	: 2 కంట్రీస్
రామనాథ్	: ఎంసీఏ
అభిరామ్	: ఎంసీఏ
నిధి	: సప్తగిరి ఎల్ఎల్‌బీ
ఖలీల్	: టైగర్ జిందాహై
రాజ్	: గరుడవేగ

నంద్యాల డివిజన్ స్థాయి అధికారుల ఫోన్ సమాచారం

ఆర్డీవో	- 9849904165
డీఎస్పీ	- 9121101085
కమిషనర్	- 9849905860
మిల్క్ డెయిరీ ఎండీ	- 9849244945
ట్రాన్స్‌కో డీఈ	- 9440813323
ట్రాన్స్‌కో టౌన్ ఏడీ	- 9440813342
ట్రాన్స్‌కో ఏడీ రూరల్	- 9440813347
మున్సిపల్ ఇంజనీర్	- 9849906655
పీఆర్ ఈఈ	- 8886111103
పీఆర్ డీఈ	- 8886111492
హౌసింగ్ డీఈ	- 7093931246
ఆర్అండ్‌బీ ఈఈ	- 9440818078
ఆర్అండ్‌బీ డీఈ	- 9440818395
కేసీ కెనాల్ ఈఈ	- 9440903497
తెలుగుగంగ ఎస్ఈ	- 8500874294

ఆసుపత్రి సమస్యలపై 6న ధర్నా

నంద్యాల రూరల్, జనవరి 3: నంద్యాలలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6వ తేదీన ఆసుపత్రి ఎదుట సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి సద్దాం ఉసేన్ తెలిపారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యం కోసం తగినన్ని నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. జిల్లా ఆసుపత్రికి కనీస సౌకర్యాలు కల్పించటంతో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం 6వ తేదీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండల నాయకుడు దాసరి బంగారయ్య, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

నంద్యాలను సుందరంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే





ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మహానంది మండలంలో జన్మభూమిలో పాల్గొన్న డీఐజీ, సంతజూటూరు సభలో మాట్లాడుతున్న డీఐజీ గోపాలరావు

నంద్యాల రూరల్, జనవరి 3: నంద్యాలను సుందరంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లె గ్రామంలో జరిగిన జన్మభూమి -మాఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ముందుగా అధికారులు, ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఆశయాలు, ఆకాంక్ష మేరకు నంద్యాలను సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి జయకుమార్, తహసీల్దార్ జయరామిరెడ్డి, ఎంఈవో బ్రహ్మం, ఈవోఆర్డీ దౌలా, జడ్పీటీసీ లక్ష్మి, గ్రామ తెలుగుదేశం నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన: గుంటూరు రేంజ్ డీఐజీ వేణుగోపాలరావు

నంద్యాల టౌన్, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకురావడానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీశైలం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, గుంటూరు రేంజ్ డీఐజీ వేణుగోపాలరావు అన్నారు. మహానంది మండలం తమ్మడపల్లె, బొల్లవరం గ్రామాలలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యానికి రక్షణ ఉంటుందని అన్నారు. తమ్మడపల్లెలో 9 రేషన్ కార్డులు, గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే రైతుకు రైతు రథం కింద ట్రాక్టర్‌ను అందజేశారు. బొల్లవరంలో నిర్వహిస్తున్న జన్మభూమిలో పాల్గొని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించారు. మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జన్మభూమి కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామ సమస్యలు, వ్యక్తిగత సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, నోడల్ అధికారి బ్రహ్మం, గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

బండిఆత్మకూరు, జనవరి 3: అన్నిటి కన్నా ఆరోగ్యం ప్రధానమని, మనిషి ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చునని శ్రీశైలం నియోజకవర్గ జన్మభూమి-మాఊరు పరిశీలకులు, అమరావతి డీఐజీ వేణుగోపాలరావు సూచించారు. బుధవారం మండలంలోని సంతజూటూరు, పరమటూరు గ్రామాల్లో సర్పంచ్‌లు వేదనాయకం, మద్దిలేటిల ఆధ్వర్యంలో జన్మభూమి సభలు జరిగాయి. సంతజూటూరులో జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని డీఐజీ పరిశీలించారు. లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రం, మద్యపానం, ధూమపానం వల్ల కలిగే నష్టాలపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు డీఐజీ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు డబ్బులు ఖర్చు చేయకుండా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, పప్పు దినుసులు తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. పరిమిత కుటుంబం విధానాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నర్సిరెడ్డి, ఎంపీడీవో సుబ్బమ్మ, ఏఈలు వాసుదేవుడు, సుబ్రహ్మణ్యం, డాక్టర్లు రాకేష్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఎసీడీపీవో లక్ష్మీకుమారి, ఎంకృష్ణారెడ్డి, ఏసేబు, మౌలాలి, మహేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, ఈవోపీఆర్‌డీ సంజీవకుమార్ పాల్గొన్నారు.

'దళిత క్రైస్తవుల సమస్యలు పరిష్కరించండి'

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 3: దళిత క్రైస్తవుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేయాలని నంద్యాల క్రైస్తవ సంఘాల నాయకులు అందనం ఏసన్న నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని కోరారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిని నంద్యాల క్రైస్తవ సంఘాల పాస్టర్లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దళిత క్రైస్తవుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ దివాకర్, రెవరెండ్ జనుముల అన్నాస్, ఏలియా, మణిశ్యాం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న సంఘం నాయకులు

'వ్యక్తిగత నైపుణ్యాలు పెంచుకోవాలి'



మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

నంద్యాల (ఎడ్యు కేషన్), జనవరి 3: విషయ పరిజ్ఞానంతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి రంగాల్లో రాణించాలని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. నంద్యాలలోని రామకృష్ణ పీజీ కళాశాలలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న వ్యవస్థాపక అవగాహన శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ రామకృష్ణారెడ్డి, రావూస్ విద్యాసంస్థల చైర్మన్ ఏఎంవీ అప్పారావు, ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజర్ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉన్నత విద్య అనంతరం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని వక్తలు పిలుపు నిచ్చారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్‌రావు, కో-ఆర్డినేటర్ హేమంత్‌రెడ్డి, ఏపీఎస్ ఎస్‌డీసీ కో-ఆర్డినేటర్ హరిబాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గ్రామ ప్రగతి సాధకులకు ఘన సన్మానం

గడివేముల, జనవరి 3: మండలంలో పెసరవాయి గ్రామ ప్రగతికి కష్టపడుతున్న ముగ్గురిని జన్మభూమి కార్యక్రమం సందర్భంగా వెండి పతకాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని చైతన్య పరిచి తక్కువ సమయంలో నాణ్యతతో కూడిన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించిన తాపీ మేస్త్రీలు రమేష్, రామకృష్ణలకు, గ్రామ ఆదర్శ రైతు గుండు శ్రీనివాసులుకు ఒక్కొక్కరికి రెండు తులాల వెండి పతకాలను ఆ గ్రామ సర్పంచ్ వడ్డు నాగేశ్వరరెడ్డి, మండల ప్రత్యేక అధికారి అంజాద్‌అలీ, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వడ్డు ప్రతాపరెడ్డిలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. గ్రామంలో మహిళలను చైతన్యవంతులుగా చేసి ఆర్థిక పురోగతి సాధించేందుకు కృషి చేస్తున్న మహిళా సంఘం నాయకులైన సుంకమ్మ, సుభద్రమ్మలను సన్మానించారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ వడ్డు నాగేశ్వరరెడ్డిని ప్రత్యేక అధికారి, మండల అధికారులు ఘనంగా సన్మానించారు.



ఆదర్శ రైతును సన్మానిస్తున్న దృశ్యం

రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులను పూర్తి చేయండి

గుంటూరు డీఆర్ఎం వీబీ జ్యోతి

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 3: నంద్యాల రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుంటూరు డివిజన్ రైల్వే మేనేజర్ వీభూమా జ్యోతి ఆదేశించారు. బుధవారం ఆమె గుంటూరు నుంచి ప్రత్యేక రైలులో నంద్యాలకు వచ్చారు. ఈ నెల 17వ తేదీన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ యాదవ్ ద్వివార్షిక తనిఖీలో భాగంగా నంద్యాలకు రానున్నారు. ఈ సందర్భంగా నంద్యాల రైల్వే స్టేషన్‌లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను జీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. రైల్వే క్వార్టర్స్‌లోని రామాలయం ఎదురుగా ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్స్ పార్కును రైల్వే స్టేషన్ దక్షిణం వైపు ఉన్న టికెట్ కౌంటర్, రిజర్వేషన్ కౌంటర్ ఆధునికీకరణ, విజయ డెయిరీ సౌజన్యంతో నిర్మిస్తున్న ఉచిత ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌లను జీఎం విజయకుమార్ యాదవ్ ప్రారంభించనున్నట్లు డీఆర్ఎం జ్యోతి తెలిపారు. అనంతరం నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డితో కలిసి మూలసాగరం రైల్వే ట్రాక్‌ను పరిశీలించారు. గుంటూరు రైల్వే డివిజన్ వివిధ శాఖల అధికారులు, స్థానిక రైల్వే అధికారులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం

8న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

బండిఆత్మకూరు, జనవరి 3: మండలంలోని పెద్దదేవళాపురం గ్రామంలో ఈ నెల 8వ తేదీన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రమణ, పెద్దస్వామి బుధవారం తెలిపారు. సంక్రాంతి పండుగ, బాదుల్లా స్వామి సరిగెత్తు సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.10,016, తృతీయ బహుమతి రూ.3,016 కృష్ణనాయక్, ద్వితీయ బహుమతి రూ.5,016 బాలశంకర్‌రెడ్డి అందజేస్తారని వారు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు రూ.300 ప్రవేశ రుసుం ఈ నెల 7వ తేదీ సాయంత్రంలోగా చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

'జన్మభూమి ద్వారా సమస్యల పరిష్కారం'





పిన్నాపురం సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో, గడివేముల మండలం పెసరవాయిలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు, నంద్యాల మండలం ఊడుమాల్పురంలో మాట్లాడుతున్న ఎంపీడీవో భాస్కర్

పాణ్యం, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ అనురాధ అన్నారు. బుధవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా భూపనపాడులో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. రెవెన్యూ, గృహ, పింఛన్ల సమస్యలపై చర్చించారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కోరారు. పారిశుధ్య సమస్యలపై వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. భూ సమస్యలను సంబంధిత వీఆర్వో ద్వారా సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అలాగే పిన్నాపురంలో ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. గ్రామంలో గతంలో దరఖాస్తు చేసుకున్న పింఛన్లన్నీ మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్, ఈవోఆర్డీ రమణ, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల రూరల్:

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా ముందుకు సాగేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని ఊడుమాల్పురం, చాబోలు గ్రామంలో ఎంపీడీవో బృందం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇప్పటి వరకు రేషన్ కార్డులు, పింఛన్లు రానివారు ఉంటే తమకు దరఖాస్తులను ఇక్కడే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామోజీ ప్రభాకర్, సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ తిరుమలేశ్వర్లు, గ్రామ నాయకులు మనోహర్, కల్యాణ్‌కుమార్, లోకేష్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

జన్మభూమి -మాఊరు కార్యక్రమానికి ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో నోడల్ అధికారి నర్సిరెడ్డి ఎంపీడీవో సుబ్బమ్మ, కార్యదర్శిపై మండిపడ్డారు. బుధవారం సంతజూటూరు హైస్కూల్‌లో జన్మభూమి కార్యక్రమాన్ని పట్టాలు పరిచి ఉంచారు. కార్యక్రమ నిర్వహణకు వచ్చిన నోడల్ అధికారి సభాస్థలి వద్ద షామియానా, కుర్చీలు, టేబుళ్లు లాంటివి ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహించారు. ప్రభుత్వం జన్మభూమిని పండుగలా నిర్వహించమని ఆదేశిస్తే ఇంత అధ్వానంగా జిల్లాలో ఎక్కడా జరగటం లేదని మందలించారు. దీంతో స్పందించిన గ్రామ నాయకుడు ఎం.కృష్ణారెడ్డి వెంటనే షామియానా, కూర్చీలు, టేబుళ్లు తెప్పించటంతో సభ 11.30 గంటలకు ప్రారంభమైంది. వృద్ధులు, వికలాంగులు ఎక్కువ సమయం కూర్చోలేక నానా అవస్థలు పడ్డారు. ప్రజల నుంచి పింఛన్లకు, రేషన్ కార్డులు, భూ సమస్యలకు దరఖాస్తులు అందాయి. కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు అందజేశారు. చివర్లో అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులు పరిశీలించారు. గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గడివేములలో..

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ గ్రామాల అభివృద్ధి కోసమే జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గడివేముల మండల ప్రత్యేక అధికారి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ అంజద్‌ఆలీ తెలిపారు. బుధవారం మండలంలోని పెసరవాయి గ్రామంలో ఎంపీడీవో బృందం, కరిమద్దెల గ్రామంలో తహసీల్దార్ బృందం ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, ప్రభుత్వ పథకాలను లబ్ధిపొందిన వారి వివరాలను వెల్లడించారు. పెసరవాయి గ్రామంలో 66 మందికి కరిమద్దెల గ్రామంలో 32 కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఇళ్ల స్థలాల కోసం, గృహ నిర్మాణాల కోసం, పింఛన్ల కోసం వివిధ సమస్యలతో కరిమద్దెలలో 270, పెసరవాయి గ్రామంలో 70 మంది అర్జీలు ఇచ్చారని తెలిపారు. కేడీసీసీబీ డైరెక్టర్ వడ్డు ప్రతాపరెడ్డి, సర్పంచ్ వడ్డు నాగేశ్వరరెడ్డి, పెసరవాయి గ్రామంలోని గర్భిణులు 35 మందికి సీమంతాలు చేశారు. కరిమద్దెల గ్రామంలో ఏడుగురు గర్భిణులకు సీమంతాలను చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, కరిమద్దెల ఎంపీటీసీ ఈశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడులో..

జన్మభూమి -మాఊరులో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు మంచి కార్యక్రమం అని ఎంపీడీవో సుగుణశ్రీ అన్నారు. బుధవారం ఎంకృష్ణాపురం, సాంబవరం గ్రామాల్లో సర్పంచ్‌లు కోటేశ్వరరెడ్డి, సోమా సరస్వతిల అధ్యక్షతన జన్మభూమి -మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు గ్రామాలకు వస్తున్నారని సమస్యలు ఇక్కడే పరిష్కరిస్తారన్నారు. ప్రభుత్వం ప్రతి పేదవాడికి పక్కా ఇళ్లు, రేషన్‌కార్డు, జాబ్‌కార్డును అందిస్తోందన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో అబ్దుల్ కరీం, ఏవో సుధాకర్, ఏఈలు సుగాలన్న, భాస్కర్, అశోక్‌కుమార్, ఏపీఎం ఎల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణశ్రీ పాల్గొన్నారు.




బండిఆత్మకూరు మండలం సంతజూటూరులో ఏర్పాట్లపై మందలిస్తున్న నోడల్ అధికారి నర్సిరెడ్డి, గోస్పాడు మండలం సాంబవరంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

పారిశ్రామికవేత్త ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి మృతి



గోస్పాడు, జనవరి 3: మండలంలోని దీబగుంట్ల గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విష్ణుప్రియ బిల్డర్, చైర్మన్ ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి(66) అనారోగ్యంతో బుధవారం బెంగుళూరులో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజకీయ నేపథ్యం ఉన్న ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి గతంలో నంద్యాల అసెంబ్లీకి పోటీ చేసిన ఎన్‌హెచ్ భాస్కర్‌రెడ్డికి చిన్నాన్న. రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఉపాధ్యక్షుడు పీపీ నాగిరెడ్డికి వియ్యంకుడు. బెంగుళూరులో మృతి చెందిన ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి మృతదేహాన్ని స్వగ్రామం దీబగుంట్లకు తీసుకొని వచ్చి గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

గడివేముల, జనవరి 3: గడివేముల మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన పుల్లమ్మకు బుధవారం చంద్రన్న బీమా పథకం కింద రూ.1.95 లక్షల చెక్కును తెలుగుదేశం పార్టీ మండల సెక్రటరీ పంట రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. అక్టోబర్ 3వ తేదీన మేకల ఓబులేసు అనారోగ్యంతో మరణించాడు. మృతుడు చంద్రన్న బీమా చేయడంతో నామిని అయిన మృతుడి సోదరి అయిన పుల్లమ్మకు రూ.1.95 లక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిశేషిరెడ్డి, దిలీప్‌కుమార్ రెడ్డి, నాగశేషులు, కేబీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన గౌరు



పాణ్యం, జనవరి 3: సతీమణిని కోల్పోయిన కందికాయపల్లె వైసీపీ కార్యకర్త బాలస్వామిని బుధవారం ఆ పార్టీ జిల్లా కన్వీనర్ గౌరు వెంకటరెడ్డి బుధవారం పరామర్శించారు. గత నెల 30న మోటార్ సైకిల్ పైనుంచి కిందపడిన సుంకులమ్మను కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా మంగళవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా బాలస్వామి కుటుంబాన్ని గౌరు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, వెంకటసుబ్బయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్ విడుదల

నంద్యాల రూరల్, జనవరి 3: ఈనెల 10,11,12 వ తేదీల్లో ఆలూరులో జరిగే సీపీఎం కర్నూలు జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు మస్తాన్‌వలి, పట్టణ కార్యదర్శి గౌస్ కోరారు. ఎన్‌జీవో కాలనీలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10న బహిరంగ సభతో మహాసభలు ప్రారంభమవుతాయన్నారు. 11,12వ తేదీలలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గఫూర్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొంటారన్నారు. ప్రజలు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సీపీఎం నాయకులు సద్దాం హుసేన్, మద్దులు, లక్ష్మణ్, నరసింహ, బంగారయ్య పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

అభివృద్ధి చెందండి

స్వయం ఉపాధే మార్గం ▸ టీటీడీ సీఎస్‌వో ఆకె రవికృష్ణ



మాట్లాడుతున్న టీటీడీ సీఎస్‌వో ఆకె రవికృష్ణ

దేవనకొండ, జనవరి3 : యువకులు, మహిళలు అభివృద్ధి చెందాలని, దీనికి స్వయం ఉపాధే మార్గమని టీటీడీ సీఎస్‌వో ఆకె రవికృష్ణ అన్నారు. ఆయన జిల్లా ఎస్పీగా ఉన్నరోజుల్లో దత్తత తీసుకున్న కప్పట్రాళ్ల గ్రామానికి బుధవారం వచ్చారు. ఎన్‌ఐఆర్‌డీటీలో గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు శిక్షణ పొంది గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఇటుకల తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఎన్‌ఐఆర్‌డీ సీనియర్ కన్సల్టెంట్ మహమ్మద్‌ఖాన్, ఇంజనీర్ మణితో కలిసి ఇటుకల తయారీ కేంద్రాన్ని రవికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు స్వయం ఉపాధితో మరింత అభివృద్ధి చెంది ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు. అనంతరం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆకె రవికృష్ణ సందర్శించి పిల్లలతో మాట్లాడారు. బాగా చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. అదే విధంగా పొదుపు మహిళలు తయారు చేసిన ఫినాయిల్, సబ్బులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త నరసింహ, ఏపీజీబీ రీజనల్ మేనేజర్ రామసుబ్బరావు, ముప్పా ఫౌండేషన్ ఛైర్మన్ రాజశేఖర్, ఎంపీపీ రామచంద్రనాయుడు, ఎస్‌ఐ గంగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో 252 సభలు

- గ్రామ సమావేశాల్లో అర్హులకు పథకాలు
- 27,940 రేషన్‌కార్డులు
- 5,019 ఇళ్ల స్థలాల పంపిణీ
- ప్రశాంతంగా కొనసాగుతున్న జన్మభూమి - మా ఊరు



మాట్లాడుతున్న కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 3: జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చేపట్టిన 5వ విడత జన్మభూమి కార్యక్రమాలు రెండు రోజులపాటు విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో రెండు రోజుల పాటు జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంపై విలేఖరులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జన్మభూములకు భిన్నంగా ఈ జన్మభూమి కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా నిర్వహించి సంక్షేమ ఫలాలను పేదలకు అందిస్తున్నామన్నారు. రెండు రోజుల పాటు జిల్లాలో 188 గ్రామ సభలు, అర్బన్‌లో 64 గ్రామ సభలు నిర్వహించామన్నారు. మొదటి రెండు రోజుల్లో ఇద్దరు మంత్రులు, 7 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇద్దరు, జెడ్పీ ఛైర్మన్, కుడా ఛైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని జన్మభూమి ఆవస్యకతను వివరిస్తూ ప్రభుత్వం చేపట్టిన పనులను, చేపట్టబోయే పనులను ప్రజలకు విశదీకరిస్తున్నారన్నారు. మొదటి రోజు తుగ్గలి మండలం పెండేకల్ గ్రామంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణం జాప్యంపై ప్రజలు నాయకులను, అధికారులను నిలదీశారన్నారు. ఈ ఒక్క సంఘటన మినహా మొదటి రెండు రెండు రోజుల జన్మభూమి ప్రశాంతంగా జరిగిందన్నారు. ప్రతి గ్రామ సభ వద్ద హెల్త్‌క్యాంపులు, పశువులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ జన్మభూమిలో 27,940 కొత్త రేషన్‌కార్డులు, 5,019 ఇళ్ల పట్టాలను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. కొత్తగా పింఛన్లుకు ఎంపికైన లబ్ధిదారులకు మార్చి నెల నుంచి నగదు అందుతోందన్నారు. వడ్డీలేని రుణాలు 31,164 మంది లబ్ధిదారులకు రూ.20.47 కోట్లు అందిస్తామన్నారు. చంద్రన్న బీమా ద్వారా 523 లబ్ధిదారులకు రూ.8.42 కోట్లు, చంద్రన్న బీమా ఉపకార వేతనాలు 1,18,074 మంది విద్యార్థులకు రూ.14.17 కోట్లు అందజేస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమశాఖ ద్వారా సంక్షేమ ఫలాలు 4,264 లబ్ధిదారులకు 60.26 కోట్లు రుణాల పంపిణీ, గిరిజన సంక్షేమం ద్వారా 555 మంది లబ్ధిదారులకు రూ.5.96 కోట్లు, బీసీ వెల్‌ఫేర్ ద్వారా 6012 మంది లబ్ధిదారులకు రూ.77.34 కోట్లు , మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 1381 లబ్ధిదారులకు రూ.18.96 కోట్లు, కాపు కార్పొరేషన్ ద్వారా 2010 లబ్ధిదారులకు రూ.28.30 కోట్లు ఆర్థిక సాయం పంపిణీ చేయనున్నామన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులందరినీ జన్మభూమి కార్యక్రమాల్లో భాగస్వాములు చేసి పండుగ వాతావరణంలో అధికారులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి రోజూ టెలి కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నామన్నారు.

ఈనెల 7న సీఎం పర్యటన

ఈనెల 7న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ తెలిపారు. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న సిద్ధాపురం చెరువు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. 0.65 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఈ చెరువు కింద 25 వేల ఎకరాలకు ఆరుతడి పంటలకు రైతులకు నీరు అందుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీవో ఆనందనాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కన్నఊరి రుణం తీర్చుకోవాలి

▸ ఐజీ మహమ్మద్ ఇక్బాల్



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐజీ

నందికొట్కూరుటౌన్, జనవరి 3: పుట్టిన ఊరు, తల్లి రుణం ప్రతి ఒక్కరూ తీర్చుకున్నప్పుడే సార్థకత ఉంటుందని రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బల్ అన్నారు. నందికొట్కూరు మున్సిపల్ పరిధిలో 5వ వార్డు , మండల పరిధిలో అల్లూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రంలో పాల్గొని ప్రసంగించారు. తల్లి జన్మనిస్తుందని, కన్నఊరు ఆదరిస్తుందని అన్నారు. అందువల్ల ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా కన్న తల్లిని, కన్న ఊరును మరవ వద్దన్నారు. ఒకప్పుడు హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అనే తేడా లేకండా అందరూ కలిసి గ్రామాల్లో జీవించేవారని అన్నారు. తాను ఈ స్థాయికి రావడానికి కారణం తన తల్లి, పుట్టిన ఊరు, పెరిగిన ప్రాంతం అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎదురు చూడకుండా అందరూ కలిసి అభివృద్ధి చేసుకుంటే ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే చిన్నచిన్న సమస్యలపై అధికారులు, నాయకుల కోసం ఎదురు చూడకుండా కలిసి పరిష్కరించకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లను, రేషన్ కార్డులను ఐజీ, జడ్పీ ఛైర్మన్ రాజశేఖర్, టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివనందరెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ సుబ్బమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీఎన్ రెడ్డి, డీఈ నాగభూషణంరెడ్డి, కౌన్సిలర్లు మునాఫ్, ముర్తుజావలి పాల్గొన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

▸ సీఎం పర్యటనపై అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎస్.సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ఆదేశించారు. ముఖ్యమంత్రి ఈ నెల 7వ తేదీ ఆత్మకూరు మండలం, సిద్ధాపురం రానున్న సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, బారికేడింగ్‌ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ ను ఆదేశించారు. కాన్వాయిలో వైద్యులు, అంబులెన్స్ తప్పని సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటును ఆదేశించారు. నిరంతర విద్యుత్‌తో పాటు జనరేటరును అందుబాటులో ఉంచాలని ట్రాన్స్‌కో ఎస్.ఈని ఆదేశించారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, కర్రసాము, ఆర్చరీ, టెన్నికాయిట్ తదితర క్రీడా పోటీలను ఏర్పాటు చేయాలని ఐసీడీఎస్ పీడీ, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈవోలను ఆదేశించారు. సిద్ధాపురం వద్ద జలహారతి ఏర్పాటు చేయాలన్నారు. జలవనరులు, నీరు చెట్టు వాటర్ బడ్జెట్, తెలుగుగంగ, ఎస్.ఆర్.బీ.సీ తదితర వాటికి సంబంధించి థీం బేస్డ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ప్రసన్న వెంకటేష్, డీఎఫ్‌వో సెల్వం, డీఆర్‌వో శశిదేవి, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు రామకృష్ణ, పుల్లారెడ్డి, తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అలా చేస్తే కఠిన చర్యలు: ఎస్‌ఐ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గడివేముల, జనవరి 3: గడివేముల మండలం బూజునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మల విసర్జన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి ఆ గ్రామ ప్రజలను హెచ్చరించారు. బుధవారం ఆంధ్రజ్యోతి దినతపత్రికలో వచ్చిన ఇదేం పని? అనే కథనాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ గోపినాథ్‌జెట్టి సమస్యను పరిష్కరించాలని ఎస్‌ఐని ఆదేశించారు. దీంతో ఆయన తన సిబ్బందితో బుధవారం సాయంత్రం బూజునూరు గ్రామ ప్రజలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చిన్న పిల్లలు చదువుకునే చోట అపరిశుభ్రం చేయడం పద్ధతి కాదన్నారు. ఇంటి వద్ద ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను వాడాలన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో మల విసర్జన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి

దేశానికే ఆదర్శం చంద్రన్న బీమా

▸ పుట్టిన ఊరికి ఉపకారం చేయాలి
▸ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

మద్దికెర, జనవరి 3: ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా భారతదేశానికే ఆదర్శమని డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తి అన్నారు. మండల పరిధిలోని బసినేపల్లి గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిపెరిగిన ఊరికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ ప్రయోజకులైనవారు కన్న ఊరిని మరువకుండా సాయం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌తె ఉన్నప్పటికీ ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు, ఫించన్, పక్కాగృహం ఇస్తున్నామని అన్నారు. చంద్రబాబునాయుడు మహిళల కోసం వడ్డీలేని రుణాలు, దీపం పథకం కింద గ్యాస్‌ను కూడా మంజూరు చేశారన్నారు. అయినా ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. గతంలో రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, 1బీలు పొందడానికి ఎంతో ఇబ్బంది పడేవారన్నారు. ఇప్పుడు మీ-సేవలోనే అన్ని సలుభంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. రూ.25 మీ-సేవాలో చెల్లిస్తే ఈ-పాస్ పుస్తకం ఇస్తున్నారని తెలిపారు. చంద్రన్న బీమా కింద సహజ మరణానికి రూ.2లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలు ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. బసినేపల్లి గ్రామంలో 40ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఇప్పుడు తాము రూ.80లక్షలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, స్పెషల్ కలెక్టర్ సుబ్బారెడ్డి, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరెడ్డి, ఆర్డీవో ఓబులేసు, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో సుధాకర్‌రాజు, ఏడీఏ నారాయణనాయక్, విద్యుత్ ఏడీఏ వెంకటరమణయ్య పాల్గొన్నారు.

25ఏళ్ల తరువాత ఇళ్ల పట్టాలు

మండలంలోని బసినేపల్లి గ్రామంలో 25ఏళ్ల క్రితం ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేసింది. ఉపముఖ్యమంత్రి కేఈ.కృష్ణమూర్తి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు బుధవారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహసీల్దార్ వేణుగోపాల్ ప్రత్యేక చొరవ తీసుకుని ఇంటి పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేశారని అన్నారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న కేఈ.కృష్ణమూరి

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

▸ రైతు రథాలు పంపిణీ చేసిన మంత్రి అఖిలప్రియ

రుద్రవరం, జనవరి 3: రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అఖిలప్రియ అన్నారు. మండలంలోని ఆలమూరు గ్రామంలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. పక్క రాష్ట్రాలు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మన రాష్ట్రంలో రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆమె అన్నారు. అప్పు చేసి ప్రజలకు సౌకర్యాలు అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఏ రోడ్లు అవసరమో నివేదికలు సేకరిస్తున్నట్లు తెలిపారు. విదేశీ విద్యకు ప్రభుత్వం చేయూతనందిస్తోందన్నారు. కర్నూలు జిల్లా కరువు ప్రాంతం కాబట్టి రెండు పంటలకు సాగు నీరు అందించి ఆదుకోవాలని ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆలమూరులో రైతులకు రెండు రైతు రథాలను పంపిణీ చేశారు. చెన్నకేశవస్వామి ఆలయంలో బుధవారం మంత్రి అఖిలప్రియ ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ బీవీరామిరెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

చాగలమర్రిలో..

పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని పర్యాటక మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. ముత్యాలపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి గ్రామానికి రాగానే మండల టీడీపీ కన్వీనర్ నరసింహారెడ్డి, సర్పంచ్ స్వప్న, మాజీ సర్పంచ్ లక్ష్మీరెడ్డి, నాగిరెడ్డి, పాలడైరీ ఛైర్మన్ ఇండ్ల రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, గ్రామ రైతులు ఎద్దుల బండిపై ఊరేగింపుతో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూములను ఆన్‌లైన్ సరిగా చేయటం లేదని, పక్కా గృహాలు మంజూరు చేయుటలో అధికారులు వేధిస్తున్నారని, ఆర్టీసీ బస్సులు లేక ఇబ్బంది పడుతున్నామని, పశువైద్య సేవలు అందటం లేదని ప్రజలు మంత్రికి మొరపెట్టుకున్నారు. మంత్రి స్పందించి రెండు రోజుల్లో ఆర్టీసీ బస్సు తిరిగేలా చూస్తామన్నారు. అధికారుల పనితీరుపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేయటం తగదని తహసీల్దార్ మాలకొండయ్యను మంత్రి అఖిలప్రియ మందలించారు.



రైతు రథాన్ని పంపిణీ చేస్తున్న మంత్రి అఖిల ప్రియ

జన్మభూమికి అధికారుల నియామకం

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 03: ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమమంతా పర్యవేక్షణ కమిటీల ఆధ్వర్యంలో నడుస్తోంది. రెండు నియోజక వర్గాలకు ఒక ఐఏఎస్ లేదా ఐపీఎస్ లేదా ఐఎఫ్ఎస్ స్థాయి అధికారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణ, గుంటూరు జిల్లాలో సీనియర్ ఐఏఎస్‌లను నియమించారు. కర్నూలు జిల్లాలో అధికంగా ఐఎస్, ఐపీఎస్ అధికారులను నియమించారు. ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లాలో కలెక్టర్ గ్రామ, మండల, నియోజవర్గ, జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఇదే తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్రస్థాయి పర్యవేక్షకుల నియామకం:

నియోజకవర్గాలు	అధికారి పేరు	విధులు నిర్వహిస్తున్న స్థానం
శ్రీశైలం	కె.వి.వి. గోపాల్‌రావు(ఐపీఎస్),	డిఐజీ, దక్షణ కోస్టల్ జోన్
డోన్	మహ్మద్ వాసన్ రిజా(ఐఏఎస్) డిపార్ట్‌మెంట్	స్పెషల్ సెక్రటరీ, హోం
నందికొట్కూరు, కర్నూలు	మహ్మద్ ఇగ్బాల్(ఐపిఎస్),	ఐజీ, రాయలసీమ జోన్
పత్తికొండ, కోడుమూరు	ఆర్.యశోదాబాయ్(ఐఎఫ్ఎస్),	డిప్యూటీ సీఎఫ్(ఎస్ఎఫ్), కర్నూలు
ఆదోని, ఆలూరు	నారాయణరెడ్డి,	సీఈ, ఇరిగేషన్ ప్రాజెక్టు, కర్నూలు
ఎమ్మిగనూరు, మంత్రాలయం	సి.సెల్వం(ఐఎఫ్ఎస్),	డీఎఫ్‌వో ఆత్మకూరు
ఆళ్లగడ్డ, నంద్యాల	ఎం.శివప్రసాద్(ఐఎఫ్ఎస్),	డీఎఫ్‌వో, నంద్యాల
బనగానపల్లె, పాణ్యం	గోపినాథ్(ఐఎఫ్ఎస్),	సీసీఎఫ్, కర్నూలు

కప్పట్రాళ్లపై ఎన్ఐఆర్‌డీ దృష్టి

కర్నూలు, జనవరి 3: ఫ్యాక్షన్ గ్రామం కప్పట్రాళ్లపై ఎన్ఐఆర్‌డీ సంస్థ దృష్టి సారించింది. ఈ గ్రామాన్ని యాక్షన్ రీసెర్చ్ విలేజ్‌గా ఎంపిక చేసింది. బుధవారం ఐపీఎస్ అధికారి రవికృష్ణ, ఎన్ఐఆర్‌డీఎస్ సంస్థ సభ్యులు కప్పట్రాళ్లను సందర్శించారు. గతంలో కప్పట్రాళ్లలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉండేవి, రవికృష్ణ దత్తత తీసుకున్న తర్వాత ఆ గ్రామం ఎలా అభివృద్ధిలోకి వచ్చింది, బ్యాంక్ ఏర్పాటు, రైతు సంఘాలు, అంశాలపై ఓ డాక్యుమెంటరీ రూపొందించారు. ఈనెల 11న హైదరాబాద్ నోవాటెల్‌లో జరిగే జాతీయస్థాయి సెమినార్‌లో ఈ డాక్యుమెంటరీని ప్రదర్శిస్తారు. బుధవారం రాత్రి కలెక్టర్ సత్యనారాయణ, రాయలసీమ రేంజ్ ఐజీ మహమ్మద్ ఇక్బాల్, ఎస్పీ గోపీనాథ్ జెట్టీలను, టీటీడీ సీఎస్ అండ్ వీవో రవి కృష్ణ కలిశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

చదువే వికాసం

▸ అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం ▸ పేదల కోసం 42 సంక్షేమ పథకాలు
▸ కలెక్టర్ సత్యనారాయణ



స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న కలెక్టర్

డోన్, జనవరి 3: చదువే వికాసమని, అందరూ చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం డోన్ మండలంలోని ఉంగరానిగుండ్లలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ అభివృద్ధి సూచికలో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. చదువు, ఆరోగ్యం, ఆదాయం, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పుడే మానవా అభివృద్ధి సాధ్యమని అన్నారు. దీనికి చదువు కీలకమని అన్నారు. జిల్లాలో అక్షరాస్యత 60శాతం ఉందని, దీన్ని వంద శాతం చేయాలని, దీనికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపు ఇచ్చారు. జిల్లాలో కొత్తగా 28వేల రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, ఫిబ్రవరి నుంచి లబ్ధిదారులకు బియ్యం ఇస్తామని అన్నారు. సీఎం చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా అర్హులకు పింఛన్లు ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఉగాది కానుకగా లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం 42 సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటి ద్వారా ప్రజలకు లబ్ధిచేకూర్చేలా సాధికార మిత్రలు పనిచేయాలన్నారు. శిశు మరణాలు తగ్గించేలా వైద్య ఆరోగ్య శాఖ పనిచేయాలన్నారు. జిల్లాలో చంద్రన్న బీమా కింద 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల కోసం రూ.20.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. స్త్రీ నిధి కింద జిల్లాకు రూ.7కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం గ్రామంలో కలెక్టర్, ఎమ్మెల్సీ శమంతకమణి చంద్రన్న చెక్కులు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో హుస్సేన్‌సాహెబ్, డోన్ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళీకృష్ణగౌడ్, డీఎంఅండ్‌హెచ్‌వో నరసింహులు, నోడల్ అధికారి రాఘవరెడ్డి, తహసీల్దార్ మునిక్రిష్ణయ్య, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

[redacted] వార్తలు

పథకాలను వినియోగించుకోండి

▸ శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్



సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఫరూక్


నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 3: పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 5,6,7,8 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ అధ్యక్షతన కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథులుగా హాజరైన మండలి ఛైర్మన్ ఫరూక్ మాట్లాడుతూ ప్రజల వద్ద పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అధికారులు ఆయా వార్డులలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లైతే వచ్చే జన్మభూమిలో పరిష్కారమై ఆ ఫలాలను అందుకుంటారని అన్నారు. ఇళ్ళ పట్టాలు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, వృద్ధాప్య, వితంతు పింఛన్లు జన్మభూమిలో ఇస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. హిజ్రాలు తమ సమస్యలను పరిష్కరించాలని మండలి ఛైర్మన్ ఫరూక్ దృష్టికి తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమిలో దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయని అన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నుంచి పైపులైన్ వేసి నంద్యాల పట్టణ ప్రజలకు తాగునీరు ఇస్తామని, రోడ్లు విస్తరించి నంద్యాలను రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. చంద్రన్న బీమా సభ్యత్వం కలిగిన వారి కుటుంబంలో చదువుకుంటున్న ఇద్దరు పిల్లలకు స్కాలర్ షిప్‌లను ఒక్కొక్కరికి రూ.1200 చొప్పున ఇస్తామని తెలిపారు. ఇండ్ల కోసం నమోదు చేసుకొని డబ్బులు కట్టిన వారికి కొత్తగా నిర్మించనున్న 13 వేల ఇళ్ళ నుంచి మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషన్ మోదకొండ, కౌన్సిలర్లు, మెప్మా పీడీ రామాంజనేయులు, విద్యుత్ డీఈ నాగరాజు, ఐసీడీఎస్ సీడీపీవో ఆగ్నేష్ ఏంజల్, డీటీ జనార్ధన్‌శెట్టి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వర్తమానం

నివారించలేమా?





అతివేగం..

ప్రమాదాల సంఖ్య ఏటేటా పెరగడానికి మరోకారణం అతివేగం. వాహనాల వేగాన్ని పరిశీలిస్తే 40-50 కిలో మీటర్ల వేగంతో వెళ్లే వాహనం ఒక్కటి కూడా కనిపించదు. ఆటోల వేగం సైతం 90 కి.మీ. పైమాటే. కార్లు, లారీలు పరిశీలిస్తే 100 నుంచి 140 కి.మీ వేగంతో వెళ్తుంటారు. ఇంత వేగంతో వెళ్లే సమయంలో చిన్న పొర పాటు జరిగినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. దీంతో పాటు కొందరు డ్రైవర్లు మద్యం సేవించి ప్రయాణిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ విస్తృతం చేసినా, పట్టుపడుతున్నా, కేసులు నమోదు అవుతున్నా డ్రైవర్ల తీరులో మార్పు రావడం లేదు.

తనిఖీ చేసే పరికరాలేవీ..?

వాహన వేగాలను నియంత్రించే పరికరాల కొరత అధికారులను వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వాహన వేగాన్ని కొలిచే స్పీడ్ లేజర్ గన్ ఒకటి మాత్రమే ఉంది. అధికారులు కూడా వీటిని తెప్పించేందుకు చొరవ చూపడం లేదు. ప్రతి 50 కి.మీ.కు నిత్యం తనిఖీలు చేస్తుంటే వాహనచోదకుల్లో క్రమేపీ మార్పు వస్తుందే తప్ప అవగాహన సదస్సులు, భద్రతా చర్యలు తీసుకున్నా ఫలితం ఉండదు.

వేగం కన్నా.. నిదానమే ప్రదానం



- ఉరుకుల పరుగుల మధ్య గమ్య స్థానాలకు చేరుకోవాలనే భావన ప్రజల్లో ఉంది. దీంతో తాము ప్రయాణిస్తున్న వాహనాల వేగాన్ని పెంచాలంటూ డ్రైవర్లపై ఒత్తిడి తేవడంతో కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.
- గమ్య స్థానాలను ముందుగా చేరుకోవాలనే తపన ఉంటే.. హడావుడిగా బయల్దేరకుండా కాస్త ముందుగా చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలి.
- డ్రైవర్లు వాహనాన్ని ఎలా నడుపుతున్నారో గమనిస్తుండాలి.
- తాగి నడుపుతుంటే అక్కడే ప్రశ్నించాలి. వీలైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వాహనం ముందుకు పోకుండా నిలిపేలా బాధ్యత తీసుకోవాలి.
- వాహనాల్లో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ల దృష్టి మరల్చేలా సంభాషణలు, వాహనాల్లో పాటల హోరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- 24 గంటల సమయంలో 8 గంటల పాటు నిద్ర అవసరం. దూర ప్రయాణాలు చేసే సమయంలో డ్రైవర్లకు సరైన విశ్రాంతి లభిస్తోందా గమనించాలి.
- మనం సొంతంగా ప్రయాణించే వాహనాల కండీషన్‌ను తరచూ గమనిస్తుండాలి.
- ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి. సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, చెవులకు ఇతర శబ్దాలు రాకుం డా ఇయర్ ఫోన్స్ పెట్టుకొని డ్రైవింగ్ చేయడం ప్రమాదం.
- రోడ్లపై ఎడమ వైపున ఒకరు మాత్రమే బైక్ నడిపేలా చూసుకోవాలి. మరోబైక్‌తో వచ్చే స్నేహితులతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి.
- పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర ప్రమాద సూచిక బోర్డులు ఉన్న చోట నెమ్మదిగా డ్రైవింగ్ చేయాలి. అలాగే రెండు, మూడు, నాలుగు రోడ్లు కలిసే చోట ఎదురుగా, పక్కన, వెనుక వస్తున్న వాహనాలను గమనిస్తుండాలి.
- రోడ్డు పక్కనే వెళ్లే పాదచారులను డ్రైవింగ్ సమయంలో గమనిస్తుండాలి.
- వాహనాలకు రెండువైపులా అద్దాలను ఏర్పాటు చేసుకోవాలి.
- చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్డు దాటుతున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

పోలీసులు ఏం చేయాలి?



ప్రమాదాలు తగ్గించేందుకు రవాణా, పోలీసుశాఖ అధికారులు ఇటీవల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నిత్యం తనిఖీలు చేసి, జరిమానాలు విధిస్తు న్నారు. తనిఖీలు జరిగేచోట ప్రమాదాలు జరగడం లేదు. మిగతా ప్రాంతాల్లో జరుగుతూనే ఉన్నాయి. మరి పోలీసుల పాత్ర ఏమిటి..?

- తనిఖీలు నిత్యం కొనసాగేలా చర్యలు చేపట్టాలి.
- స్పీడ్ లేజర్ గన్‌లతో తనిఖీలు విస్తృతం చేయాలి. ప్రతి 50 కి.మీ. ఒక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి వాహనాల వేగాన్ని నియంత్రించాలి.
- రాత్రివేళల్లో అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలి.
- సంబంధిత స్టేషన్ సిబ్బంది డ్యూటీలో ఉన్నారో లేదో ఉన్నతాధికారులు పర్యవేక్షించాలి.
- ఇటీవల ఈ చలాన్‌తో జరిమానాలు విధిస్తున్నారు. కొంతమంది బాధ్యతగా జరిమానా కడుతున్నారు. మరికొంత మంది రెండు నెలలు గడిచినా చెల్లించడం లేదు. ఈ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి.

- రక్తమోడుతున్న రహదారులు
- మూడు రోజుల్లో 17 మంది మృత్యువాత
- వాహనచోదకుల్లో మితిమీరిన నిర్లక్ష్యం
- సత్ఫలితాలనివ్వని అధికారుల చర్యలు
- అతి వేగమే కొంప ముంచుతోంది
- ప్రజల్లో మార్పు రావాలంటున్న అధికారులు

కర్నూలు, జనవరి 3: గత మూడు రోజులుగా జిల్లాలో రహదారులు రక్తమోడాయి. ఆరు ప్రమాదాల్లో 17 మంది మృతి చెందారు. ఈ ప్రమాదాలకు కారణాలు పరిశీలిస్తే వాహనచోదకుల్లో మితిమీరిన నిర్లక్ష్యమే కారణం. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రవాణా వాహనాల్లో ప్రయాణించడం, అతివేగం, నిద్రలేమి మరికొన్ని కారణాలు. జిల్లా వ్యాప్తంగా గత ఆరు నెలల నుంచి పోలీసులు రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నో నియంత్రణ చర్యలు చేపట్టారు. రోడ్డు భద్రత కమిటీలో చర్చించి బ్లాక్‌స్పాట్‌లలో ప్రమాద నియంత్రణ కార్యక్రమాలు చేపట్టారు. అయినా ప్రమాదాలు మాత్రం తగ్గలేదు. జిల్లాలో జరుగుతున్న ప్రమాదాలు, వాహనచోదకుల్లో నిర్లక్ష్యం, అధికారుల తీసుకుంటున్న చర్యలపై ఆంధ్రజ్యోతి కథనం..

మూడు రోజుల్లో 17 మంది మృతి

ఈ మూడు రోజుల్లో 17 మంది మృత్యువాత పడ్డారు. జనవరి 1వ తేదీ తెల్లవారుజామున శిరివెళ్ల దగ్గర ఆగిఉన్న లారీని ఢీకొని కారులో ఉన్న ఇద్దరు దుర్మరణం చెందారు. ఇదేరోజు బండిఆత్మకూరు వద్ద ట్రాక్టర్‌ను ఢీకొని ఒకరు, ఓర్వకల్లు వద్ద లారీని ఢీకొని ఓ మోటారు సైకిలిస్ట్, మంత్రాలయం వద్ద మోటారు సైకిల్ ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందారు.

జనవరి 2వ తేదీన ఎమ్మిగనూరు మండలం, కొటేకల్లు వద్ద టాటా ఏసీని లారీ ఢీకొనడంతో ఐదుగురు మృత్యువాత పడ్డారు. ఆస్పరి వద్ద టెంపోలారీ బోల్తా పడి ఏడుగురు చనిపోయారు.

జాతీయ రహదారులపై ఆటోలు



జిల్లాలో రెండు ప్రధాన జాతీయ రహదారులు ఉన్నాయి. దీంతో పాటు కర్నూలు - ఆదోని, కర్నూలు - పత్తికొండ రహదారులు కూడా మెరుగుపరిచారు. ఈ రహదారుల్లో టాటా ఏసీ ఆటోలు అధికంగా తిరుగుతుంటాయి. ఏడుగురు కూర్చోవాల్సిన ఈ ఆటోల్లో 16 మందికిపైగా ఎక్కించుకుంటున్నారు. ఎమ్మిగనూరు మండలం కొటేకల్లు వద్ద మంగళవారం జరిగిన ప్రమాదాన్ని పరిశీలిస్తే మృతుల సంఖ్య పెరగడానికి ఓవర్‌లోడింగే. జాతీయ రహదారుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించి ఓవర్ లోడింగ్‌పై తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. పోలీసులు ఉదయం, సాయంత్రం రోడ్డుపై పోలీసులు తనిఖీ చేస్తుంటే ఆటో డ్రైవర్లు మాత్రం అర కిలోమీటర్ల దూరంలోనే నిలిపివేసి ప్రయాణికులను దింపేసి ఒకరినో, ఇద్దరినో ఉండేటట్లు చూసుకుంటున్నారు. పోలీసును దాటి వెళ్లిన తర్వాత తిరిగి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. పోలీసులు కూడా ఇలాంటి ఘటనలు చూస్తూ కూడా ఆటో డ్రైవర్‌ను ప్రశ్నించిన పాపాన పోరు. ద్విచక్ర వాహనదారులదీ ఇదే తీరు.

డ్రైవర్ నిర్లక్ష్యమే



ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ నిర్లక్ష్యం. నైపుణ్యం లేని డ్రైవింగ్‌తో ప్రయాణికులను తరలించే వాహనాలను నడిపితే మూల్యం చెల్లించక తప్పదు. ఎస్పీ ఆదేశాల మేరకు డ్రైవర్లలో రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. సైన్‌బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నాం.

- గంగయ్య, ట్రాఫిక్ డీఎస్పీ, కర్నూలు.

ప్రతి 50 కి.మీ.కు పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి



రహదారిలో ప్రతి 50 కి.మీ.కు పోలీసులు పెట్రోలింగ్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలి. గ్రామాల మీదుగా వెళ్లే హైవే క్రాసింగ్‌ల దగ్గర గుర్తులు ఏర్పాటు చేయాలి. రహదారుల పక్కన మద్యం దుకాణాలను నియంత్రించాలి. ప్రతి ఒక్కరూ సీటుబెల్టు, హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడపాలి.

- ఎన్. వెంకటరామరాజు

ప్రజల్లో మార్పు రావాలి



ఓవర్‌లోడింగ్ వాహనాలు, సరుకులు రవాణా చేసే వాహనాల్లో ప్రజలు ప్రయాణించకూడదు. పెళ్లిళ్లు, పేరంటాలు, ఇతర కార్యక్రమాలని రవాణా వాహనాల్లో వెళ్లడం ఎంత వరకు సబబు? తమ ప్రాణాలు నూరేళ్లు కాపాడుకునే బాధ్యత ప్రజలదే. భద్రతా వారోత్సవాలు, అవగాహన కార్యక్రమాలు ఎన్ని నిర్వహించినా ప్రజల్లో మార్పు రాకుంటే ప్రయోజనం ఉండదు. డ్రైవర్లు తాగి వాహనం నడిపితే ప్రజలు ప్రశ్నించాలి. డ్రైవర్ ఆనందం ముఖ్యం కాదు. ప్రజల ప్రాణాలే ముఖ్యం. రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు జరుపుతున్నాం. రవాణా వాహనాలు, ఓవర్‌లోడింగ్ వాహనాల్లో ప్రయాణికులు ఉంటే వారిని అక్కడే దించి నడిరోడ్డుపై నడిపిస్తాం.

- వరప్రసాద్, ఎంవీఐ, కర్నూలు

విలువైన ప్రాణాలు కాపాడుకోవాలి



ప్రజలు పోలీసు, రహదారుల నిబంధలు పాటిస్తూ తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలి. వాహన యజమానులు కూడా నైపుణ్యం కలిగి ఉన్న డ్రైవర్లను నియమించుకోవాలి. ఆస్పరి వద్ద జరిగిన ప్రమాదానికి కారణం ఆ వాహన సామర్థ్యం సరిగ్గా లేకపోవడమే. అంతేకాకుండా కాలం చెల్లిన టైర్లు ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించాం. జిల్లా వ్యాప్తంగా కాలం చెల్లిన వాహనాలపై తనిఖీలు ముమ్మరం చేస్తాం. ప్రజలు సరుకులు తీసుకువెళ్లే వాహనాల్లో ప్రయాణించకూడదు. కాస్త ఆలస్యమైనా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి. ఆటోల్లోనూ సంఖ్యకు మించి ప్రయాణం చేయడం వల్లకూడా ప్రమాదాలు జరగవచ్చు. డ్రైవర్లు కూడా విరామం లేకుండా వాహనాలు నడపడం, అత్యాశకు పోయి పరిమితికి మించి జనాలను ఎక్కించుకోవడం కూడా తప్పే.

- గోపీనాథ్ జెట్టి, ఎస్పీ.

ర్యాంకుల వేటలో..



ఆత్మకూరులో ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన స్థానం కోసం..
- కసరత్తు చేస్తున్న మున్సిపల్ అధికారులు
- పారిశుధ్య నిర్వహణలో లక్ష్యసాధనకు..
- ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు సదస్సులు
- నేటి నుంచి ప్రారంభం కానున్న సర్వే

ఆత్మకూరు, జనవరి 3: స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పేరిట ప్రభుత్వం ర్యాంకులు ప్రకటిస్తోంది. దేశంలోని అన్ని మున్సిపా లిటీల్లో స్వచ్ఛత లక్ష్యంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. గురువారం నుంచి మూడు రకాల సర్వేలు చేసి మున్సిపాలిటీలకు ర్యాంకులు ఇవ్వ నున్నారు. ఈ ర్యాంకులకు దేశవ్యాప్తంగా వున్న 4041 మున్సిపాలిటీలను పరిగణలోకి తీసుకుంటారు. ఉత్తమర్యాంకు కోసం జిల్లాలోని మున్సిపల్ అధికారులు ఆరాటపడుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పథకంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసి ఓడీఎఫ్‌ను స్థిరీకరించడం, చెత్త సేకరణ అనే మూడు అంశాలపై సర్వే జరుగుతుంది. ఈ సర్వే ప్రధానంగా మూడు రకాలుగా చేస్తారు. మున్సిపాలిటీకి 4వేల మార్కుల లెక్క ప్రకారం సర్వే చేస్తారు. ఇందులో 1400మార్కులు సేవాస్థాయి పురో గతి, 1200 మార్కులు సర్వేటీమ్ ప్రత్యక్ష పరిశీలన, మిగిలిన 1400 మార్కులకు పౌరుల అభిప్రాయా లను పరిగణలోకి తీసుకుంటారు. వీటన్నింటిని కలిపితే వచ్చే మార్కుల ఆధారంగా ర్యాంకులను కేటాయిస్తారు. దేశ వ్యాప్తంగా కొనసాగే ఈ సర్వేలో మెరుగైన ర్యాంకును సాధించుకునేందుకు వివిధ మున్సిపాలిటీలు పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగానే మున్సిపల్ అధికారులు వివిధ అంశాల్లో రాణించేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రజా చైతన్యానికి సదస్సులు



అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న దృశ్యం(ఫైల్)

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకులను సాధించేందుకు ముందుగా మున్సిపల్ అధికారులకు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన సదస్సుల ద్వారా పట్టణ పరిశుభ్రత గురించి తెలియపరుస్తున్నారు. విద్యాసంస్థలు, పొదుపు గ్రూపులు, ఇతర సంఘాల ప్రజలందరికి సమావేశ పరిచి స్వచ్ఛ భారత్ లక్ష్యాలను విశదీకరిస్తున్నారు. ప్రజలందరూ పట్టణ పరిశుభ్రతకు సంపూర్ణ సహకారం అందిస్తే.. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చక్కటి ర్యాంకును సాధించిన పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇప్పటికే పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అధికారులు దృష్టి సారించారు. అలాగే ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకూడదని ప్రచార బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. అంతేకాకుండా చెత్తనిల్వలను ఎత్తు కెళ్లేందుకు ప్రత్యేక వాహనం వుందనే విషయం ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రత్యేకించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో వందశాతం లక్ష్యం సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఓడీఎఫ్‌ను స్థిరీకరించేందుకు ప్రజలకు మరుగుదొడ్ల వాడకం వల్ల కలిగే ప్రయో జనాలపై, నిర్మాణాలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వివరాలపై అవగాహన కల్పిస్తున్నారు. కాగా మున్సిపాలిటీ ట్రాక్టర్లు మరమ్మతులకు గురైనప్పటికీ సర్వే నేపథ్యంలో మున్సిపల్ అధికారులు బాడుగ ట్రాక్టర్లను వినియోగించి చెత్త సేకరణ పనులు చేపడుతున్నారు.



బాడుగ ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరిస్తున్న దృశ్యం



చెత్తసేకరణ తీసుకొచ్చిన తోపుడు బండ్లు

ప్రజల సహకారంతోనే మెరుగైన ర్యాంకు సాధ్యం



స్వచ్ఛసర్వేక్షణ్ పథకంలో భాగంగా ఆత్మ కూరు మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకు రావాలంటే పట్టణ ప్రజలందరు సహక రించాలి. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టి ఓడీఎఫ్‌ను స్థిరీకరించాల్సిన అవసరం వుంది. అలాగే చెత్తనిల్వలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా విడివిడి డబ్బాల్లో తడి, పొడి చెత్తను వుంచాలి. మున్సిపల్ సిబ్బంది ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు చెత్త అందివ్వాలి. ప్రత్యేకించి ప్లాస్టిక్ కవర్ల పూర్తిస్థాయి నిషేధానికి కూడా ప్రజలు సహకరించాలి. **- రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్, ఆత్మకూరు**

జీడీపీ ఆయకట్టుకు నీరందేనా?

11 వేల ఎకరాల సాగు

జీడీపీ కింద 24,374 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ఏడాది రబీలో సుమారు 11 వేల ఎకరాలు రైతులు సాగు చేశారు. ఇంకా నాలుగైదు వేల ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కుడి కాలువ ద్వారా వంద క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 115 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఇందులో 75 క్యూసెక్కులు కర్నూలు తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు.



సాగు చేసిన పంటలు



గాజులదిన్నె ప్రాజెక్టులో ఉన్న నీరు

- మార్చి వరకు నీటి విడుదల అనుమానమే
- ప్రస్తుతం 2.45 టీఎంసీల నీరు నిల్వ
- రబీ సీజన్‌లో 11 వేల ఎకరాల్లో పంట సాగు

గోనెగండ్ల, జనవరి 3: జిల్లాలో ఏకైక మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టు అయిన గాజులదిన్నె (జీడీపీ) కింద ఈ ఏడాది ఆయకట్టుకు సక్రమంగా నీరందడం సందేహంగా మారింది. ప్రతి ఏటా రబీ సీజన్‌లో జీడీపీ కింద ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఈ ఏడాది అధిక వర్షాలు కురవడంతో జీడీపీకి వరద చేరింది. దీంతో 1.5 టీఎంసీలు గేట్లు ఎత్తి హంద్రీ నదికి విడుదల చేశారు.

మార్చి వరకు నీటి విడుదల సాగేనా..?

ప్రాజెక్టు కింద ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు చేతికి అందాలంటే మార్చి చివరి వారం వరకు నీరు విడుదల చేయాల్సి ఉంటుంది. రోజుకు 215 క్యూసెక్కుల ప్రకారం కుడి, ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. దీనికి తోడు బండగట్టు, క్రిష్ణగిరి, డోన్ తాగునీటి పథకాలతో పాటు కోడుమూరు, గూడూరు, బెళగల్, కర్నూలు ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాల్సి ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 2.4 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. మార్చి వరకు నీరు అందుతుందా.. లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

హంద్రీ నీవా నుంచి నీరు విడుదల చేయాలి

హంద్రీ నీవా నుంచి నీటిని విడుదల చేసి జీడీపీలో నిల్వ ఉంచితే మార్చి, ఏప్రిల్ నెలల్లో తాగునీటి పథకాలకు, ఆయకట్టు రైతులకు సమృద్ధిగా నీరందుతుంది. అలా కాకుంటే ఈ ఏడాది కూడా ప్రాజెక్టు కింద గ్రామాల్లో తాగునీటి సమస్య పునరావృతమవుతుంది. ప్రస్తుతం ఎల్లెల్సీ నుంచి రోజూ 84 క్యూసెక్కుల నీరు జీడీపీకి చేరుతోంది.

పంటలు చేతికి అందే వరకు నీరివ్వాలి



జీడీపీ కింద సాగుచేసిన పంటలు చేతికి అందే వరకు నీటిని విడుదల చేయాలి. లేకుం టే నాలుగేళ్లుగా నష్టపో యిన మాదిరే ఈ సారి కూడా నష్టపోవాల్సి ఉంటుంది. అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. **- ఉరుకుంద రెడ్డి, రైతు వేముగోడు**

హంద్రీ నీవా నీటిని జీడీపీకి మళ్లించాలి



జీడీపీ కింద ఆయకట్టు రైతులకు, తాగునీటి పథకాలకు నీటి సమస్య రాకుండా ఉండేందుకు హంద్రీ నీవా నుంచి నీటిని విడుదల చేయించి ప్రాజెక్టుకు మళ్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. హంద్రీ నీవా నుంచి నీటిని విడుదల చేస్తామని చెబుతున్నారేగానీ ఆచరణలో లేదు. ఇప్పటికైనా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి.

- రవి ప్రకాష్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజ్‌నీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంపాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. లైబిరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఓ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో: 01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**
జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**
జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**
జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**
జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని వర్ణించండి.**
జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు


1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**
జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**
జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్ళు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**
జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలే గావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.

4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**
జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.
ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.
ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింద ప్రశ్నలకు జవాబులు రాయండి?**



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:
1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**
జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**
జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**
జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**
జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**
జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**
జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**
జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**
జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**
జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**
జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**
జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**
జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**
జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**
జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**
జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".




కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?
జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.

4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**
జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికీ సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.
భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ప్రశ్నలు
1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:
1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

ఆళ్లగడ్డ టౌన్

సద్వినియోగం చేసుకోండి: మంత్రి

ఆళ్లగడ్డ, జనవరి 3: సీఎం చంద్రబాబునాయుడు గ్రామాల్లోని నిరుపేదల ఆరోగ్యాన్ని బాగు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన సహాయనిధి వరమని, సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అఖిలప్రియ సూచించారు. బుధవారం ఆమె తన స్వగృహంలో పల్లె వెంకటశివారెడ్డి అనే వ్యక్తికి రూ.50 వేలు విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని నిరుపేదలకు కలిగే జబ్బుల నివారణకు సీఎం సహాయనిధి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ అంబటి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

ఆళ్లగడ్డ, జనవరి 3: నగర పంచాయతీ అమ్మవారిశాలలో గురువారం జరుగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి అఖిలప్రియ పాల్గొంటారని మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వ్యాసరచన పోటీలు

ఉయ్యాలవాడ, జనవరి 3: విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని వైద్యురాలు భారతి తెలిపారు. పీఎహెచ్‌సీ పరిధిలోని 19 పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డ్రగ్స్, ధుమపానం, మద్యపానం వల్ల కలిగే దుష్ఫలితాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ దస్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

మండలంలోని తోడెండ్లపల్లె గ్రామంలో పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 20 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. నందకిషోర్, నాగచైతన్య, కావ్య అనే విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చారని అన్నారు. వీరికి స్పెషల్ అధికారి ఉమామహేశ్వరి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నరసింహులు, ఏఎన్‌ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి జయంతి

ఆళ్లగడ్డ, జనవరి 3: సమాజంలోని మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని యాదవ యువజన సేవా సమితి అధ్యక్షుడు రాము యాదవ్ అన్నారు. పట్టణంలోని యాదవ యువజన సేవా సమితి కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఘనంగా నివాళి అర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్‌రావు, చిన్నపిల్లల వైద్యుడు ఆంజనేయులు, శ్రీరాములు పాల్గొన్నారు.

అరుణోదయ పాఠశాలలో..

పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో జిల్లా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆసియాబేగం, షబాన, కృపవతి, హసిన, ఇమామ్‌హుసేన్, గౌస్‌సాహెబ్ పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

మహిళలకు సావిత్రీబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్ అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యాయినులు షహిన, అన్నపూర్ణ, షాహిన్, రెహెనబాను తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

మహిళలకు సావిత్రీబాయి పూలే ఆదర్శమని ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్‌రావు అన్నారు. బీరవోలు పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీకాంత్, సాక్షరభారత్ కోఆర్డినేటర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయురాలు స్వర్ణలత పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయమని పాఠశాల హెచ్‌ఎం రమణారావు అన్నారు. గొడిగనూరు పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ మహిళా టీచర్లు వన్నూర్‌బీ, అరుణకుమారి, షబీరున్‌లను శాలువ, పూలమాలలతో సన్మానించారు. సావిత్రీబాయిపూలే సేవలగురించి కొనియాడారు. కార్యక్రమంలో బెన్నయ్య, రవిశంకర్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, మహేంద్ర, విశ్వనాథ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం అజరయ్యబాబు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్‌గుప్త, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



బీరవోలు గ్రామంలో నివాళి



ఉయ్యాలవాడలోని ఆదర్శ పాఠశాలలో



గోడినూరులో ఉపాధ్యాయినులకు సన్మానం



ఆళ్లగడ్డలో నివాళి అర్పిస్తున్న యాదవ సంఘం నాయకులు

'19 గ్రామాల్లో నోటీసులు అతికించాం'

రుద్రవరం, జనవరి 3: దేవాలయాల భూములకు సంబంధించి 12 గ్రామాల్లో నోటీసులు అందించామని ఈవో మల్లికార్జున బుధవారం తెలిపారు. దేవాలయాల భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదని, ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని నోటీసులు గ్రామాల్లో అతికించినట్లు తెలిపారు. నోటీసుల్లో ఉన్న సర్వేనెంబర్‌లలో ఎవరికైన అనుమానం ఉంటే దేవాదాయశాఖను సంప్రదించాలని సూచించారు.

నక్కలదిన్నెలో సీపీఐ నాయకులు

రుద్రవరం, జనవరి 3: మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో దళితులను సీపీఐ నాయకులు బుధవారం పరామర్శించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాబా పక్రుద్దీన్ మాట్లాడుతూ గ్రామ బహిష్కరణ చేయటం చాలా బాధాకరమన్నారు. మానవ హక్కులను కాలరాయటం విరుద్ధమైన చర్య అని అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ దళిత హక్కుల పోరాట సమితి సభ్యుడు గురుదాసు, చెన్నయ్య, కైలాస్ నాయక్, భాస్కర్, నరసింహుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, నరసింహుడు, ఉసేని గుర్రప్ప, తులసీరామయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న నాయకులు

చెస్ పోటీలో విద్యార్థికి బంగారు పతకం

ఉయ్యాలవాడ, జనవరి 3: మండలంలోని బోడెమ్మనూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మహమ్మద్ అనే విద్యార్థికి చెస్ పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖరయ్య తెలిపారు. బుధవారం అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అవుకు మండలంలో జరిగిన కోవెలకుంట్ల జోనల్‌స్థాయి క్రీడల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబరిచినట్లు తెలిపారు. జూనియర్ చెస్ విభాగంలో మహమ్మద్ అనే విద్యార్థి బంగారు పతకం, సీనియర్ విభాగంలో హరికృష్ణ అనే విద్యార్థి కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. పీఈటీ చిన్నమౌలాలిని, విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

దివ్యదర్శనం యాత్ర ప్రారంభం

ఉయ్యాలవాడ, జనవరి 3: మండలంలో 200 మందికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత దివ్యదర్శన యాత్రను ప్రారంభించిందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన యాత్రను ప్రారంభించారు. భక్తులకు 4 బస్సులను ఏర్పాటు చేశారు. మండలంలో 300 మంది దివ్యదర్శనానికి దరఖాస్తు చేసుకోగా వారిలో 200 మందికి వీలు కల్పించామని ఆయన తెలిపారు. నాలుగు రోజుల పాటు వివిధ పుణ్యక్షేత్రాల్లోని దేవాలయాల్లో వెలసిన స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి, ఈవో వీరయ్య, ఇన్‌స్పెక్టర్ రఘురామ్, మోహన్, పోచా రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి

'వైసీపీతోనే పేదలకు న్యాయం'



వైసీపీలోకి చేరిన నాయకులతో గంగుల బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ, జనవరి 3: వైసీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని వైసీపీ ఆళ్లగడ్డ యువ నాయకుడు గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని ఆర్.జంబులదిన్నె గ్రామానికి చెందిన 70 మంది టీడీపీ కార్యకర్తలు గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆయన మాట్లాడుతూ జగన్ చేస్తున్న పాదయాత్రకు మంచి ఆదరణ వస్తోందన్నారు. నవరత్నాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు రాఘవేంద్రారెడ్డి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
భవాని:	హలో!
శ్రీరామ మినీ:	ప్రాజెక్ట్ జెడ్
ఏవీ:	ఒక్క క్షణం
లక్ష్మీప్రసన్న:	తొలి పరిచయం
రామలక్ష్మి:	కంట్రీస్

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోటా	10
వంకాయలు	30
బంగాళాదుంప	20
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	40
క్యారెట్	40
క్యాబేజీ	30
ముల్లంగి	40
బీరకాయలు	30
దొండకాయలు	30
బీట్‌రూట్	40
పచ్చిమిర్చి	30
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
అల్లం	85

ఆళ్లగడ్డ

సీతారాములకు విశేష పూజలు

చాగలమర్రి, జనవరి 3: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో సీతారాములకు వాసవీ మహిళలు విశేష పూజలు చేశారు. బుధవారం ధనుర్మాసం సందర్భంగా సామూహిక వడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారాములకు పూలతో పుష్పాభిషేకం చేశారు. సీతారాముల ఉత్సమూర్తులచే పల్లకి మహోత్సం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సత్యనారాయణ, రఘురామ్, రవి, నవతా లక్ష్మీనారాయణ, వాసవీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

» పాల్గొన్న మంత్రి అఖిలప్రియ

» సమస్యలు విన్నవించుకున్న ప్రజలు



ముత్యాలపాడులో సీమంతంలో పాల్గొన్న మంత్రి



డబ్ల్యూకొత్తపల్లెలో రైతులకు ట్రాక్టర్ పరికరాల పంపిణీ

చాగలమర్రి, జనవరి 3: సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మంత్రి అఖిలప్రియ తెలిపారు. ముత్యాలపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముత్యాలపాడు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జాఫర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నోడల్ అధికారి సంజీవరాజు, ఎంపీడీవో రాజెమ్మ, హౌసింగ్ డీఈ సుబ్బారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో..

నియోజకవర్గంలోని 6 మండలాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం రెండఒ రోజు పండుగలా జరిగింది. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల, గూబగుండం గ్రామాల్లో నోడల్ అధికారి వెంకటరమణశర్మ పాల్గొని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాముడు, ఉప తహసీల్దార్ సత్యశ్రీనివాసులు, ఈవోపీఆర్డీ మధుసూదనరెడ్డి, ఏవో ప్రవీన్‌కుమార్‌రెడ్డి, ఏపీవో నర్సిరెడ్డి, ఎంఈవో శోభావివేకవతి తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో..

నగర పంచాయతీ పరిధిలోని ఎంవీనగర్‌లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని కమిషనర్ వెంకట్రామిరెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఉషారాణి, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆలమూరు, చిత్రేణిపల్లె గ్రామాల్లో గ్రామసభలకు సర్పంచులు జయరాముడు, లింగమయ్యలు అధ్యక్షత నిర్వహించారు. గ్రామసభల్లో సీఎం ప్రతిజ్ఞను చదివి ప్రజలకు వినిపించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సోమశివారెడ్డి, ఆర్డీవో రామసుందర్‌రెడ్డి, ఎంపీడీవో నీరజ, తహసీల్దార్ శివరాముడు, భాస్కర్‌రెడ్డి, పుల్లయ్య, శెట్టి వేణుగోపాల్, మహేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ సంఘం అధ్యక్షుడు జాఫర్‌రెడ్డి, ఎల్వీ రంగనాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

మండలంలోని వనికిందిన్నె, జీనెపల్లె గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు సదస్సులను నిర్వహించారు. మండల నోడల్ అధికారి సాంబశివరావు, ఎంపీడీవో సద్గుణబాయి, తహసీల్దార్ ఇంద్రాణిల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. మంజూరైన రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. యర్రగుంట్లలోని గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఆరోగ్యం, ఆనందం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. యర్రగుంట్ల గ్రామంలో ఆరోగ్యంపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామన్ ఆధ్వర్యంలో విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచులు రాజేశ్వరి, చింతలమ్మ, ఏఈలు అహ్మద్‌బాషా, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఎంఈవో మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

ఫిబ్రవరి నెల నుంచి ఎస్సీ, ఎస్టీలకు పెళ్లి కానుక ప్రారంభం అవుతుందని మండల నోడల్ ఆఫీసర్ విజయుడు తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం తుడుమలదిన్నె, గోవిందపల్లె గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గోవిందపల్లెలో తహసీల్దార్ మోజస్ ప్రసన్ రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని డీలర్‌కు సూచించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి, సర్పంచ్ రాముసుబ్బారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కూడాల నారాయణరెడి తదితరులు పాల్గొన్నారు.

దొర్నిపాడులో..

పేదల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని మండల నోడల్ అధికారి వరప్రసాద్ సూచించారు. బుధవారం మండలంలోని డబ్ల్యూకొత్తపల్లె గ్రామంలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో సుజాతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పింఛన్‌లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల ఈనెల చివరి లోపు 100 శాతం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ట్రాక్టర్ పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన వివిధ దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతిసాయి, ఎంపీపీ గుర్రెడ్డియాదవ్, ఎంఈవో మనోహర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, హౌసింగ్ ఏఈ రామాంజనేయరెడ్డి, పీఆర్ఏఈ క్రిష్ణారెడ్డి, ఈవోపీఆర్డీ సరోజినిదేవి, విద్యుత్ సబ్‌ఇంజనీర్ ప్రసాద్‌రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రాముడు, వెలుగు ఏపీఎం తిప్పన్న, మండల కోఆర్డినేటర్ జర్మియా తదితరులు పాల్గొన్నారు.



యర్రగుంట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ విద్యార్థులు

'పరిశుభ్రతతో ఆరోగ్యం'

రుద్రవరం, జనవరి 3: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తహసీల్దార్ శివరాముడు అన్నారు. బుధవారం మండలంలోని మందలూరు గ్రామంలో పారిశుధ్యం, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, కబడ్డీ వంటి క్రీడలను నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, వీఆర్వో మస్తానయ్యశెట్టి పాల్గొన్నారు.

క్రీడా దుస్తులకు విరాళం

శిరివెళ్ల, జనవరి 3: మండల కేంద్రమైన శిరివెళ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారుల ప్రయోజనార్థం పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జాఫర్‌హుసేన్ రూ.5,700 నగదును విరాళంగా అందజేసినట్లు హెచ్ఎం చంద్రశేఖరరాజు బుధవారం తెలిపారు. క్రీడాకారులకు జాఫర్‌హుసేన్ సహకారం అందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాబుబాషా, చెన్నయ్య, ఇబ్రహీమ్, రేణుకాదేవి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాతా

చాగలమర్రి, జనవరి 3: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు బుధవారం నిర్వహించిన కళాజాతా అందరినీ ఆకట్టుకుంది. జిల్లా వీరభద్ర కళాకారుల బృంద సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు నాటకాలు, గీతాలతో ప్రదర్శన ఇచ్చారు. ఈ కళాజాత అందరిని ఆకట్టుకుంది. కళా బృంద సభ్యులు వీరభద్రయ్య, చిన్ని, రవితేజ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం'

రుద్రవరం, జనవరి 3: అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో నీరజ అన్నారు. మండలంలోని ఎల్లావత్తుల గ్రామంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై టీవీ ప్రసంగం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వీఆర్వో వెంకటలక్ష్మి, కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని బహిష్కరించిన టీడీపీ నాయకులు

చాగలమర్రి, జనవరి 3: మండలంలోని తోడెండ్లపల్లె గ్రామంలో జన్మభూమి గ్రామసభను బుధవారం బహిష్కరించామని టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఉసేన్‌రెడ్డి, సంజీవరెడ్డి తెలిపారు. జన్మభూమి గ్రామసభను పంచాయతీ కార్యాలయం, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయకుండా వైసీపీ గ్రామ సర్పంచ్ కలం స్థలంలో జన్మభూమి సభను ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రభుత్వ స్థలాల వద్ద ఏర్పాటు చేయకుండా ఒక వర్గానికి చెందిన వ్యక్తి స్థలంలో ఏర్పాటు చేయటం వల్ల తాము జన్మభూమి గ్రామసభను బహిష్కరించామని తెలిపారు. అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా జన్మభూమి సభను నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారని వారు వాపోయారు. ఈ విషయం గురించి మంత్రి భూమా అఖిలప్రియ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. తిరిగి గ్రామంలో జన్మభూమి గ్రామసభను ప్రభుత్వ స్థలంలో నిర్వహించక పోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆంజనేయులు, రామకోటిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గాబ్రెల్, పేతూరు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఏర్పాటుకు సిద్ధం

» నంద్యాల మూడో అదనపు జడ్జి ఇంతియాజ్ అహ్మద్



మాట్లాడుతున్న నంద్యాల మూడవ అదనపు జడ్జి

ఆళ్లగడ్డ, జనవరి 3: పట్టణంలోని కోర్టులో 5వ అదనపు (జిల్లా) కోర్టు మంజూరైందని, ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆళ్లగడ్డ బార్ అసోషియేషన్ న్యాయవాదులతో నంద్యాల మూడో అదనపు జడ్జి ఇంతియాజ్ అహ్మద్ బుధవారం తెలిపారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. జడ్జి ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లా కోర్టు ఏర్పాటుకు అడ్డంకులు లేవని, ఎప్పుడు ఏర్పాటు చేయాలన్నది బార్ అసోషియేషన్ న్యాయవాదులు తెలియజేస్తే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కోర్టు సంక్రాంతికి ముందా తరువాత అన్న విషయాన్ని తెలపాలన్నారు. ఈ మేరకు ఆయన కోర్టు భవనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా కోర్టు మంజూరు కావటంతో న్యాయవాదులకు కేసుల నిమిత్తం నంద్యాలకు వచ్చే అవసరం ఉండదని అన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి నరేష్, జూనియర్ సివిల్ జడ్జీ దివాకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

'బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ఆళ్లగడ్డ, జనవరి 3: రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామ దళితులను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య కోరారు. బుధవారం ఆయన నక్కలదిన్నె గ్రామ దళితులను కలిసి గ్రామ బహిష్కరణకు కారణాలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. గ్రామంలోని దళితులతో వెట్టి చాకిరి చేయించుకోవటమే కాకుండా, బలవంతంగా బహిష్కరణకు గురిచేసి మంచి నీరు, కరెంట్ సరఫరా, నిత్యావసర వస్తువులు నిలిపి వేసేందుకు ఆంక్షలు విధించటం నేరమన్నారు. బహిష్కరణకు గురి చేసిన అగ్రవర్ణాల నిందితులను చట్టపరంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్‌ను, ఎస్పీని కోరామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసు, గౌరవ అధ్యక్షుడు గుర్రప్ప, ఓబులేసు, నరసింహులు, కోటేష్ పాల్గొన్నారు.

బహిష్కరణ విచారకరం

రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామ దళితుల బహిష్కరణ విచారకరమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి గురుదాస్, నంద్యాల సీపీఐ నాయకుడు బాబా పక్రుద్దీన్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర అన్నారు. పట్టణంలో బుధవారం వారు మాట్లాడుతూ నక్కలదిన్నె గ్రామ దళితులను పరామర్శించామని, దళితులు వెట్టి చాకిరి చేయలేదని, భయభ్రాంతులకు గురి చేయటమే కాక మహిళలను దూషించటం సిగ్గు చేటని అన్నారు. రాజ్యాంగంలో వెట్టి చాకిరి చేయించకూడదని ఉన్నా దళితులపై దాడులు చేయటం విచారకరం అన్నారు. దళిత వాడలో మంచి నీటి పైపులు, విద్యుత్ బల్బులు ధ్వంసం చేసి దళితులపై ఆంక్షలు విధించటం మానవహక్కులు కాలరాయటమేనని వారు అన్నారు. ఈ చర్యలపై అధికారులు నిందితులపై కేసులు మాత్రమే పెట్టారు కాని దళితుల ఆత్మరక్షణకు, సదుపాయాలు అందజేయటంలో విఫలమయ్యారని ఆరోపించారు. దళితులకు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా భరోసా కల్పించాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తులసీరామ్, చెన్నయ్య, గోకారి తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 7, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

శ్రీశైలం, జనవరి 3: శ్రీశైలదేవస్థానం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బి.నవీన్‌కుమార్ అనే భక్తుడు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. బుధవారం స్వామిఅమ్మవార్ల సేవానంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విరాళాన్ని దేవస్థానం డొనేషన్ కార్యాలయ పర్యవేక్షణాధికారి మధుసూదన్‌రెడ్డికి అందజేశారు.

రాఘవుడి హుండి ఆదాయం రూ. 1.67 కోట్లు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న భక్తులు, మఠం సిబ్బంది

మంత్రాలయం, జనవరి 3: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి 2017 డిసెంబరు మాసానికి హుండీ ఆదాయం రూ. 1.67 కోట్లు వచ్చిందని మఠం మేనేజరు గిరిధర్‌రావు తెలిపారు. అలాగే 140 గ్రాముల బంగారు, 2.670 కేజీల వెండి, 778 విదేశీ డాలర్లు వచ్చాయని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని ఎస్‌బీఐ బ్యాంకులో డిపాజిట్ చేశామని తెలిపారు.

ఆలయ అభివృద్ధికి రూ.1.25 లక్షల విరాళం



సీఐకి విరాళం అందజేస్తున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి

కోవెలకుంట్ల, జనవరి 3: పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జీవీ సుబ్బారెడ్డి, తన సమీప బంధువు శ్రీమతి శింగిరెడ్డి రామలక్ష్మి పాండురంగ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.25 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ తన శిష్యుడు డీఐజీ షేక్ ఇక్బాల్ చేస్తున్న సామాజిక సేవకు స్పందించి తన వంతు సాయంగా ఈ విరాళం ఇస్తున్నానన్నారు. డబ్బును ఆలయ అభివృద్ధి మెంబర్, సీఐ శ్రీనివాస రెడ్డికి బుధవారం సాయంత్రం సీఐ కార్యాలయంలో అందజేశారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	467	1702	4161
ఆముదం	337	3781	3928
ఉల్లి	482	1300	3760
ఎండుమిర్చి	23	1500	7700
శనగలు	38	4190	4196
కందులు	84	2900	4412
మొక్కజొన్న	74	1218	1237

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	8432	3601	5298
వేరుశనగ	532	2359	4309
ఆముదం	175	2610	3960
పొద్దుతిరుగుడు	52	2801	2931

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ ధరలు

వేరుశనగ	221	2,619	4,050
పత్తి	311	3600	5,089
కందులు	5	4111	4111

కర్నూలులో పీఎఫ్ ప్రాంతీయ ఉప కార్యాలయాన్ని

ఏర్పాటు చేయాలి: ఎంపీ బుట్టా రేణుక



సంతోష్‌కుమార్ గంగోవర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ బుట్టా

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: రాష్ట్ర విభజన తరువాత జిల్లా ప్రజలు ప్రావిడెండ్ ఫండ్ ఖాతాదారులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వెంటనే జిల్లాలో పీఎఫ్ ప్రాంతీయ ఉప కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కర్నూలు ఎంపీ బుట్టా రేణుక కోరారు. బుధవారం ఢిల్లీలో ఆమె కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి సంతోష్‌కుమార్ గంగోవర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో సుమారు 1,10,000 ఖాతాదారులు ఉన్నారని పదవీ విరమణ పొందిన వారు 60 వేలకు పైగా ఉన్నారని, వీరికి సమస్య వస్తే సుమారు 200 నుంచి 300 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని మంత్రికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 10 జిల్లాలకు 7 ప్రావిడెండ్ ఫండ్ కార్యాలయాలుంటే ఏపీలో 13 జిల్లాలకు కేవలం 4 కార్యాలయాలే ఉన్నాయని గుర్తుచేశారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో

దూరవిద్య కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలం, జనవరి 3: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ శ్రీశైలపీఠం ప్రాంగణంలో 2017-18 విద్యాసంవత్సరానికి దూరవిద్య ద్వారా వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీఠాధిపతి డాక్టర్ చెన్నారెడ్డి బుధవారం తెలిపారు. దూరవిద్యలో ఎం.ఎ. తెలుగు, సంస్కృతం, టూరిజం, జ్యోతిష్యం, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, ఎం.సి.జె.(మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అండ్ జర్నలిజం), లలిత కళలు, టెలివిజన్ జర్నలిజం, జ్యోతిర్వాస్తు, సినిమా రచన డిప్లొమా కోర్సులు, డిగ్రీ(బి.ఎ.స్పెషల్ తెలుగు కర్నాటక సంగీతం) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల విద్యార్థులు రిజిస్ట్రార్, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ పేరున ఏదైనా జాతీయ బ్యాంక్ నుంచి రూ.300డీడీ తీసి సొంత చిరునామాతో రూ.60 విలువ గల స్టాంప్స్‌తో కూడిన కవర్‌ను డైరెక్టర్, దూరవిద్యాకేంద్రం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్‌కు పంపాలన్నారు. కోర్సు దరఖాస్తు పత్రం సమాచార సంపుటిని పొందవచ్చని లేదా చరిత్ర, సంస్కృతి, పురావస్తుశాస్త్ర పీఠం, శ్రీశైలప్రాంగణ కార్యాలయం నుంచి కూడా దరఖాస్తులు తీసుకుని పూరించి సమర్పించవచ్చన్నారు. చివరి తేదీ జనవరి 20 కాగా రూ.300 రుసుంతో ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరింత సమాచారం కోసం పీఠాధిపతి కార్యాలయం(శ్రీశైలం)లో లేదా 9491524018, 9989240806ను సంప్రదించాలని కోరారు.

'ఎగుమతి కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి'



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మదన్‌మోహన్‌శెట్టి, శ్రీదేవి

కర్నూలు(సీ.క్యాంప్), జనవరి 3: జిల్లాలో ఎగుమతి కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ ఎగుమతి కేంద్రం విభాగ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం అమరావతి నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పరిశ్రమల కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ మదన్‌మోహన్‌శెట్టి, శ్రీదేవీతో జాయింట్ డైరెక్టర్ మాట్లాడారు. వ్యాపారులకు అనుగుణంగా ఉన్న చోట కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కేంద్రం నుంచి ఇతర దేశాలకు రైతులు పండించిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే అవకాశం ఉందన్నారు. నిరుద్యోగులు కూడా వస్తువులు ఎగుమతి కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా కమీషన్ వస్తుందని పేర్కొన్నారు.

'మార్చిలోగా లక్ష్యాన్ని పూర్తి చేయండి'

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 3: మార్చి నెలాఖరులోగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఏపీఎంఐపీ స్టేట్ అధికారి సూర్యప్రకాశ్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలో డ్రిప్పు అభివృద్ధిపై ఏంపీఎంఐపీ కార్యాలయంలో పీడీ శ్రీనివాసులు ఏపీడీ జాఫర్‌హుసేన్ ఇంజనీర్లు, హెచ్‌వోలతో సమీక్షించారు. జిల్లాలో ఖరీఫ్‌పంటలు చేతికొచ్చిన ప్రాంతాల్లో రైతుల పొలాల్లో వెంటనే డ్రిప్పు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సదుపాయాలున్న ప్రతి రైతు తప్పని సరిగా డ్రిప్పు ద్వారానే పంటలు సాగు చేసుకొనేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల పంటల సాగుకు డ్రిప్పును వినియోగించవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. డ్రిప్పు వల్ల ఖర్చు తగ్గడంతో పాటు అధికోత్పత్తి ఉంటుందని రైతులకు తెలిపేందుకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. డ్రిప్పు ఏర్పాటు చేసిన తర్వాత రైతులకు కంపెనీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి వినియోగంలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పరికరాలు నాశిరకంగా ఉన్నారైతతదుల నుంచి నాన్ సబ్సిడీని ఎక్కువ సూలు చేసినా సంబంధిత కంపెనీల ప్రతినిధులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కర్నూలు సినిమాగ్రేడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: జవాన్, హలో, ఖాకీ, టైగర్, ఎంసీఎ, **శ్రీరామ:** హలో, **రాజ్:** ఎంసీఎ, **వెంకటేష్ కాంప్లెక్స్:** రాజుగారి గది 2, మహానుభావుడు, జై లవకుశ, **భరత్ కాంప్లెక్స్:** మళ్లీ రావా, హలో, టెన్ **విక్టరీ:** రాజా ది గ్రేట్

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?

సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!




రంగులు వేయండి



కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్

పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి



లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు

చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం


జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ : అరుగు

బొమ్మ గీయండి



మంచి మాట



అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే!..

నేడు నీలకంఠేశ్వరుడి రథోత్సవం



రథాన్ని సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

ఎమ్మిగనూరు, జనవరి 3: ఎమ్మిగనూరు ప్రజల ఆరాధ్యదైవం నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరుగనుంది. అధికారులు, ఆలయ నిర్వాహకులు రథోత్సవానికి ఏర్పాట్లను చేశారు. ప్రతి ఏటా జనవరిలో (పుష్యమాసంలో) రథోత్సవం జరపడం ఈ ఆలయ ఆనవాయితీ. బ్రిటీష్ కాలంలో ఈ రథాన్ని లాగేందుకు ఇనుప గొలుసును చెన్నై నుంచి తెప్పించారు. స్థానిక తేరు బజారులో రథశాల నుంచి తేరు బజారు చివరనున్న బసవేశ్వర స్వామి ఆలయం వరకు రథాన్ని లాగి తిరిగి యథాస్థానంలో ఉంచుతారు. రాష్ట్ర నలుమూలల నుండే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి కూడా లక్షకు పైగా జనం ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు తరలి వస్తారు. బుధవారం రాత్రి రథోత్సవం ఏర్పాట్లను ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షించారు.

నీలకంఠేశ్వరుడికి ప్రభావళి:

నీలకం ఠేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఆలయంలో స్వామి వారికి ప్రభావళి మహోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవ మూర్తిని ప్రభావళి రథంలో ఆలయం నుం చి మేళతాళాలు, బాజాభజంత్రీలతో తేరుబజా రు దగ్గరున్న బసవేశ్వరస్వామి ఆలయం వరకు ఊరేగించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి

జన్మభూమిలో జానపదాల హోరు



పాటలు పాడుతున్న కళాకారులు

కర్నూలు (కల్చరల్), జనవరి 3: జన్మభూమి-మాఊరు ఐదో విడత కార్యక్ర మాల్లో భాగంగా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ బుధవారం రాత్రి నిర్వహించిన జానపద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరిగిన ఈ కార్యక్రమాలను కర్నూలు ప్రభుత్వ శారద సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపవరం రామచంద్రన్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్, జన్మభూమి, వృద్ధాప్య పింఛన్లు తదితర పథకాలపై జానపద గాయకుడు మాణిక్యం బృందం ఆలపించిన పాటలు ఆకట్టుకు న్నాయి. ఇంటింటికీ మరుగుదొడ్లు, పర్యావ రణ పరిరక్షణ, మొక్కలు పెంచడం, పారి శుధ్యం తదితర అంశాలపై ఆలపించిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నృత్య కళాకారుడు నాగసాయి బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం అలరించాయి.

'అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు'

ప్యాపిలి, జనవరి 3: అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుందరం మాదిగ అన్నారు. హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా బుధవారం స్థానిక బైపాస్ రోడ్డులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరం మాట్లాడుతూ మందక్రిష్ణ మాదిగను వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల నాగరాజు, డేవిడ్, లక్ష్మయ్య, శ్రీరాములు, జానకిరాముడు పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధిలో అన్నదానం


రూ.లక్ష విరాళం అందజేస్తున్న ఎన్.ఎల్.మధు

డోన్, జనవరి 3: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. ముందుగా ఆలయంలో స్వామి వారికి ఆలయ పండితుడు చంద్రశేఖరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానానికి వేలమంది తరలివచ్చారు. సాయంత్రం 4గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. అయ్యప్ప భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి వారి సేవలో తరించారు. పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి పారిశ్రామికవేత్త ఎన్.ఎల్.మధు, భారతి దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతను కమిటీ సభ్యులు సన్మానించారు.

సీపీఐ మండల కార్యదర్శి మాధవస్వామి

వెల్దుర్తి, జనవరి 3: సీపీఐ మండల కార్యదర్శి మాధవస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ సీపీఐ కార్యదర్శిగా మురళీనాయుడు ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన వెల్దుర్తి సీపీఐ మహాసభల్లో మండల, పట్టణ కమిటీలను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులు టి.క్రిష్ణ, హరిలతో పాటు 27మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వీరి ఎన్నిక పట్ల సీపీఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

'సమస్యలు పరిష్కరించాలి'

డోన్(రూరల్), జనవరి 3: కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక నాయకులు ఎస్.ఎం.వలి, రామ్‌రాజేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం డోన్ ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. 27 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలన్ని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృతరాజ్, జాని, ప్రభాకర్, శ్రీను, రాజారాంనాయక్, బాష పాల్గొన్నారు.

నేడు వైసీపీ రచ్చబండ

వెల్దుర్తి, జనవరి 3: వెల్దుర్తిలోని మారెమ్మ దేవాలయం వద్ద గురువారం వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ పట్టణ కన్వీనర్ వెంకటనాయుడు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కంగాటి శ్రీదేవి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

అభివృద్ధికి అండగా నిలవండి: ఎమ్మెల్సీ


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శమంతకమణి

డోన్, జనవరి 3: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్సీ శమంతకమణి అన్నారు. బుధవారం పట్టణంలోని 2, 3వవార్డులతో పాటు మండలంలోని యు.కొత్తపల్లి, ఉంగరానిగుండ్ల గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శమంతకమణి మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలు లబ్ధి పొందేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. చంద్రన్న బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టీఈ లక్ష్మీదేవి, డోన్ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్లు కోట్రికె ఫణిరాజ్, చలం వెంకటేశ్వర్లమ్మ, శోభారాణి, కో-ఆప్షన్ సభ్యుడు జాకీర్ హుస్సేన్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రంజిత్‌కిరణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

ప్యాపిలి, జనవరి 3: జన్మభూమి-మాఊరు కార్యక్రమం సమస్యల పరిష్కార వేదిక జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. బుధవారం ఏనుగమర్రి, మెట్టుపల్లి, ఎన్.రంగాపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో కొత్త రేషన్‌కార్డులను, చంద్రన్న బీమా మంజూరు పత్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్‌సాహెబ్, నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, ఎంపీడీవో అమృతరాజ్, తహసీల్దార్ గోవిందసింగ్, ఏవో అల్లిపీరా, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, ఈవోఆర్డీ ఐజయ్య, ఏఈలు గణేష్, వేణుగోపాల్, ఏపీడీ పద్మావతి, సాగునీటి సంఘం అధ్యక్షుడు రామక్రిష్ణ, వీఆర్వో హనుమన్న, సర్పంచ్ వీరాంజనేయులు, మెట్టుపల్లి సుదర్శన్, అరిగెల శంకర్, మోపూరి రాము, మనోహర్, రామాంజనేయులు, నాగరాజు మద్దిలేటి, వినోద్ పాల్గొన్నారు.

వెల్దుర్తి, జనవరి 3: మండలంలోని వెంకటాపురం, నార్లపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ప్రజలకు ఎటువంటి నీడ సౌకర్యం కల్పించలేదు. అధికారులు చెట్టు కింద కూర్చొని నిర్వహించగా, ప్రజలు ఎండలోనే నిలబడాల్సి వచ్చింది. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అదే విధంగా బొమ్మిరెడ్డిపల్లె, చెరుకులపాడు గ్రామాల్లో తహసీల్దార్ రామాంజులునాయక్ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫోర్జరీలతో తమ భూములను అమ్మేశారని, తనకు న్యాయం చేయాలని వెంకటాపురం గ్రామ రైతులు అధికారులకు వినతిపత్రం అందజేశారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

క్రిష్ణగిరి, జనవరి 3: టీడీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తుందని మాజీ జడ్పీటీసీ కేఈ జయన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా చెక్కులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్క్రీనింగ్ కమిటీ సభ్యులు ఆలంకొండ నబిసాహెబ్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కటారుకొండ మర్రిశ్రీరాములు, తహసీల్దార్ రామసుబ్బయ్య, ఎంపీడీవో మురళీమోహనమూర్తి, అధికారులు పాల్గొన్నారు.


అమకతాడులో పింఛన్లను పంపిణీ చేస్తున్న అధికారులు


ఏనుగమర్రిలో రేషన్‌కార్డులను అందజేస్తున్న నాగేశ్వరరావుయాదవ్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ప్యాపిలి, జనవరి 3: ప్యాపిలి మధ్యగేరి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా హెచ్ఎంలు చంద్రదలీలమ్మ, షైమున్నీసాబేగం, జ్ఞానప్రసూనదేవిలను సన్మానించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. ఆమె మహిళల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు చిరంజీవిరెడ్డి, సురేష్‌బాబు, ఎస్టీయూ నాయకులు రాంప్రసాద్, వెంకటనాయక్, రమేష్, ఇక్బాల్‌హుస్సేన్, తిప్పమ్మ, రంగనాథ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డోన్(రూరల్), జనవరి 3: మహిళా లోకానికే మణిదీపం సావిత్రిబాయిపూలే అని డోన్ సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణంలో జ్యోతి స్టూడియో ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో మహిళలు రాణించడానికి అప్పటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిమిత్ర మండలి, సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ సభ్యులు జ్యోతి శ్రీను, ఎ.ఇ.నాగరాజు, మహమ్మద్‌రఫి, హరీష్, భాస్కర్, జూనియర్ శ్రీను, శ్రీధర్ పాల్గొన్నారు.

అక్షర స్కూల్‌లో:

పట్టణంలోని అక్షర స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ రామక్రిష్ణ, డైరెక్టర్ రఘురామ్, సమన్వయకర్త కిరణ్మయి, ఉపాధ్యాయ బృందం పద్మా, పార్వతి, విజయ, జయలక్ష్మి పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులు కళావతి, వరలక్ష్మి, గ్రేసమ్మలను సన్మానించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహులు మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళా చదువుకు ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంతకుముందు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు లక్ష్మయ్య, ఎన్.ఎస్.బాబు, సుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రమేష్, లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

మున్సిపల్ బిల్ కలెక్టర్ల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 3: జిల్లా మున్సిపల్ బిల్ కలెక్టర్ల సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘం అధ్యక్షుడిగా మహబూబ్ బాషా, ఉపాధ్యక్షుడిగా డి.కాశీం, ప్రధాన కార్యదర్శిగా ఖలీల్ రహిమాన్, కోశాధికారిగా ఆనంద్‌బాబు, సభ్యులుగా నాగశేఖర్, షరీఫ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని కమిషనర్ హరినాథ్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

మహిళా విద్యాభివృద్ధికి పూలే కృషి ప్రశంసనీయం

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 3: మహిళా విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే అవిశ్రాంతంగా కృషి చేశారనీ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే భర్త అడుగుజాడల్లో నడిచి బడుగుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవికుమార్ చౌదరి, శ్రీనివాసులు, రంగముని, వెంకటేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కేవీఆర్ జూనియర్ కళాశాలలో..

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 3: కేవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ లాలెప్ప పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎస్‌పీవో రమాదేవి, అధ్యాపకులు, పద్మావతిదేవీ, షంషుద్దిన్, జయలక్ష్మీ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంక్షేమ భవనంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.రాంబాబు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, జిల్లా కన్వీనర్ మోహన్, శకుంతల, పుష్పావతి, హాటల్ వార్డెన్ ప్రసూల, నాగరాజు, ఈశ్వర్, రంగ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఆర్‌సీ రెడ్డి మహిళా డిగ్రీ కళాశాల, రవీంద్ర డిగ్రీ కళాశాల, కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మల మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అభ్యుదయ విలువల కోసం ఎంతో శ్రమించారన్నారు. కార్యక్రమంలో ఆర్‌సీ రెడ్డి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామచంద్రా రెడ్డి, ప్రిన్సిపాల్ స్రవంతి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలమ్మ, రవీంద్ర డిగ్రీ కళాశాల శ్యామల, ఐద్వా నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీఎస్ స్టడీ సర్కిల్‌లో..

బిర్లా కాంపౌండ్‌లోని సాయివసంత కాంప్లెక్స్ లోని ఎస్వీఎస్ స్టడీ సర్కిల్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ ఎస్సీ, ఎస్టీ, టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తేనెసాయిబాబ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్, దయాకర్, హరిబాబు, ఎస్వీఎస్ స్టడీ సర్కిల్ నిర్వహకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

ఏ.క్యాంప్‌లోని ఇందిరాగాంధీ స్మారక నగర పాలక ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలోని బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నగర శాఖ అభ్యర్థుడు ఇబ్రహీం, గౌరవ అధ్యక్షుడు సర్వేశ్వరరెడ్డి, జే.రఘునాథ్, రాజ్యాలక్ష్మి, ప్రేమావతి, శోభారాణి, నీలమణి, మాధవీలత, నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక అమృత సైకాలజికల్ కౌన్సిలింగ్, హెచ్‌ఆర్‌డీ సెంటర్‌లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి డాక్టర్ పెద్దిగారి లక్ష్మన్న పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు జే.లక్ష్మినరసింహ, మూగాజ రమేష్, ఎస్‌కే నాసియా, జి.శ్యామల, చిన్న, సలీమ్, సిద్దు, శేఖర్, వీరప్ప పాల్గొన్నారు.

కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో..

దూపాడు సమీపంలోని డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ అశోక్‌వర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ హరీశ్‌కృష్ణ, ప్రిన్సిపాల్ ఈవీ సుబ్బారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ బాలికల హాస్టల్‌లో..

మాధవీనగర్‌లోని బీసీ బాలికల హాస్టల్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహ, జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్, హాస్టల్ వార్డెన్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

మిలిటరీ కాలనీలో..

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 3: మిలిటరీ కాలనీ పాఠశాలలో బుధవారం ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం విజయమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతరం సోషల్ ఉపాధ్యాయిని సరస్వతిని హెచ్‌ఎం శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, కృష్ణుడు, శ్రీనివాసులు, తిమ్మప్ప, పీఈటీ బాషా, శ్రీదేవి, చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

గీతాంజలిలో డీఎడ్ కళాశాలలో..

కర్నూలు(హాస్పిటల్), జనవరి 3: గీతాంజలి డీఎడ్ కళాశాలలో సావిత్రీబాయి పూలే 187వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ పెరుగు విజయవర్ధన్‌రెడ్డి హాజరై సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

విద్యుత్ భవన్‌లో..

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 3: విద్యుత్ భవన్‌లో బుధవారం బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఘనంగా జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉద్యోగులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రామరాజు, ఎస్‌ఏవో మాతృనాయక్, డీఈఈ సాధిక్, నాగప్ప, బోసు, రమాదేవీ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో..

కర్నూలు(న్యూసిటీ): మహిళల హక్కుల కోసం తొలిసారి పోరాటాలు చేసి సామాజిక సంఘ సంస్కర్తగా, వీరవనతిగా పేరుప్రఖ్యాతులు గాంచిన సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వైసీపీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు బీవై.రామయ్య తెలిపారు. బుధవారం క్రిష్ణకాంత్ ప్లాజాలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ ఆచారి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శౌరి విజయకుమారి, వైసీపీ నాయకులు రాజేంద్రప్రసాద్, శ్రీనాథ్, ఫిరోజ్‌భాషా, సలోమి, మంగమ్మ, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

'మహిళల ఆర్థికాభివృద్ధికి చేతివృత్తులు అవసరం'

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చేతివృత్తుల్లో నైపుణ్యం సంపాధించుకోవాలని రాయలసీమ మహిళా సంఘ్ అధ్యక్షురాలు జి.శకుంతల అన్నారు. బుధవారం అశోక్‌నగర్‌లోని పంప్ హౌస్ వద్ద సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధనలో భాగంగా పేద మహిళలకు రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నగరంలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వివరాలకు 7386909207, 9052494999కు సంప్రదించాలన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి

నేడా జాతీయ రహదారుల దిగ్బందం


నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కల్లూరు, జనవరి 3: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కోలా కళ్యాణ్ డిమాండ్ చేశారు. బుధవారం కల్లూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సూరి అధ్యక్షతన అంబేద్కర్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కేసీఆర్ దీక్ష చేయవచ్చు, ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ దీక్ష చేస్తే అక్రమ కేసులా.. అంటూ వెంటనే తెలంగాణ ప్రభుత్వం మందకృష్ణను విడుదల చేయాలని, గురువారం జాతీయ రహదారులను దిగ్బందిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీ.కుమార్, బుడగజంగం రాష్ట్ర నాయకులు టీకే నారాయణ, ఆర్.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పూసల కుల అభివృద్ధికి సహకరించాలి'

కర్నూలు(న్యూసిటీ), జనవరి 03: సమాజంలో వెనుకబడిన సంచార జాతి అయిన పూసల కుల అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాయిని భాస్కర్ కోరారు. బుధవారం కృష్ణకాంత్ ప్లాజాలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణబలిజ, పూసల ఫెడరేషన్ ద్వారా పూసల కుల సభ్యులంద రూ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందరికీ రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, పింఛన్లు మంజూరు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు బాలనర్సయ్య, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, విక్రమ్, వెంకటేష్ పాల్గొన్నారు.

బృందావన్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

కర్నూలు(ఎడ్యుకేషన్),జనవరి 3: బృందావన్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఏడుగురు ఎంపికయ్యారు. బెంగళూరుకు చెందిన ఎం/ఎస్ ఫెథిలిస్ గ్రూపు ఆధ్వర్యంలో బీటెక్, సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ విభాగాల విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఇందులో ఈఈఈ విభాగంలో ఒకరు, సీఎస్ఈ విభాగంలో ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ. 2.4 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు జీతం, ఇతర అలవెన్స్‌లు చెల్లిస్తారన్నారు. సంస్థ ప్రతినిధి సీనియర్ హెచ్‌ఆర్ కె.ఉదయ్ కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్. శివప్రసాద్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి.గిరీష్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్స్ ఎస్. రమేష్‌రెడ్డి, ఎస్.నారాయణరెడ్డి ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

రేపు కేవీఆర్ డిగ్రీ కళాశాలలో..

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 3: కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం ప్రాంగణ ఎంపిక నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీవీ రాజేశ్వరి, జేకేసీ కో-ఆర్డినేటర్ డాకర్ ఎం.ఫరీదాబేగం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంకు ఆధ్వర్యంలో జూనియర్ సేల్స్ ఆఫీసర్స్ ఉద్యోగాలకు నియామకాలు జరుగుతాయని, ఆసక్తి గల విద్యార్థులు అర్హత సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలు తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. బీటెక్, ఎంబీఏ విద్యార్థులు అనర్హులున్నారు. 26 సంవత్సరాల్లోపు ఉన్న బీఎస్సీ, బీకాం, బీఏ, బీబీఎం కోర్సులు అర్హత ఉన్నవారు అర్హులన్నారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులు అన్నారు.

పెద్దాసుపత్రి సెక్యూరిటీ గార్డులకు మళ్లీ నిరాశ

కర్నూలు(హాస్పిటల్), జనవరి 3: పెద్దాసుపత్రి సెక్యూరిటీ గార్డులకు మళ్లీ నిరాశ ఎదురైంది. జై బాలాజీ సెక్యూరిటీ సంస్థ బుధవారం కర్నూలు మెడికల్ కాలేజీకి 4 నెలలు, కంటి ఆసుపత్రికి 2 నెలలు వేతనాలు అకౌంట్‌లో వేసినట్లు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వం బడ్జెట్‌ను ట్రెజరీకి పంపినట్లు తెలిసింది. అయితే 200 మంది సెక్యూరిటీ గార్డులున్న పెద్దాసుపత్రిపై మాత్రం ఏజెన్సీ వివక్ష చూపింది. దీంతో పెద్దాసుపత్రి సెక్యూరిటీ గార్డులు ఆందోళన చెందుతున్నారు. అసలు జీతాలు విడుదల అవుతాయో లేదో అన్న అనుమానాన్ని సిబ్బంది వ్యక్తం చేస్తున్నారు. పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ మాత్రం రెండు రోజుల్లో జీతాలు వచ్చే అవకాశాలున్నాయని అంటున్నారు.

ఆందోళనను తీవ్రం చేస్తాం

జై బాలాజీ సెక్యూరిటీ సంస్థ ఆసుపత్రిలో

వేతనాలు వేయని ఏజెన్సీ

పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు రెండు రోజులు జీతాలు ఇవ్వాలి. లేని పక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తాం. ఆరు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించాలి.

- ఎస్.మునెప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

కుటుంబ పోషణ కష్టమైంది

ఆరు నెలలుగా జీతాలు రాక ఇతర పనులకు వెళ్తున్నాం. కుటుంబ పోషణ కష్టంగా మారింది. పిల్లల స్కూల్ ఫీజులు, కిరాణం కొట్టులో అప్పులు పెరిగాయి. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తమకు ప్రభుత్వం, ఏజెన్సీ వెంటనే జీతాలు విడుదల చేయాలి.

- రాజు, సెక్యూరిటీగార్డు.

కర్నూలు సిటీ

నేడు తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 3: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, ఆదర్శ, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి బోధించే తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం (నేడు) కర్నూలు వాసవీ మహిళా కళాశాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. జిల్లాలోని పదో తరగతి బోధించే తెలుగు ఉపాధ్యాయులందరూ తప్పక హాజరు కావాలన్నారు.

జన్మభూమిలో ప్రజల వద్దకే అధికారులు

▸ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలి: కలెక్టర్ సత్యనారాయణ

▸ ఏడాదిలోపు సమస్యలు లేని నగరంగా కర్నూలు: ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 3: ప్రజలు అధికారుల చుట్టూ తిరగకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చేందుకు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం నగరంలోని 4, 5, 6 వార్డుల పరిధిలోని మంగళగేరి, రాంబోట్ల దేవాలయం, జమ్మిచెట్టు, ప్రాంతాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో కలెక్టర్ సత్యనారాయణతో పాటు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు లాంటి అన్ని సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చి అన్నివిధాలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవము కలిగిన నాయకుడు అని, రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నా అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రయోజనకరమైన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కర్నూలు నగరాభివృద్ధికి ఇప్పటికీ రూ.300 కోట్లు మంజూరు చేశారన్నారు. నగరాన్ని స్మార్ట్‌సిటీగా, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలోగా సమస్యలు లేని నగరంగా కర్నూలు రూపుదిద్దుకోనుందని ఎమ్మెల్యే తెలిపారు. నగరంలో ప్రతి ఒక్కరికి సొంత ఇళ్లు నిర్మించాలన్న ధ్యేయంతో ముందుకు వెళ్తున్నామని, వచ్చే ఏడాదిలో 10వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయించనున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరో 15 వేల ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ కర్నూలు సాధనకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఇళ్లలోని చెత్త కాలువల్లో వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు. ఇళ్ల ఎదుట, రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఎమ్మెల్యే, కమిషనర్ సీమంతం నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కార్డులు, చంద్రన్న భీమా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు షరీఫ్, మున్సిపల్ ఇంజనీర్ రాజశేఖర్, ఆర్వో మల్లికార్జున, డీఈ మనోహర్‌రెడ్డి, బాస్కర్ రెడ్డి, గంగాధర్, టీడీపీ నాయకులు కంతు, రాజ్‌దీర్ ఖాన్ పాల్గొన్నారు.

యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో

ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్‌కు ఘన సన్మానం

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 3: కర్నూలు యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కే.భీమేశ్వరరెడ్డి అధ్యక్షతన క్లబ్ సభ్యులు కేఈ ప్రభాకర్‌కు బొకేలు, పూలమాలలు ఇచ్చారు. ఈ సందర్భంగా కే.భీమేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేఈ ప్రభాకర్ ఎమ్మెల్సీగా ఎన్నికైనందున శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ మున్ముందు మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. యునైటెడ్ క్లబ్ పలుసేవా కార్యక్రమాలు, క్రీడాపోటీలు నిర్వహించి ప్రశంసలు అందుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సంగీత విభావరి, ప్రత్యేక నృత్య, గానా విభావరి పలువురిని ఆకర్షించింది.



ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్‌ను సన్మానిస్తున్న భీమేశ్వరరెడ్డి

కార్యక్రమంలో యునైటెడ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కే. బలరాం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగుతోట పుస్తకాలు ఆర్‌యూకు..

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 3: తెలుగుతోటలోని పుస్తకాలను ఆర్‌యూకు అప్పగించేలా బుధవారం ఒప్పందం కుదిరింది. తెలుగుభాషా వికాస ఉద్యమం కర్నూలు నగరపాలక సంస్థ సహకారంతో మద్దూర్‌నగర్‌లోని పింగళి సూరన తెలుగుతోటలో ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రంథాలయంలోని 2 వేల పుస్తకాలను బీరువాలు, ఫర్నీచర్‌తో సహా రాయలసీమ విశ్వవిద్యాలయానికి బేషరత్తుగా అప్పగించేలా ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌యూ వైస్ చాన్సలర్ నరసింహులు, తెలుగుభాషా వికాస ఉద్యమ రాష్ట్ర కార్యదర్శి కేఎస్‌ఆర్‌కే శర్మ ఈమేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ అమర్‌నాథ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్‌లో రాణించాలి'

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 3: శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలో రాణించాలనీ యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్ అన్నారు. బుధవారం టీజీ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీజీ భరత్ హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ నెల 5-7వ తేదీ వరకు శ్రీకాకుళంలో జరిగే పోటీలకు 40 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు పాండురంగారెడ్డి తెలిపారు.

కబడ్డీ విజేత ముజఫర్ నగర్ జట్టు

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 3: కల్లూరు జోనల్‌స్థాయి అంతర్ పాఠశాలల బాలుర అండర్ 17 కబడ్డీ విజేతగా జడ్పీహెచ్‌ఎస్ ముజఫర్‌నగర్ జట్టు నిలిచి టైటిల్ కైవసం చేసుకుంది. పర్ల జడ్పీహెచ్‌ఎస్ గ్రౌండులో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో చనుగొండ్ల జట్టుపై నెగ్గింది. ఈ సందర్భంగా బుధవారం ముజఫర్‌నగర్ హై స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్ ఎంఏ జ్యోతిరాణి విజేతలను, సహకరించిన పీడీ క్రిష్ణారెడ్డిని అభినందించారు. కబడ్డీ జట్టుకు ప్రశంసాపత్రాలు, షీల్డ్ అందజేశారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి: కలెక్టర్

ఉచిత టెట్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 3: నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం అంబేద్కర్ భవన్‌లో ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ శిక్షణా కేంద్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ఎస్వీ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పేదరికంలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఉచిత టెట్ శిక్షణ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అవకాశం సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. శిక్షణ తీసుకొంటున్న అభ్యర్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్ శివయ్య, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మునెయ్య, టీడీపీ నగర అధ్యక్షుడు షరీఫ్, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

'అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం'

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 3: నగరంలో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం అబ్దుల్లాఖాన్ ఎస్టేట్, చందనబ్రదర్స్ ప్రాంతాల్లో సెల్లార్ల ఆక్రమణ, ఫుట్‌పాత్‌లపై అక్రమ నిర్మాణాలను మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను వాటి యజమానులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో తామే కూల్చి వేయాల్సి వస్తుందన్నారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సహాయ సిటీ ప్లానర్ షబ్బంశాస్త్రీ, టీపీబీవో రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం అవసరం

ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నూరు భాస్కరయ్య

కర్నూలు(సీ.క్యాంప్), జనవరి 3: రజకుల ఆత్మగౌరవం కాపాడేందుకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నూరు భాస్కరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక కర్శక భవన్‌లో 2018 రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు కావస్తున్నా నేటికి రజకులపై దాడులు, గ్రామ బహిష్కరణలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రజకుల రక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ లాంటి ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి రజక కుటుంబానికి గృహాలు మంజూరు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాది చూపాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన రజకులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గురుశేఖర్, జేఎన్ శేషయ్య, గోవిందు, శ్రీనివాసులు, ముక్కన్న, మనోహరమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా మల్లెల రాజశేఖర్



మల్లెల రాజశేఖర్

కర్నూలు (న్యూసిటీ), జనవరి 03: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మం డలిని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వు లు జారీ చేసింది. మండలిలో స్థానిక సంస్థల కింద కర్నూలుజడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ గౌడ్ సభ్యుడి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మండలి ఏర్పాటు అయినప్పటి నుంచి 3 సంవత్సరాలు వరకు కాలపరిమితి ఉంటుంది. మండలి సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కేఈ క్రిష్ణమూర్తికి జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 3: ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సహకారంతో సప్తగిరి నగర్‌లో జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ మహిళలకు బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ జి.మానస బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి చదివిన నిరుద్యోగ మహిళలు కులధ్రువీకరణ పత్రంతోపాటు, ఆధార్‌కార్డు జిరాక్స్, 3 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో కర్నూలు సప్తగిరి నగర్‌లోని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాల కోసం 8977536367 సెల్‌కు సంప్రదించాలన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

'కేంద్రం నిధులు పంపిణీ చేయండి'

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 3: జిల్లాలోని గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 35 కోట్లు రుణం మంజూరు చేసి సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కురువ సంఘం జిల్లా కార్యదర్శి రంగస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం సబ్సిడీని అందించి సంఘ సభ్యులకు గొర్రెలు, మేకలు పంపిణీ చేసిందని రంగస్వామి తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నా ఏపీలో కేంద్రం నిధులను ప్రభుత్వం గొర్రెలు, మేకల సంఘాలకు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు.

కర్నూలు సిటీ

'ముఖ్యమంత్రి హామీలు అమలు చేయాలి'

కల్లూరు, జనవరి 3: ముఖ్యమంత్రి 2014 లో జిల్లాకు ఇచ్చిన 22 హామీలు అమలు చేయాలని కల్లూరు సీపీఎం నగర కార్యదర్శి డిమాండ్ చేశారు. బుధవారం 26 వార్డులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో సీపీఎం బృందం, నాయకులు, అధికారులను నిలదీశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సాయిబాబా, లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, వీరన్న, బీఎల్ఎన్ ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

సంక్షిప్తం

'కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలి'

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 3: ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థల్లో (ఏపీఎస్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో, జన్‌కో, ఈపీడీసీఎల్)లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలోకి విలీనం చేయాలని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక చైర్మన్ శరత్‌కుమార్, కన్వీనర్ కాశీమదుబాబు డిమాండ్ చేశారు. బుధవారం ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 27న నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మనోహర్, సురేష్, రఫీ, పవన్, ఫణీంద్ర, ప్రభాకర్ పాల్గొన్నారు.

6, 7న నగరస్థాయి షటిల్, బాడ్మింటన్ టోర్నమెంట్

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 3: నగరంలోని కాస్మోపాలిటన్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 6,7 తేదీల్లో నగరస్థాయి షటిల్, బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బీవీ రెడ్డి తెలిపారు. ప్రవేశ రుసుం రూ.100 చెల్లించాలన్నారు. విజేతలకు వరుసగా రూ.7500, రూ.5000, రూ.3000 కల్పిస్తున్నట్లు పాత రఘునాథ్ థియేటర్ ఆవరణలో పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 9908071153, 9494835043 సంప్రదించాలన్నారు.

'బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలి'

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 3: నగరంలోని జమ్మిచెట్టు-జొహరాపురం మధ్య హంద్రీనదిపై ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని పాతబస్తీకి చెందిన 4, 5 వార్డుల అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, మధు, చెంచన్న కోరారు. బుధవారం ఈ మేరకు జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 వరదల్లో బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు కూలిపోయాయని, రక్షణ గోడలు నిర్మించి ప్రమాదాలు నివారించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కేవీఆర్‌లో సైన్స్ ఎక్స్‌పో

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 3: కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జీవ సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో జరిగింది. 2017 సంవత్సరంలో వివిధ దినపత్రికలు, మాసపత్రికల్లో ప్రచురించిన సైన్స్ టెక్నాలజీ సంబంధించిన అంశాలను పోస్టర్ రూపంలో ప్రదర్శించారు. కల్తీ ఆహారం, మధుమేహం, క్యాన్సర్, పర్యావరణ పరిరక్షణ, భ్రూణ హత్యలు, రక్తహీనత అంశాలపై విద్యార్థులు, అవగాహన కల్పించారు. సైన్స్ ఎక్స్‌పో ద్వారా విద్యార్థుల్లో పరిశోధనాత్మకమైన అంశాలను పెంపొందించటం కోసం ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇంద్రావతి, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ పోటీలు ప్రారంభం

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 3: క్రీడాకారులు అంతర్జాతీయ అథ్లెటిక్ పోటీలకు ఎదగాలని కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలులోని డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో ఎన్‌వైసీఎస్ ఆధ్వర్యంలో రాయలసీమ, జోగులాంబ గద్వాల జిల్లాల అథ్లెటిక్ క్రీడాకారులకు పోటీలు జరిగాయి. ముఖ్యఅతిథులుగా కర్నూలు ఎమ్మెల్యేతో పాటు నగర పాలక కమిషనర్ డాక్టర్ హరినాథ్‌రెడ్డి, సౌత్ ఇండియా ఖాదీ కార్పొరేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి, ఎన్‌వైసీఎస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు క్రమశిక్షణ, పట్టుదల అవసరమని అలా ఉన్నప్పుడే ఎంచుకున్న టార్గెట్ చేరుకోగలరని అన్నారు. నగర కమిషనర్ డాక్టర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఒలింపిక్ క్రీడల్లో కర్నూలు క్రీడాకారులు ప్రాతినిథ్యం వహించాలని సూచించారు. ఎన్‌వైసీఎస్ అధ్యక్షుడు చంద్రమౌళి మాట్లాడుతూ క్రీడలు వృత్తి విద్యగా ఎంచుకోవాలన్నారు. ఎన్‌వైసీఎస్ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జ్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు దేశంలో 707 జిల్లాల్లో 120 సెంటర్లలో అథ్లెటిక్ టాలెంట్ హంట్ ఎంపిక పోటీలు నిర్వహించడం విశేషమన్నారు. తెలంగాణ, రాయలసీమలో క్రీడాకారులకు కొదవలేదని తెలిపారు. ఈ నెల 9న గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పరుగు పందెంలో అథ్లెట్స్ హాజరు కావచ్చన్నారు. అనంతరం జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి క్రీడలకు పెద్దపీట వేశారన్నారు. జిల్లాలో ప్రతి పాఠశాలకు 3-4 లక్షలతో క్రీడా మైదానాలు తయారు చేయడానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఆదివారం కర్నూలులో జరిగే 5కే రన్‌కు 10 బహుమతులు కల్పించాలని డీఎస్‌డీవో తెలిపారు. 100, 200, 400 మీటర్ల పరుగు పందెంలో గద్వాల, రాయలసీమ స్థాయిలో 2 వేల బాల బాలికలు హాజరయ్యారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అథ్లెటిక్ పోటీలో 127 హీట్స్ నిర్వహించం రికార్డు. చివరగా అతిథులు 100 మీటర్ల పరుగును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ సంఘం కార్యదర్శి హర్షవర్ధన్, నారాయణ కాలేజీ సీఈవో లింగేశ్వర రెడ్డి, గద్వాల్ విజయకుమార్, సునీల్‌కుమార్, పీఈటీలు బాషా, గంగాధర్, ఓబన్న, లక్ష్మయ్య, శ్యాంపావెల్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం

కర్నూలు (కల్చరల్), జనవరి 3: దండెగేరిలోని శ్రీసీతారామ దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా కొనసాగుతున్న ధనుర్మాస వ్రత మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వ్రత మహోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీరాముడి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేశారు. రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. గోదాదేవి అమ్మవారికి తిరుప్పావై విశేష పూజల్లో భాగంగా ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. సాయంత్రం అన్నమాచార్య కీర్తనలు, రాత్రి పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ సత్సంగం అధ్యక్షుడు ఎం. పుల్లారెడ్డి, సభ్యులు అంబాజీరావు, ఎ.గోపాల్, శ్రీనివాసరెడ్డి, ఇ.కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లుతోపాటు వందలాదిగా మహిళా భక్తులు పాల్గొన్నారు.

గోదాదేవికి ప్రత్యేక పుష్పాలంకరణ



గోదాదేవి అమ్మవారు

కొనసాగుతున్న సెక్యూరిటీ గార్డుల దీక్షలు

కర్నూలు(హాస్పిటల్), జనవరి 3: సెక్యూరిటీ గార్డులకు బకాయిపడ్డ జీతాలను వెంటనే విడుదల చేయాలని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి.సుంకయ్య డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో రిలే దీక్షలు చేస్తున్న సెక్యూరిటీ గార్డు శిబిరాన్ని వారు ప్రారంభించారు. గత 15 రోజులుగా పెండింగ్ జీతాల కోసం ఆందోళన చేస్తూ కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి విన్నవించినా సమస్య పట్ల స్పందించడం లేదన్నారు. జీతాలు రాక కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగకైనా జీతాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వేతనాలను ఇప్పించక పోతే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

28న బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

కర్నూలు(న్యూసిటీ), జనవరి 03: అఖిల భారత బ్రాహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం సహకారంతో ఈ నెల 28న కర్నూలులో రాష్ట్రస్థాయి వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఫ్రంట్ కన్వీనర్ కే.చంద్రశేఖర్, ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్.వెంకటరామరాజు తెలిపారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిచయ వేదిక కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్ర నిర్వాహకుల సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని దేవీ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 18వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వధూవరుల జాబితాలు అందజేస్తామన్నారు. 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి దరఖాస్తులు వేదిక రోజున చదవడంతో పాటు స్పాట్‌లిస్టుగా పరిగణిస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ విరాళంగా రూ.300 ఉంటుందని, పేద బ్రాహ్మణ వధూవరులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించామన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి వధూవరులు, తల్లితండ్రులు, సంరక్షకులు హాజరు కావాలని కోరారు.

ఈ సమావేశంలో అఖిల భారత బ్రాహ్మణ ఫ్రంట్ చైర్మన్ స్వయంపాకుల శ్రీనివాసులు, ఇస్కాల సురేష్ కుమార్, బొమ్మగంటి రాంబాబుశర్మ, కరణం శ్రీనివాసరావు, నరేష్‌కుమార్, పసుపుల మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు చేరాలి

- 21, 26 వార్డుల్లో జన్మభూమి-మాఊరు
- పాల్గొన్న కుడా చైర్మన్ సోమిశెట్టి, మాజీ మంత్రి ఏరాసు

కల్లూరు, జనవరి 3: అట్టడుగు వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు చేరాలన్నా ఉద్దేశంతో ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నగరంలోని 21, 26 వార్డుల్లోని డాక్టర్స్ కాలనీ, విఠల్‌నగర్, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు జరిగింది. పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ నగరాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, కర్నూలును మరో అమరావతి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుడా ఆధ్వర్యంలో పార్కింగ్ ఏర్పాటు, స్థలాల క్రమబద్ధీకరణలో పాటు నగరంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పించనున్నామన్నారు. మాజీ మంత్రి ఏరాసు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్స్ కాలనీలో దాదాపు రూ.82 లక్షలతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, శివాజీనగర్ వాసుల తాగునీటి కష్టాలు పరిష్కారం కోసం డిగ్రీ కళాశాల మీదుగా పైపులైన్ ఏర్పాటు చేసి నీరందిస్తామన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు అమృత్ పథకంలో ఎంపికైన కర్నూలును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామన్నారు. నగరంలో పందులను ఏరివేసేందుకు పోలీసు బందోబస్తుతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కృష్ణానగర్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి ఆయా శాఖల సమన్వయంతో త్వరలో పూర్తి చేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డుల పంపిణీ, చంద్రన్న బీమా పత్రాలు అందించారు.



రేషన్ కార్డులు ఇస్తున్న సోమిశెట్టి, ఏరాసు ప్రతాపరెడ్డి

కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఈ శివరామిరెడ్డి, ఎంఈ రమణమూర్తి, డీఈ రాజశేఖర్, వార్డు ఇన్‌చార్జిలు వెంకటస్వామి, బాబురాజు, శిరిగిరి విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లాబకాష్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి రంగా, బీసన్న, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

బాలల పరిశీలన గృహం ఆకస్మిక తనిఖీ

కర్నూలు (కల్చరల్), జనవరి 3: జిల్లా లోక్ అదాలత్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ బుధవారం డాక్టర్స్ కాలనీలో ఉన్న బాలల పరిశీలన గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న బాలలకు అందిస్తున్న భోజన సదుపాయాలను జువైనల్ హోం సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలలను ఉద్దేశించి న్యాయమూర్తి సోమశేఖర్ మాట్లాడుతూ తెలిసీ తెలియని వయసులో తప్పులు చేసి ఇక్కడికి వస్తున్నందున, తప్పులను సరిదిద్దుకోవాలని, బయటకు వెళ్లాక మళ్లీతప్పు చేయకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేనివారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎంఏ తిరుపతయ్య, జి. నాగముని, బి. ఆదినారాయణరెడ్డి, జువైనల్ హోం సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ అన్నయ్య మృతి

కర్నూలు(రూరల్), జనవరి 3: కర్నూలు మండలం పంచలింగాల మాజీ సర్పంచ్ అన్నయ్య బుధవారం మృతి చెందారు. ఆయన కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు. గత రెండు రోజుల క్రితం మూత్రం రాక మరింత ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందారు. అన్నయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం: ఎమ్మెల్యే మణిగాంధీ





కె.నాగలాపురంలో ఫారంపాండ్‌కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మణిగాంధీ, వెంకటగిరిలో మాట్లాడుతున్న ఆకెపోగు ప్రభాకర్, పంచాయతీ కార్యాలయం మెట్లపై కూర్చున్న సర్పంచ్ సాలమ్మ

గూడూరు, జనవరి 3: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ అన్నారు. బుధవారం గూడూరు మండలంలోని కె.నాగలాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ శ్రీనివాసులు అధ్యక్షతన 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మణిగాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జేడీఏ ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా సాధికార మిత్రలు పనిచేయాలన్నారు. కోడుమూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి మల్లికార్జున మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖలకు చెందిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ కింద కె.నాగలాపురం గ్రామంలో ఫారంపాండ్ నిర్మాణానికి ఎమ్మెల్యే మణిగాంధీ భూమి పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. అలాగే పొదుపు మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ. 18,71,241 చంద్రన్న మూల నిధి పెట్టుబడి కింద రూ. 17,85,000, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల కింద రూ. 1,51,200 చెక్కులను ఏపీఎం శ్రీనివాసగౌడ్ చేతుల మీదుగా ఎమ్మెల్యే మణిగాంధీ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కల్యాణం, గ్రామ ప్రత్యేక అధికారి రామ్మోహన్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సత్రం రామకృష్ణ, మండల టీడీపీ నాయకుడు దండుసుందర్‌రాజు, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీవో నాగేశ్వరరెడ్డి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏవో మాధురి, ఏపీఎం శ్రీనివాసగౌడ్, హౌసింగ్ డీఈ బాలవెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బజారి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'పేదరికం లేని సమాజమే ధ్యేయం'

కోడుమూరు(రూరల్), జనవరి 3: ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం లేని సమాజ స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటగిరిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మానస పుత్రిక జన్మభూమి మా ఊరు కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 2,000 పించన్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే సుమారు 40 లక్షల పించన్లు ఇస్తున్నామని, ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున పేదలను ఆదుకున్న దాఖలాలు లేవని చెప్పారు. అంతకుముందు నోడల్ అధికారి బృందంతో కలిసి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేడీఏ ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో ఆదయ్య, తహసీల్దార్ రామకృష్ణ, మండల కన్వీనర్, కేఈ మల్లికార్జునగౌడ్, స్థానిక టీడీపీ నాయకుడు పీఆర్ చంద్ర, అనుగొండ గంగాధర్, ఎంపీపీ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఎస్‌ఐ మహేశ్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.

దళిత సర్పంచ్‌కు అవమానం

కోడుమూరు(రూరల్), జనవరి 3: మండలంలోని వెంకటగిరిలో బుధవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామ సభలో దళిత సర్పంచ్ సాలమ్మకు అవమానం జరిగింది. పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చిన సర్పంచ్ సాలమ్మ అక్కడ మెట్లపై కూర్చొని కార్యక్రమాన్ని తిలకించారు. వేదికపై ఆహ్వానం పలకాల్సిన అధికారులు సర్పంచ్‌ను మరిచి కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. మీడియా ప్రతినిధులు సర్పంచ్‌ను ఫొటోలు తీస్తుండగా అప్పటికప్పుడు వేదికపై ఆహ్వానించి కుర్చీ కేటాయించారు. అయితే నిరక్షరాస్యురాలైన ఆమె వేదికపై ఇమడలేక కొద్దిసేపటికే బయటకు వెళ్లిపోయారు.

పేదలకు వరం జన్మభూమి: కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి

ఓర్వకల్లు, జనవరి 3: జన్మభూమి కార్యక్రమం పేదలకు వరమని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పూడిచర్ల గ్రామంలో 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, పాణ్యం నియోజకవర్గ పరిశీలకుడు గోపినాథ్, సీఈవో ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సభకు సర్పంచ్ సరోజమ్మ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజనలో 16 వేల కోట్ల లో బడ్జెట్‌లో ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధైర్యంతో ముందుకెళ్తూ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. పూడిచర్ల, ఓర్వకల్లు, కన్నమడకల గ్రామాల రైతులు సారవంతమైన భూములను ఎయిర్‌పోర్టుకు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎయిర్‌పోర్టులో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కేడీసీసీ బ్యాంకు ద్వారా పొదుపు మహిళలకు రూ. 10 కోట్ల రుణాలు సీఎం చేతుల మీదుగా త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ రజనీకుమారి, ఈవోఆర్డీ తిమ్మక్క గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ తహెరాసుల్తానా, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, గ్రామనాయకులు పుల్లారెడ్డి, ప్రకాశం, శివుడు, తిరుపాలు, ఇంజనీర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణరావు, ఏపీవో రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

కేతవరంలో జన్మభూమిని అడ్డుకున్న సీపీఎం నాయకులు

కేతవరం గ్రామంలో జన్మభూమి సభను సీపీఎం నాయకులు నినాదాలు చేస్తూ అడ్డుకున్నారు. గార్గేయపురం నుంచి కేతవరం రోడ్డు వేయాలని, గ్రామంలో సామూహిక మరుగుదొడ్లను తొలగించాలని తదితర సమస్యలపై అధికారులను నిలదీశారు. తక్షణమే రోడ్డువేసి మరుగుదొడ్లను నిర్మించాలని కోరారు. ఎంపీడీవో మాధవీలత ఆందోళనకారులకు నచ్చచెప్పారు. గార్గేయపురం నుంచి కేతవరానికి రోడ్డు నిర్మాణానికి రూ. కోటి 80 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లు వేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆమె కోరారు. ఈ సభకు సర్పంచ్ పాపన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగన్న, మధు, అధికారులు వేణుగోపాల్‌రావు, శ్రీనివాసులు, నాగభూషణరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: చైర్‌పర్సన్ ఇందిరా సుభాషిణి

గూడూరు, జనవరి 3: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని నగర చైర్‌పర్సన్ ఇందిరా సుభాషిణి అన్నారు. బుధవారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో 3, 13 వార్డులకు సంబంధించి ఏబీఎం పాఠశాల ఆవరణలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇందిరా సుభాషిణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఆ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టారన్నారు.

ఈ కార్యక్రమంలో రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ జన్మభూమి కార్యక్రమంలో కమిషనర్ నయూమ్ అహమ్మద్, నగర పంచాయతీ అధికారులు ఆయా శాఖల అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






పూడిచర్లలో జన్మభూమిలో రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, అధికారులు, కేతవరంలో జన్మభూమి సభను అడ్డుకుంటున్న సీపీఎం నాయకులు, గూడూరులో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ ఇందిరాసుభాషిణి

సంక్షిప్తం

పింఛన్ ఇప్పించండి సారూ..!



ఈ వృద్ధురాలు పింఛన్‌కు అనర్హురాలట..

సి.బెళగల్, జనవరి 3: పింఛన్ ఇప్పించాలని సి.బెళగల్ మండలంలోని కొత్తకోట గ్రామానికి చెందిన తెలుగు ఎల్లప్ప భార్య గంగమ్మ(78)కు గత నాలుగు సంవత్సరాలనుంచి పింఛన్ ఇప్పించాలని గ్రామ సర్పంచ్‌కు, ఎంపీటీసీ దృష్టికి, గ్రామంలో పెద్దవారి దృష్టికి తీసుకెళ్లినా నేను పింఛన్‌కు అనర్హురాలునని చెబుతున్నారన్నారు. బుధవారం ముడుమాల గ్రామంలో జరుగుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలోనైనా జిల్లా ఉన్నతాధికారులకు మొరపెట్టుకుందామని జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి వచ్చానన్నారు. అందుకు ఉన్నతాధికారులు ఈ వృద్ధురాలుకు పింఛన్ మంజూరు చేయాలని ఆదేశించారు.

సమ్మెను జయప్రదం చేయండి



నన్నూరు విద్యుత్ డీఈ గోపాలకృష్ణకు సమ్మె నోటీసు ఇస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

ఓర్వకల్లు, జనవరి 3: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27 నుంచి నిర్వహించే నిరవధిక సమ్మెను విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు భరత్‌కుమార్, ప్రసాద్ కోరారు. బుధవారం నన్నూరు గ్రామ సమీపాన గల ట్రాన్స్‌కో డీఈ గోపాలకృష్ణకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేసుకుని డిపార్టుమెంట్ నేరుగా జీతాలు ఇవ్వాలన్నారు. అనుభవాన్ని, వయస్సును పరిగణలోకి తీసుకొని దశల వారీగా క్రమబద్ధీకరించాలన్నారు. పోలయ్య, సత్యనారాయణ, మునీశ్వరరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

'చంద్రన్న కానుకలను సద్వినియోగం చేసుకోవాలి'

సి.బెళగల్, జనవరి 3: చంద్రన్న కానుకలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాదరావు అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని ముడుమాల, కొండాపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మద్దిలేటి, మూసన్న ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధలింగమూర్తి, ఈవోఆర్డీ సుమిత్రమ్మ, తహసీల్దార్ అన్వర్‌హుసేన్, విద్యుత్ ఏఈ వినోద్‌బాబు, పశువైద్యాధికారి రోనాల్డ్, వైద్యాధికారి ప్రసాదరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వరరావు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

ఆంధ్రజ్యోతి 5

మంత్రాలయం

మంత్రాలయం • పెద్దకడుబూరు • కోసిగి • కౌతాళం

కర్నూలు • గురువారం 4 జనవరి 2018

www.andhrajyothy.com

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వెంకటేష్

మంత్రాలయం రూరల్, జనవరి 3: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తనను నిమించినట్లు వెంకటేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ 28,29,30వ తేదీల్లో 47వ ఏఐఎస్ఎఫ్ మహాసభల్లో ఈఎన్నిక చేసినట్లు తెలిపారు.



ఎంపికైన వెంకటేష్

'రిజర్వాయర్ నిర్మించాలి'



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 3 : మండల పరిధిలోని మేళిగనూరు వద్ద తుంగభద్ర నదిపై రిజర్వాయర్ నిర్మించాలని సీపీఎం డివిజన్ నాయకుడు మల్లయ్య, మండల కార్యదర్శి లింగన్న కోరారు. బుధవారం ఈ మేరకుమండల నోడల్ అధికారి సత్యనారాయణ చౌదరి, టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ మండల సరిహద్దులోనే నది ప్రవహిస్తున్నా స్థానికులకు మాత్రం తాగు, సాగునీటి సమస్యలు తప్పడం లేదన్నారు. 20 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మిస్తే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ప్రజల దాహార్తి తీర్చనున్నారు. ఈ దిశగా అధికారులు, పాలకులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'దళితుల సాంఘిక బహిష్కరణ దారుణం'

మంత్రాలయం, జనవరి 3: రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో దళితులను సాంఘిక బహిష్కరణ చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పరచి నిరసన తెలియజేశారు. జానయ్య మాట్లాడుతూలో దళితులకు నిత్యావసర సరుకులు, కరెంట్ సరఫరా, తాగునీరు లేకుండా పైపులు ధ్వంసం చేసి అవమానించిన వారిని శిక్షించాలన్నారు.

'ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం'



రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 3 : ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయమని టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాత్రికి, లింగాలదిన్నె, బాపురం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కౌతాళం మండలానికి కొత్తగా ప్రభుత్వం 850 రేషన్‌కార్డులను మంజూరు చేసిందన్నారు. చంద్రన్న బీమా పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు కాలనీల్లోను సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ఉరుకుంద పాలక మండలి మాజీ చైర్మన్ చెన్నబసప్ప, మండల నోడల్ అధికారి సత్యనారాయణ చౌదరి, ఎంపీడీవో బంగారమ్మ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవోఆర్డీ సూర్యనారాయణ, ఎస్ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చంద్ర, విశాలాక్షి, అంపమ్మ, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో..

సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని టీడీపీ జిల్లా కార్యదర్శి నరవ రమాకాంతరెడ్డి, నోడల్ అధికారి రమేష్‌రెడ్డి, తహశీల్దార్ రమాదేవి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మేకడోణ, కల్లుకుంట గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అర్హులంతా పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామ ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కర్యాక్రమంలో ఎంపీడీవో వర ప్రసాద్, ఏవో హేమలత, ఏఈ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంత్రాలయం /రూరల్...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి బాలునాయక్ అన్నారు. బుధవారం 52 బసాపురం ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, రాంపురం గ్రామంలో తహసీల్దార్ పద్మనాభరావు అధ్యక్షతతో జన్మభూమి నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైసీపీ మండల అధ్యక్షులు భీమిరెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఏఈ చెన్నకేశవనాయక్, ఎంఈవో ఈరన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి జయంతి

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 3 : భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రీ బాయి పూలే 187వ జయంతి బుధవారం కౌతాళం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళి అర్పించారు. హెచ్ఎం జగదీశ్వరయ్య మాట్లాడుతూ స్త్రీల అభ్యున్నతి, విద్యాభివృద్ధికి, ఆమె సేవలను కొనియాడారు. మహిళలకు ఆమె ఆదర్శమూర్తిని, ఆమె చూపిన బాటలో పయనించాలన్నారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ సలీం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో

కల్లుకుంట ఎంపీయూపీ పాఠశాలలో సావిత్రీబాయి పూలే 187వ జయంతి యూటీఎఫ్ నాయకులు బుధవారం జరుపుకున్నారు. హెచ్ఎం విజయకుమారి, నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె కులవివక్షతకు, బాల్య వివాహాలకు సతిసహమనానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో యేటీఎఫ్ నాయకులు కౌలన్న, సువర్ణ, సరోజ, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



స్టేషన్‌లో ఉంచిన ఇసుక ట్రాక్టర్లు

మంత్రాలయం, జనవరి 3: మంత్రాలయం సరిహద్దులోని తుంగభద్ర నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ శ్రీనివాసనాయక్ ఆద్వర్యంలో ఈ దాడులు చేశారు. ఎమ్మిగనూరుకు అక్రమంగా తరలిపోతున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్‌కు రూ. 5 వేలు నాలుగు ట్రాక్టర్లకు గాను రూ. 20వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. నదిలో నుంచి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

నందికొట్కూరు

నందికొట్కూరు - పగిడ్యాల - మిడుతూరు - జూపాడుబంగ్లా

'చట్టాలపై అవగాహన అవసరం'

పగిడ్యాల, జనవరి 3: ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని న్యాయవాది వెంకటరమణ అన్నారు. జిల్లా జడ్జి ఆదేశాల మేరకు పగిడ్యాల గ్రామంలో విలేజ్ లీగల్ కేర్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదుస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే న్యాయసేవ సంస్థ దృష్టికి తీసుకుని వస్తే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్యారా లీగల్ కో- ఆర్డినేటర్ శేషన్న, నాగన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

10 నుంచి ఆలూరులో సీపీఎం జిల్లా మహాసభలు

నందికొట్కూరురూరల్, జనవరి 3: ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 10వ తేదీ నుంచి 12 వరకు సీపీఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేశ్వరరావు తెలిపారు. సీపీఎం కార్యాలయంలో బుధవారం మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం పేరుతో టీడీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమిలో పింఛన్లు, ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డుల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారని, వారికి ఇంత వరకు మంజూరు చేయలేదని ఆరోపించారు. ఈకార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్ హాజరవుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజు, నాగార్జున, లాజరస్ పాల్గొన్నారు.

తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా గిరీశ్వరరెడ్డి



జూపాడుబంగ్లా, జనవరి 3: తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా జూపాడు బంగ్లా మండలం తరిగోపుల గ్రామానికి చెందిన సి.గిరీశ్వరరెడ్డి ఎంపికయ్యారు. ఈయన గతంలో టీడీపీ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. పార్టీలో మార్పులో చేయడంతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు గిరీశ్వరరెడ్డి తెలిపారు. పార్టీలో చురుగ్గా పనిచేస్తుండటంతో తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిందన్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్పస్వాములు

ఆస్పరి(ఆదోని), జనవరి 3: మండలంలోని తంగరడోనలో అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. గురుస్వామి గోవిందుస్వామి ఆధ్వర్యం లో మాలాధారణ స్వాములు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు.

సినిమా గైడ్

నందికొట్కూరు

శాంతి	: ఒక్కక్షణం
శివశంకర్	: 2 కంట్రీస్
అప్సర	: మెంటల్ మదిలో
శ్రీరామ	: హలో
శ్రీకృష్ణ	: ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి

విద్యార్థులను ప్రోత్సహించాలి

▸ బాలికలు అన్నిరంగాలలో రాణించాలి
▸ ఐజీ మహమ్మద్ ఇక్బాల్

నందికొట్కూరుటౌన్, జనవరి 3: దేశ భవిష్యత్తును మార్చే విద్యార్థులను ప్రోత్సహించాలని రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని బాలికొన్నత పాఠశా లను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఐజీకి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలలోని ప్రహరీ, మరుగుదొడ్లు, క్రీడా మైదా నం, తరగతి గదులను ఆయన పరిశీలించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎక్కువ శాతం ఉద్యోగాల్లో, ఉన్నత పదవుల్లో స్థిరపడ్డారన్నారు. క్రీడాకారులకు కావాల్సిన క్రీడా సామగ్రి సమకుర్చుతామన్నారు. బాలికల పాఠశాలను నందికొట్కూరు ఎస్‌ఐ లక్ష్మీనారాయణకు దత్తత ఇస్తున్నట్లు ఐజీ ప్రకటించారు. బాలికలకు పాఠశాల బయట అలర్లిమూకలు ఇబ్బంది పెడుతున్నారని ఐజీ దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లారు. స్పందించిన ఐజీ అల్లరి మూకల ఆగడాలను కట్టడి చేయాలని పోలీసులను ఆదేశించారు. క్రీడాకారులకు, పాఠశాలలో పనిచేస్తున్న మహిళలకు ఐజీ ప్రోత్సహంగా నగదును అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాట్టారు. కార్యక్రమంలో ఆత్మకూరు డీఎస్పీ మాధవరెడ్డి, సీఐ వెంకటరమణ, ఎస్ ఐలు లక్ష్మీనారాయణ, అశోక్, రమేష్‌కుమార్, మహేశ్వరరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





నందికొట్కూరు బాలికోన్నత పాఠశాలను పరిశీలిస్తున్న ఐజీ ఇక్బాల్, పాఠశాలలో మొక్కలను నాటుతున్న ఐజీ

మేము వేసిన రోడ్లపై జగన్ నడుస్తున్నారు: జడ్పీచైర్మన్

▸ ఎవరూ సొంతగా రోడ్లు వేయలేదు: ఎమ్మెల్యే

▸ తలముడిపి జన్మభూమిలో ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్ మధ్య సంవాదం

జూపాడుబంగ్లా, జనవరి 3: తెలుగుదేశం ప్రభుత్వం వేసిన రోడ్లపైనే వైసీపీ అధినేత జగన్ నడుస్తున్నారని జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అనడంతో సభలో ఉన్న ఎమ్మెల్యే ఐజయ్య లేచి ఎవరూ సొంతంగా డబ్బులు ఖర్చు చేసి రోడ్లు వేయలేదని, ప్రభుత్వం వేసిన రోడ్లపై అందరూ నడుస్తున్నారని చెప్పడంతో తలముడిపి జన్మభూమి సభలో ఇద్దరి మధ్య సంవాదం చోటుచేసుకుంది. వెంటనే టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి కలుగజేసుకుని ఎవరిని ఎవరూ విమర్శించుకోవద్దని, ప్రజా సంక్షేమం కోసం నిర్వహిస్తున్న జన్మభూమి సక్రమంగా నిర్వహించాలని ఇద్దరికి సర్దిచెప్పారు. మిడుతూరు మండలం తలముడిపి గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో జడ్పీచైర్మన్ మల్లెల రాజశేఖర్, ఎమ్మెల్యే ఐజయ్య, టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే ఐజయ్య మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పింఛన్లు సక్రమంగా అందడం లేదని, జన్మభూమి కమిటీ సభ్యులు వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. మిడుతూరు మండలం జలకనూరు జరిగిన జన్మభూమిలో ఎంపీపీ గుండం సీతమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు, రేషన్ కార్డులను అందజేశారు.



తలముడిపి జన్మభూమిలో జడ్పీచైర్మన్, ఎమ్మెల్యే మధ్య సంవాదం

జూపాడుబంగ్లాలో.. మండలంలోని తరిగోపుల గ్రామంలో బుధవారం సర్పంచ్ దీవెనమ్మ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత ఉపాధ్యక్షుడు గిరీశ్వరరెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటరమణయ్య, తహసీల్దార్ జాకీర్‌హుసేన్, జడ్పీటీసీ రాయపురంగారెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు క్రిష్టయ్యయాదవ్, రమణారెడ్డి, నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి పథకానికి రూ.146కోట్లు

▸ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ▸ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివనందరెడ్డి

నందికొట్కూరురూరల్, జనవరి 3: నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.146 కోట్ల నిధులు మంజురైనట్లు టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివనందరెడ్డి తెలిపారు. మండలంలోని అల్లూరు, పట్టణంలోని 5వ వార్డులో బుధవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బాల్, జడ్పీ చైర్మన్ రాజశేఖర్, టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి పాల్గొన్నారు. గ్రామ సభలో మాండ్ర మాట్లాడారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సుదర్శన్ కుమార్, తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో రాజశేఖరరెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బమ్మ, కమిషనర్ కేఎల్‌ఎన్ రెడ్డి, కౌన్సిలర్లు ముర్తుజావలి, మునాఫ్, భాస్కర్‌రెడ్డి, మగ్బుల్ , టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, వెంకటస్వామి, జాకీర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాండ్ర శివనందరెడ్డి

పగిడ్యాలలో.. మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ప్రజలు నిలదీశారు. మండల శాఖాధికారులు తమ నివేదికలను వివరిస్తుండగా గ్రామస్థులు వారిపై మండిపడ్డారు. రైతు రథం కింద అర్హులైన రైతులకు ట్రాక్టర్లు మంజూరు చేయలేదని, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆరోపించారు. జన్మభూమిలో ఇళ్లు, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న మంజూరు కాలేదని, అలాంటప్పుడు కార్యక్రమాలు ఎందుకు ఏర్పాటు చేయాలని ప్రశ్నించారు. మొక్కజొన్న ధాన్యాన్ని అమ్మి రెండు నెలలు కావస్తున్నా నేటికీ కూడా డబ్బు ఖాతాల్లో జమకాలేదని రైతులు వాపోయారు. గ్రామానికి దూరంగా అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయడంతో చిన్న పిల్లలు, గర్భిణులు ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లారు. అనంతరం మంజురైన రేషన్ కార్డులు, రుణ ఉపశమన పత్రాలను అందజేశారు. నోడల్ అధికారి వీరారెడ్డి, ఏపీడీ లక్ష్మన్న, ఎంపీపీ పుల్యాల దివ్య, సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ కుమారస్వామి పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

నందికొట్కూరురూరల్, జనవరి 3: పట్టణంలో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, బాలికల ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే బాలికల చదువు కోసం పాఠశాలను ప్రారంభించిన మహనీయురాలని కొనియాడారు. సీపీఐ, పీడీఎస్‌యూ, సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు.

సీపీఐ డివిజన్ కార్యదర్శి రఘురామ్మూర్తి మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం సావిత్రీబాయి పూలే ఎంతో కృషిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సోమిరెడ్డి, జాన్‌క్రిస్టోఫ్, వెంకటేశ్వర్లు, అన్వర్‌బాషా, ఆదిలక్ష్మి ఉషారాణి, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, నవీన్, సింధూ అకాడమి కరస్పాండెంట్ రామేశ్వరప్ప, సీపీఐ (ఎంఎల్) నాయకులు అరుణ్‌కుమార్, గోపాల్, పీడీఎస్‌యూ నాయకులు ఆది, సాయిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

8న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

బండిఆత్మకూరు, జనవరి 3: మండలంలోని పెద్దదేవళాపురం గ్రామంలో ఈ నెల 8వ తేదీన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రమణ, పెద్దస్వామి బుధవారం తెలిపారు. సంక్రాంతి పండుగ, బాదుల్లా స్వామి సరిగెత్తు సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.10,016, తృతీయ బహుమతి రూ.3,016 కృష్ణనాయక్, ద్వితీయ బహుమతి రూ.5,016 బాలశంకర్‌రెడ్డి అందజేస్తారని వారు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు రూ.300 ప్రవేశ రుసుం ఈ నెల 7వ తేదీ సాయంత్రంలోగా చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

'జన్మభూమి ద్వారా సమస్యల పరిష్కారం'





పిన్నాపురం సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో, గడివేముల మండలం పెసరవాయిలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు, నంద్యాల మండలం ఊడుమాల్పురంలో మాట్లాడుతున్న ఎంపీడీవో భాస్కర్

పాణ్యం, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ అనురాధ అన్నారు. బుధవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా భూపనపాడులో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. రెవెన్యూ, గృహ, పింఛన్ల సమస్యలపై చర్చించారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కోరారు. పారిశుధ్య సమస్యలపై వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. భూ సమస్యలను సంబంధిత వీఆర్వో ద్వారా సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అలాగే పిన్నాపురంలో ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. గ్రామంలో గతంలో దరఖాస్తు చేసుకున్న పింఛన్లన్నీ మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్, ఈవోఆర్డీ రమణ, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల రూరల్:

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా ముందుకు సాగేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని ఊడుమాల్పురం, చాబోలు గ్రామంలో ఎంపీడీవో బృందం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇప్పటి వరకు రేషన్ కార్డులు, పింఛన్లు రానివారు ఉంటే తమకు దరఖాస్తులను ఇక్కడే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామోజీ ప్రభాకర్, సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ తిరుమలేశ్వర్లు, గ్రామ నాయకులు మనోహర్, కల్యాణ్‌కుమార్, లోకేష్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

జన్మభూమి -మాఊరు కార్యక్రమానికి ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో నోడల్ అధికారి నర్సిరెడ్డి ఎంపీడీవో సుబ్బమ్మ, కార్యదర్శిపై మండిపడ్డారు. బుధవారం సంతజూటూరు హైస్కూల్‌లో జన్మభూమి కార్యక్రమాన్ని పట్టాలు పరిచి ఉంచారు. కార్యక్రమ నిర్వహణకు వచ్చిన నోడల్ అధికారి సభాస్థలి వద్ద షామియానా, కుర్చీలు, టేబుళ్లు లాంటివి ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహించారు. ప్రభుత్వం జన్మభూమిని పండుగలా నిర్వహించమని ఆదేశిస్తే ఇంత అధ్వానంగా జిల్లాలో ఎక్కడా జరగటం లేదని మందలించారు. దీంతో స్పందించిన గ్రామ నాయకుడు ఎం.కృష్ణారెడ్డి వెంటనే షామియానా, కూర్చీలు, టేబుళ్లు తెప్పించటంతో సభ 11.30 గంటలకు ప్రారంభమైంది. వృద్ధులు, వికలాంగులు ఎక్కువ సమయం కూర్చోలేక నానా అవస్థలు పడ్డారు. ప్రజల నుంచి పింఛన్లకు, రేషన్ కార్డులు, భూ సమస్యలకు దరఖాస్తులు అందాయి. కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు అందజేశారు. చివర్లో అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులు పరిశీలించారు. గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గడివేములలో..

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ గ్రామాల అభివృద్ధి కోసమే జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గడివేముల మండల ప్రత్యేక అధికారి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ అంజద్‌ఆలీ తెలిపారు. బుధవారం మండలంలోని పెసరవాయి గ్రామంలో ఎంపీడీవో బృందం, కరిమద్దెల గ్రామంలో తహసీల్దార్ బృందం ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, ప్రభుత్వ పథకాలను లబ్ధిపొందిన వారి వివరాలను వెల్లడించారు. పెసరవాయి గ్రామంలో 66 మందికి కరిమద్దెల గ్రామంలో 32 కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఇళ్ల స్థలాల కోసం, గృహ నిర్మాణాల కోసం, పింఛన్ల కోసం వివిధ సమస్యలతో కరిమద్దెలలో 270, పెసరవాయి గ్రామంలో 70 మంది అర్జీలు ఇచ్చారని తెలిపారు. కేడీసీసీబీ డైరెక్టర్ వడ్డు ప్రతాపరెడ్డి, సర్పంచ్ వడ్డు నాగేశ్వరరెడ్డి, పెసరవాయి గ్రామంలోని గర్భిణులు 35 మందికి సీమంతాలు చేశారు. కరిమద్దెల గ్రామంలో ఏడుగురు గర్భిణులకు సీమంతాలను చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, కరిమద్దెల ఎంపీటీసీ ఈశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడులో..

జన్మభూమి -మాఊరులో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు మంచి కార్యక్రమం అని ఎంపీడీవో సుగుణశ్రీ అన్నారు. బుధవారం ఎంకృష్ణాపురం, సాంబవరం గ్రామాల్లో సర్పంచ్‌లు కోటేశ్వరరెడ్డి, సోమా సరస్వతిల అధ్యక్షతన జన్మభూమి -మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు గ్రామాలకు వస్తున్నారని సమస్యలు ఇక్కడే పరిష్కరిస్తారన్నారు. ప్రభుత్వం ప్రతి పేదవాడికి పక్కా ఇళ్లు, రేషన్‌కార్డు, జాబ్‌కార్డును అందిస్తోందన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో అబ్దుల్ కరీం, ఏవో సుధాకర్, ఏఈలు సుగాలన్న, భాస్కర్, అశోక్‌కుమార్, ఏపీఎం ఎల్లయ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుగుణశ్రీ పాల్గొన్నారు.




బండిఆత్మకూరు మండలం సంతజూటూరులో ఏర్పాట్లపై మందలిస్తున్న నోడల్ అధికారి నర్సిరెడ్డి, గోస్పాడు మండలం సాంబవరంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

కార్యకర్తను పరామర్శించిన గౌరు



పాణ్యం, జనవరి 3: సతీమణిని కోల్పోయిన కందికాయపల్లె వైసీపీ కార్యకర్త బాలస్వామిని బుధవారం ఆ పార్టీ జిల్లా కన్వీనర్ గౌరు వెంకటరెడ్డి బుధవారం పరామర్శించారు. గత నెల 30న మోటార్ సైకిల్ పైనుంచి కిందపడిన సుంకులమ్మను కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా మంగళవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా బాలస్వామి కుటుంబాన్ని గౌరు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, వెంకటసుబ్బయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్ విడుదల

నంద్యాల రూరల్, జనవరి 3: ఈనెల 10,11,12 వ తేదీల్లో ఆలూరులో జరిగే సీపీఎం కర్నూలు జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు మస్తాన్‌వలి, పట్టణ కార్యదర్శి గౌస్ కోరారు. ఎన్‌జీవో కాలనీలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10న బహిరంగ సభతో మహాసభలు ప్రారంభమవుతాయన్నారు. 11,12వ తేదీలలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గఫూర్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొంటారన్నారు. ప్రజలు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సీపీఎం నాయకులు సద్దాంఉసేన్, మద్దులు, లక్ష్మణ్, నరసింహ, బంగారయ్య పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

గ్రామ ప్రగతి సాధకులకు ఘన సన్మానం

గడివేముల, జనవరి 3: మండలంలో పెసరవాయి గ్రామ ప్రగతికి కష్టపడుతున్న ముగ్గురిని జన్మభూమి కార్యక్రమం సందర్భంగా వెండి పతకాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని చైతన్య పరిచి తక్కువ సమయంలో నాణ్యతతో కూడిన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించిన తాపీ మేస్త్రీలు రమేష్, రామకృష్ణలకు, గ్రామ ఆదర్శ రైతు గుండు శ్రీనివాసులుకు ఒక్కొక్కరికి రెండు తులాల వెండి పతకాలను ఆ గ్రామ సర్పంచ్ వడ్డు నాగేశ్వరరెడ్డి, మండల ప్రత్యేక అధికారి అంజాద్‌అలీ, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వడ్డు ప్రతాపరెడ్డిలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. గ్రామంలో మహిళలను చైతన్యవంతులుగా చేసి ఆర్థిక పురోగతి సాధించేందుకు కృషి చేస్తున్న మహిళా సంఘం నాయకులైన సుంకమ్మ, సుభద్రమ్మలను సన్మానించారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ వడ్డు నాగేశ్వరరెడ్డిని ప్రత్యేక అధికారి, మండల అధికారులు ఘనంగా సన్మానించారు.

పారిశ్రామికవేత్త ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి మృతి



గోస్పాడు, జనవరి 3: మండలంలోని దీబగుంట్ల గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విష్ణుప్రియ బిల్డర్, చైర్మన్ ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి(66) అనారోగ్యంతో బుధవారం బెంగుళూరులో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజకీయ నేపథ్యం ఉన్న ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి గతంలో నంద్యాల అసెంబ్లీకి పోటీ చేసిన ఎన్‌హెచ్ భాస్కర్‌రెడ్డికి చిన్నాన్న. రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఉపాధ్యక్షుడు పీపీ నాగిరెడ్డికి వియ్యంకుడు. బెంగుళూరులో మృతి చెందిన ఎన్‌హెచ్ చిన్న శివారెడ్డి మృతదేహాన్ని స్వగ్రామం దీబగుంట్లకు తీసుకొని వచ్చి గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

గడివేముల, జనవరి 3: గడివేముల మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన పుల్లమ్మకు బుధవారం చంద్రన్న బీమా పథకం కింద రూ.1.95 లక్షల చెక్కును తెలుగుదేశం పార్టీ మండల సెక్రటరీ పంట రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. అక్టోబర్ 3వ తేదీన మేకల ఓబులేసు అనారోగ్యంతో మరణించాడు. మృతుడు చంద్రన్న బీమా చేయడంతో నామిని అయిన మృతుడి సోదరి అయిన పుల్లమ్మకు రూ.1.95 లక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిశేషిరెడ్డి, దిలీప్‌కుమార్ రెడ్డి, నాగశేషులు, కేబీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ

పత్తికొండ - దేవనకొండ - మద్దికెర - తుగ్గలి

పక్కా గృహాల పరిశీలన

మద్దికెర, జనవరి 3: 2014లో ఇళ్లు మంజూరు కాని లబ్ధిదారులందరికీ పక్కాగృహాలు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ శివరామకృష్ణారెడ్డి తెలిపారు. పెరవలి, ఎం.అగ్రహారం, మద్దికెర గ్రామాల్లో పక్కాగృహాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఇంటి నిర్మాణానికి పంచాయతీ అనుమతి పొందిన వారందరికీ పక్కాగృహాలు ఇస్తాన్నారు. లబ్ధిదారులు ఇంటి ఫొటో, పాస్ ఫొటో కార్యదర్శి, వీఆర్వో సంతకాలతో కూడిన అర్జీని హౌసింగ్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.

'సరుకులు సక్రమంగా అందించాలి'

దేవనకొండ, జనవరి 3: చౌకదుకాణ డీలర్లు రేషన్ సరుకులను కార్డుదారులకు సక్రమంగా అందించాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కమిటీ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ సూచించారు. బుధవారం స్థానిక 18వ చౌకదుకాణంలో నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, పత్తికొండ, ఆదోని సీడీటీలు యల్లప్ప, రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ వీరేష్, ఎంపీటీసీలు ఆకుల వీరేష్, రామారావునాయుడు, టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, డీలర్ల సంఘం నాయకులు లక్ష్మన్న, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని మరిచిన సీఎం

▸▸ సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

దేవనకొండ, జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధిని విస్మరించారని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. అయ్యప్పస్వామి ఆలయ ఆవరణంలో బుధవారం సీపీఎం జనరల్‌బాడీ సమావేశం మండల కార్యదర్శి ఎస్ఎం కాశీం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సీపీఎం కార్యకర్తలు, హమాలీ, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు బస్టాండ్ నుంచి ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల డబ్బులతో విలాసవంతమైన జీవితం గడుపుతూ విదేశీ పర్యటనతో సీఎం వృథా ఖర్చులు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా, డివిజన్ నాయకులు రాధాకృష్ణ, వీరశేఖర్, దస్తగిరి, మండల నాయకులు శ్రీరాములు, రాఘవరెడ్డి, నూర్‌బాషా, పరమేష్ పాల్గొన్నారు.

ఘనంగా దేవర

▸▸ పాల్గొన్న ప్రముఖులు

తుగ్గలి, జనవరి 3: మండలంలోని రాంపురం, జొన్నగిరిలో బుధవారం దేవర ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే పెద్దమ్మ, సుంకులమ్మ, నెల్లూరమ్మ, అంకాలమ్మ దేవతలకు బానకుండలతో ఊరేగింపు వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. .

ఉత్సవాల్లో నాయకులు

దేవరరలో భాగంగా జొన్నగిరిలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈశ్యాంబాబు, మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, లక్కసాగరం లక్ష్మీరెడ్డి, మాజీ ఎంపీ అనంతవెంకటరామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, జడ్పీటీసీ వరలక్ష్మి, వైసీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి బీవై రామయ్య, వైసీపీ పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీదేవిలతో పాటు పలువురు నాయకులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

మద్దికెరలో..

గ్రామీణ ప్రాంతాల్లో శాంతికోసమే దేవర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కేఈ. శ్యాంబాబు, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకులపాడు శ్రీదేవి, కేడీసీసీ బ్యాంక్ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, రాష్ట్ర సీపీఐ నాయకులు రామచంద్రయ్య, భీమలింగప్ప అన్నారు. ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో సుంకులమ్మవ్వ దేవర ఘనంగా జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, టీడీపీ నాయకులు పెద్దవీరన్న, లక్ష్మినారాయణ, నరసింహులుగౌడ్, వైసీపీ మండల కన్వీనర్ మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

▸▸ జన్మభూమిలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

▸▸ ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ


చక్కరాళ్ళ గ్రామంలో జన్మభూమిలో పాల్గొన్న అధికారులు


రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ వరలక్ష్మి

పత్తికొండటౌన్, జనవరి 3: పేద బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నోడల్ అధికారి సుభాషన్‌రావు, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్ రమణారావు, జడ్పీటీసీ సుకన్య, ఎంపీపీ రాజేశ్వరి అన్నారు. మండలంలోని చక్కరాళ్ళ గ్రామంలో బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం గ్రామ సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను అధికారులు ప్రజలకు వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. అనంతరం గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని మండల నోడల్ అధికారి పార్వతిదేవి అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కుంకనూరు, పొట్లపాడు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు రోజా, నీలావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. గతంలో రేషన్‌కార్డులు, ఫించన్లు, ఎన్టీఆర్ గృహాలను అర్హులందరికీ మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ బాలగణేష్, ఈవోపీఆర్డీ ఆగస్టీన్, ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్‌ఆలీఖాన్, ఏపీవో కృష్ణమోహన్, ఏపీఎం వందన, పీఆర్, ఆరడబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

పేదలందరికీ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు పనిచేయాలని జడ్పీటీసీ వరలక్ష్మి కోరారు. మండలంలోని ముక్కెళ్ళ, మారెళ్ళ గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులను, పించన్లను అందజేశారు. అనంతరం రేషన్, పింఛన్, గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ముక్కెళ్ళకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి చిన్నయ్య, ఆర్ఐ మధుభూషణ్‌రావు, సర్పంచులు జయరంగయ్య, వెంకటేష్, ఎంఈవో రామవెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయికి ఘన నివాళి

పత్తికొండటౌన్, జనవరి 3: సావిత్రీబాయి జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అభ్యుదయ జూనియర్ కళాశాలలో బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ హాజరై మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. శాంతిటాలెంట్ హైస్కూల్ ఆవరణలో హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా కనీసవేతన బోర్డుడైరెక్టర్ అశోక్‌కుమార్ హాజరయ్యారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు. స్థానిక పెంకులబడి పాఠశాలలో లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి వేడుకలను నిర్వహించారు.

మద్దికెరలో..

మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే అని విద్యాకమిటీ చైర్మన్లు శ్రీకాంత్ లాల్, చంద్రహరి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మద్దికెర గ్రామంలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాల, ఎంపీపీ స్పెషల్‌స్కూల్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

మండలంలోని తెర్నేకల్లు గ్రామంలోని జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. పాఠశాలలోని సీనియర్ ఉపాధ్యాయురాలు ఏలిజబెత్‌రాణిని సహచర ఉపాధ్యాయ బృందం పూలమాల, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప మాట్లాడుతూ అందరూ మహిళలను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


తెర్నేకల్లులో ఉపాధ్యాయురాలికి సన్మానం


పత్తికొండలో సావిత్రిబాయికి నివాళి


మద్దికెరలో..

'వైసీపీతోనే పేదలకు న్యాయం'

ఆళ్లగడ్డ, జనవరి 3: వైసీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని వైసీపీ ఆళ్లగడ్డ యువనాయకుడు గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని ఆర్.జంబులదిన్నె గ్రామానికి చెందిన 70 మంది టీడీపీ కార్యకర్తలు గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆయన మాట్లాడుతూ జగన్ చేస్తున్న పాదయాత్రకు మంచి ఆదరణ వస్తోందన్నారు. నవరత్నాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు రాఘవేంద్రారెడ్డి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైసీపీలోకి చేరిన నాయకులతో గంగుల బిజేంద్రారెడ్డి

పత్తికొండ

పక్కా గృహాల పరిశీలన

మద్దికెర, జనవరి 3: 2014లో ఇళ్లు మంజూరు కాని లబ్ధిదారులందరికీ పక్కాగృహాలు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ శివరామకృష్ణారెడ్డి తెలిపారు. పెరవలి, ఎం.అగ్రహారం, మద్దికెర గ్రామాల్లో పక్కాగృహాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఇంటి నిర్మాణానికి పంచాయతీ అనుమతి పొందిన వారందరికీ పక్కాగృహాలు ఇస్తానన్నారు. లబ్ధిదారులు ఇంటి ఫొటో, పాస్ ఫొటో కార్యదర్శి, వీఆర్‌వో సంతకాలతో కూడిన అర్జీని హౌసింగ్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జన్మభూమిలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ



చక్కరాళ్ళ గ్రామంలో జన్మభూమిలో పాల్గొన్న అధికారులు



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ వరలక్ష్మి

పత్తికొండటౌన్, జనవరి 3: పేద బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నోడల్ అధికారి సుభాషన్‌రావు, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్ రమణారావు, జడ్పీటీసీ సుకన్య, ఎంపీపీ రాజేశ్వరి అన్నారు. మండలంలోని చక్కరాళ్ళ గ్రామంలో బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం గ్రామ సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను అధికారులు ప్రజలకు వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. అనంతరం గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని మండల నోడల్ అధికారి పార్వతిదేవి అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కుంకనూరు, పొట్లపాడు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు రోజా, నీలావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. గతంలో రేషన్‌కార్డులు, ఫింఛన్లు, ఎన్టీఆర్ గృహాలను అర్హులందరికీ మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ బాలగణేష్, ఈవోపీఆర్డీ ఆగస్టీన్, ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్‌ఆలీఖాన్, ఏపీవో కృష్ణమోహన్, ఏపీఎం వందన, పీఆర్, ఆరడబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

పేదలందరికీ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు పనిచేయాలని జడ్పీటీసీ వరలక్ష్మి కోరారు. మండలంలోని ముక్కెళ్ళ, మారెళ్ళ గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులను, పింఛన్లను అందజేశారు. అనంతరం రేషన్, పింఛన్, గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ముక్కెళ్ళకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి చిన్నయ్య, ఆర్ఐ మధుభూషణ్‌రావు, సర్పంచులు జయరంగయ్య, వెంకటేష్, ఎంఈవో రామవెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'సరుకులు సక్రమంగా అందించాలి'

దేవనకొండ, జనవరి 3: చౌకదుకాణ డీలర్లు రేషన్ సరుకులను కార్డుదారులకు సక్రమంగా అందించాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కమిటీ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ సూచించారు. బుధవారం స్థానిక 18వ చౌకదుకాణంలో నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, పత్తికొండ, ఆదోని సీడీటీలు యల్లప్ప, రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ వీరేష్, ఎంపీటీసీలు ఆకుల వీరేష్, రామారావునాయుడు, టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, డీలర్ల సంఘం నాయకులు లక్ష్మన్న, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని మరిచిన సీఎం

- సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

దేవనకొండ, జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధిని విస్మరించారని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. అయ్యప్పస్వామి ఆలయ ఆవరణంలో బుధవారం సీపీఎం జనరల్‌బాడీ సమావేశం మండల కార్యదర్శి ఎస్ఎం కాశీం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సీపీఎం కార్యకర్తలు, హమాలీ, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు బస్టాండ్ నుంచి ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల డబ్బులతో విలాసవంతమైన జీవితం గడుపుతూ విదేశీ పర్యటనతో సీఎం వృథా ఖర్చులు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా, డివిజన్ నాయకులు రాధాకృష్ణ, వీరశేఖర్, దస్తగిరి, మండల నాయకులు శ్రీరాములు, రాఘవరెడ్డి, నూర్‌బాషా, పరమేష్ పాల్గొన్నారు.

సావిత్రీబాయికి ఘన నివాళి

పత్తికొండటౌన్, జనవరి 3: సావిత్రీబాయి జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అభ్యుదయ జూనియర్ కళాశాలలో బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ హాజరై మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. శాంతిటాలెంట్ హైస్కూల్ ఆవరణలో హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా కనీసవేతన బోర్డుడైరెక్టర్ అశోక్ కుమార్ హాజరయ్యారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు. స్థానిక పెంకుల బడి పాఠశాలలో లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి వేడుకలను నిర్వహించారు.



తెర్నేకల్లులో ఉపాధ్యాయురాలికి సన్మానం



పత్తికొండలో సావిత్రీబాయికి నివాళి

మద్దికెరలో..

మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే అని విద్యాకమిటీ ఛైర్మన్లు శ్రీకాంత్ లాల్, చంద్రహరి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మద్దికెర గ్రామంలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాల, ఎంపీపీ స్పెషల్‌స్కూల్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

మండలంలోని తెర్నేకల్లు గ్రామంలోని జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. పాఠశాలలోని సీనియర్ ఉపాధ్యాయురాలు ఏలిజబెత్‌రాణిని సహచర ఉపాధ్యాయ బృందం పూలమాల, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప మాట్లాడుతూ అందరూ మహిళలను గౌరవించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మద్దికెరలో..

ఘనంగా దేవర

- పాల్గొన్న ప్రముఖులు

తుగ్గలి, జనవరి 3: మండలంలోని రాంపురం, జొన్నగిరిలో బుధవారం దేవర ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే పెద్దమ్మ, సుంకులమ్మ, నెల్లూరమ్మ, అంకాలమ్మ దేవతలకు బానకుండలతో ఊరేగింపు వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. .

ఉత్సవాల్లో నాయకులు

దేవరరలో భాగంగా జొన్నగిరిలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈశ్యాంబాబు, మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, లక్కసాగరం లక్ష్మీరెడ్డి, మాజీ ఎంపీ అనంతవెంకటరామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, జడ్పీటీసీ వరలక్ష్మి, వైసీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి బీవై రామయ్య, వైసీపీ పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీదేవిలతో పాటు పలువురు నాయకులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

మద్దికెరలో..

గ్రామీణ ప్రాంతాల్లో శాంతికోసమే దేవర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కేఈ. శ్యాంబాబు, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకులపాడు శ్రీదేవి, కేడీసీసీ బ్యాంక్ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, రాష్ట్ర సీపీఐ నాయకులు రామచంద్రయ్య, భీమలింగప్ప అన్నారు. ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో సుంకులమ్మవ్వ దేవర ఘనంగా జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, టీడీపీ నాయకులు పెద్దవీరన్న, లక్ష్మినారాయణ, నరసింహులుగౌడ్, వైసీపీ మండల కన్వీనర్ మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ఆళ్లగడ్డ, జనవరి 3: రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామ దళితులను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య కోరారు. బుధవారం ఆయన నక్కలదిన్నె గ్రామ దళితులను కలిసి గ్రామ బహిష్కరణకు కారణాలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. గ్రామంలోని దళితులతో వెట్టి చాకిరి చేయించుకోవటమే కాకుండా, బలవంతంగా బహిష్కరణకు గురి చేసి మంచి నీరు, కరెంట్ సరఫరా, నిత్యావసర వస్తువులు నిలిపివేసేందుకు ఆంక్షలు విధించటం నేరమన్నారు. బహిష్కరణకు గురి చేసిన వారిని శిక్షించాలని జిల్లా కలెక్టర్‌ను, ఎస్పీని కోరామన్నారు.

బహిష్కరణ విచారకరం

రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామ దళితుల బహిష్కరణ విచారకరమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి గురుదాస్, నంద్యాల సీపీఐ నాయకుడు బాబా ఫక్రుద్దీన్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర అన్నారు. పట్టణంలో బుధవారం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తులసీరామ్, చెన్నయ్య, గోకారి తదితరులు పాల్గొన్నారు.

'వైసీపీతోనే పేదలకు న్యాయం'



వైసీపీలోకి చేరిన నాయకులతో గంగుల బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ, జనవరి 3: వైసీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని వైసీపీ ఆళ్లగడ్డ యువనాయకుడు గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని ఆర్.జంబులదిన్నె గ్రామానికి చెందిన 70 మంది టీడీపీ కార్యకర్తలు గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆయన మాట్లాడుతూ జగన్ చేస్తున్న పాదయాత్రకు మంచి ఆదరణ వస్తోందన్నారు. నవరత్నాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు రాఘవేంద్రారెడ్డి, భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు • నందవరం • గోనెగండ్ల



మాట్లాడుతున్న రామాంజనేయులు

'ఎల్లెల్సీ ద్వారా సాగునీరు విడుదల చేయాలి'

గోనెగండ్ల: ఎల్లెల్సీ ద్వారా సాగునీరు విడుదలయ్యేలా అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు డిమాండ్ చేశారు. బుధవారం గోనెగండ్లలోని ఎస్సీ కాలనీ సీపీఐ జెండాను ఆవిష్కరించారు. మునెప్ప, భాగ్యలక్ష్మి, జంగం శంకరయ్య, పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో క్రీడా సందడి

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: నీలకంఠేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని ఎమ్మిగనూరులో క్రీడా సందడి నెలకొంది. జాతర సందర్భంగా ఏటా క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున నిర్వాహకులు క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే బీవీ స్మారక అంతర్‌రాష్ట్ర క్రికెట్ పోటీలు గురువారంతో ముగియనున్నాయి. అలాగే ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీవీ స్మారక అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలు శుక్రవారం జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభం కానున్నాయి. పోటీలకు స్పాన్సర్‌గా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు.

జగన్ కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరు

- అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు
- జన్మభూమిలో ఎమ్మెల్యే బీవీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ



రుణమాఫీ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

నందవరం ఎమ్మిగనూరు రూరల్, జనవరి 3: జగన్ కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరని.. అభివృద్ధికి మారుపేరు సీఎం చంద్రబాబు అని ఎమ్మిగ నూరు ఎమ్మెల్యే బీ.వీ. అన్నారు. బుధవారం జన్మభూమి- మా ఊరు మిట్టసోమాపురం, కనకవీడు గ్రామాల్లో జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ముందు ఏ గ్రామాల్లోను అభివృద్ధి జరగలేదని.. టీడీపీ గెలిచిన తరు వాత మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేశామన్నారు. గర్భిణుల కోసం తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవలు, చంద్రన్న సంచార వైద్యశాల, చంద్రన్న బీమా, చంద్రన్న నిత్యావసర కిట్లు అందిచామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, పట్టాదార్ పాసుపుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. పీఆర్ డీఈ ప్రసాద్, వైఎస్ ఎంపీపీ రఘు మూర్తిస్వామి, దేశాయి మాధవరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాముడు, జబ్బార్, రామకృష్ణారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రసాద్, డాక్టర్ నిర్మల, తహసీల్దార్ ఈరన్న పాల్గొన్నారు.

టీఎస్ కూలూరు, తిమ్మాపురంలో..

సంక్షేమ పథకాలను లబ్ధిదారులందరికీ అందజేయాలని ఎంపీపీ, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ వాల్మీకి శంకరయ్య పేర్కొన్నారు. బుధవారం టిఎస్. కూలూరు, తిమ్మాపురం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. కన్వీనర్ రామలింగారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రమణ మూర్తి, ఏపీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

గోనెగండ్ల మండలంలో..

జన్మభూమితో సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ బాలగణేష్, ఎంపీడీవో నాగరాజు అన్నారు. ఐరన్‌బండ, అగ్రహారంలో బుధవారం జన్మభూమి నిర్వహించారు. పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య, ఏపీవో మల్లికార్జున, ఏపీఎం శివయ్య, ఏవో సరిత పాల్గొన్నారు.

కోసిగి ఎక్సైజ్ సీఐగా నాగ సునీత

కోసిగి రూరల్, జనవరి 3: కోసిగిలోని ఎక్సైజ్ శాఖ సీఐగా నాగ సునీత బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దహరివాణం నుంచి ఇక్కడికి వచ్చానని అన్నారు. బెల్టుషాపులు కర్ణాటక మద్యం సరఫరా చేసినా చర్యలు తీసుకుంటానన్నారు.


బాధ్యతలు స్వీరిస్తున్న సునీత

మరుగు దొడ్లు సరే..

తాగునీటి సంగతేంటి..!

- నీటి ట్యాంకుల శుభ్రతపై నిర్లక్ష్యం
- కలుషిత నీటితో రోగాల బారిన పడుతున్న గ్రామాల ప్రజలు

గ్రామల్లోని తాగునీటి ట్యాంకులను, గుమ్మీలను శుభ్రం చేయకపోవడంతో పాచిపట్టాయి. అలాగే తాగునీరు సరఫరా చేస్తుండడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. పారిశధ్య నిర్వహణ సైతం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మిగనూరు రూర ల్, జనవరి 3: వ్యక్తిత మరుగుదొడ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించటంలో లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు మండంలోని గ్రామాల్లో అధికారులు, సర్పంచ్‌లు తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తోంది. నక్కలమిట్ట, వెంకటగిరి, పెలదిన్నె, గార్లదిన్నె గ్రామాల్లో ట్యాంకులను శుభ్రం చేయక పోవడంతో కలుషి తనీరే శరణ్యమవుతోంది.

మజరా గ్రామంపై నిర్లక్ష్యం..

నక్కలమిట్ట మజరా గ్రామం కావడంతో సిబ్బంది, అధికారులు తొంగి చూడడం లేదని ప్రజలు అంటున్నారు. నీటి గుమ్మీ మొత్తం పాచి పట్టి చూడడానికే అసహ్యంగా ఉంది. దీంతో ఇక దీని ద్వారా సరఫరా చేసే తాగునీరు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. గ్రామంలో పారిశుధ్య పనులు సైతం చేపట్టక పోవడంతో అపరిశుభ్రత నెలకొంది.


శుభ్రం చేయని నీటి గుమ్మీ


కలుషిత తాగునీరు

రోగాలబారిన ప్రజలు

క్లోరినేషన్ చేయక, ట్యాంకులను శుభ్రం చేయక పోవడంతో కలుషిత నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నెలకు రెండు సార్లు ట్యాంకులు, గుమ్మీలను శుభ్రం చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాఉ ఇచ్చి, నిధులు కూడా కేటాయించింది.

పట్టించుకోని సర్పంచ్‌లు

నెలలో రెండుసార్లు ట్యాంకులను, గుమ్మీలను శుభ్రం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేస్తున్నా సర్పంచ్‌లు పట్టించుకోవడంలేదని సమాచారం. అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లపై శ్రద్ధ పెట్టి తాగునీరు సరఫరాపై నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలున్నాయి. స్పందించాలని కోరుతున్నారు.

శుభ్రం చేయిస్తాం



గుమ్మీలను శుభ్రం చేయాలని సర్పం చ్‌లను ఆదేశించాం. నెలలో తప్పకుండా రెండుసార్లు శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలి.

- వెంకటరమణ, ఈవోఆర్డీ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: బీటీ నాయుడు


మాట్లాడుతున్న బీటీ నాయుడు

కోసిగి రూరల్/ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జుమ్మాలదిన్నె, కామన్‌దొడ్డి గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సర్పంచ్ ఈడిగ నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తామన్నారు. సమస్య పరిష్కారానికి ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. కొత్తగా మంజూ రైన రేషన్‌కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం కార్డుదారులకు సంక్రాంతి కిట్లను అందజేశారు. మండల నోడల్ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ రజినీకాంత్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ సాయ సరస్వతి, వైస్ చైర్మన్ వైపీఎం కొండయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవా రం పట్టణంలోని 6,7,13,14,15,16వ వార్డుల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుల్లో నిర్వహించిన సభల్లో వారు మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: మండలంలోని కోటేకల్లు మలుపు వద్ద మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మృతులకు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం మృతదేహాలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. మంగళవారం కోటేకల్లు గ్రామంలో బోయ బండ్రు అంజినమ్మకు కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించగా బుధవారం కోటేకల్లుకు చెందిన హరిజన కర్రెమ్మ, బనవాసి ఫారంకు చెందిన ఖాదర్‌బాష, ఎమ్మిగనూరుకు చెందిన ఆటో డ్రైవర్ భీమలింగారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతదేహాలను కనులారా చూసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి


ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: సావిత్రీబాయి పూలే స్త్రీ విద్యకోసం, వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత మహిళ అని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి నరసింహ అన్నారు. బుధవారం స్థానిక సోమప్ప సర్కిల్‌లో జయంతి నిర్వహించారు. అంతకు ముందు స్థానిక బాలికల కళాశాల నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్, ఉపాధ్యక్షుడు శేఖర్, మహిళ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, మద్దిలేటి, చంటి, పాల్గొన్నారు. స్థానిక వైష్ణవి జూనియర్ కళాశాలలో బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వ హించారు. లింగప్ప, బతకన్న, దేవదానం, మద్దిలేటి పాల్గొన్నారు.

నందవరంలో

నందవరం, టి. సోమలగూడూరు గ్రామాల్లో సావిత్రీబాయి పూలే 187వ జయంతి జరుపుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జిల్లా కన్వీనర్ ఫక్రుద్దీన్ బాషా, జాగృతి యూత్ అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ భారత సంఘసంస్కర్త, రచయిత, బడుగుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. 1984లో మొదటి సారి బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. సోమలగూడూరు సర్పంచ్ పెద్దరాముడు, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ టి. సుందరం, నందవరం రఫిక్, వలి, ప్రసాద్, నజీర్, లోకేష్, మల్లేష్, సత్యన్నలు పాల్గొన్నారు.

గోనెగండ్లలో..

మండలంలోని పెద్దమర్రివీడు గ్రామం ఎంపీయూపీ పాఠశాలలో సావిత్రీ బాయి పూలే 187వ జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర ఆచారి భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అని అన్నారు.

టౌన్ బ్యాంకులో 6,060 మంది ఓటర్లు

- 20వ తేదీన ఎన్నికలు
- బ్యాంకు ఎన్నికల అధికారి నాగరాజు

ఎమ్మిగనూ, జనవరి 3: ఎమ్మిగనూరు కో- ఆపరేటివ్ టౌన్ ట్యాంకులో 6,060 ఓట్లు ఉన్నాయని డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి, బ్యాంకు ఎన్నికల అధికారి యం. నాగరాజు తెలిపారు. బుధవారం విలేఖరుల సమావేశంలో ఎన్నికల నోటీసును, ఓటర్ల తుది జాబితా విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు తొమ్మిది స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని, రహస్య బ్యాలెట్ ఉంటుందన్నారు. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందన్నారు. నామినేషన్ల పరిశీలన 12వ తేదీ, ఉపసంహరణ 13వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. నామినేషన్లు తొమ్మిది స్థానాలకు మించి వస్తే ఎన్నికలు జరుపుతామని, అంతలోపు వస్తే ఏకగ్రీవం చేస్తామని అన్నారు. ఎన్నికలు ఈనెల 20న బ్యాంకు సమీపంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తామని అన్నారు. నామినేషన్లు వేసేవారు నామినేషన్ ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా కావాల్సిన వారు బ్యాంకులో రూ.వెయ్యి చెల్లించి జాబి తాను పొందవచ్చునన్నారు. ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు. బ్యాంకు సీఈవో వాసుదేవరావు, అధికారులు పాల్గొన్నారు.

ఆటోలు స్వాధీనం

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: పట్టణ పరిధిలో బుధవారం సీఐ ప్రసాద్ ఆద్వర్యంలో పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళుతున్న 60కి పైగా ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. సీఐ ప్రసాద్ మాట్లాడుతూ సామర్థ్యానికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ, ఎస్ఐలు హరి ప్రసాద్, వేణుగోపాల్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

పరిమితికి మించితే కేసులు


డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ

మంత్రాలయం, జనవరి 3: వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ రాము, ఎస్ఐలు శ్రీనివాసనాయక్, రాజారెడ్డి హెచ్చరించారు. బుధవారం మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఆటో, వాహనచోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆటోల్లో డ్రైవర్ పక్క సీటును తొలగించాలని, తాగి నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు.

మినుముపంట పరిశీలన

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 3: బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం గోనెగండ్లలో మినుము పంటను పరిశీలించారు. శాస్త్రవేత్త జయలక్ష్మి మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు టీబీజీ-104రకం మినుములను అందజేశామన్నారు. సాగు చేసిన రైతులకు పంటలో తీసుకోవాల్సిన మెలకువలు, పిచికారీ మందులను వాడే విధానాన్ని వివరించామని తెలిపారు. విస్తరణ అధికారి కె. రాఘవేంద్ర పాల్గొన్నారు.

'వర్మీకంపోస్టు యార్డును అడ్డుకుంటాం'


పనులను అడ్డుకుంటున్న కాలనీ వాసులు

కోసిగి రూరల్, జనవరి 3: కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆవరణలో నిర్మిస్తున్న వర్మీ కంపోస్టు యార్డును అడ్డుకుంటామని కాలనీ వాసులు, విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. బుధవారం మాట్లాడుతూ యార్డును పాఠశాల ఆవరణలో నిర్మించరాదని, ఇక్కడ అంగన్‌వాడీ భవనం, స్కూల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బాలికల ఉన్నత పాఠశాల గృహాలు ఉన్నా యన్నారు. యార్డును మరో ప్రాంతంలో నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రకాష్, రాజు, లోకరెడ్డి, రాంబాబు, కాలప్ప పాల్గొన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: కోటేకల్లు మలుపు వద్ద మంగళవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదస్థలాన్ని ఎస్పీ గోపినాథ్‌జెట్టి బుధవారం రాత్రి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్, సీఐ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదోని టౌన్

జన్మభూమి-మా ఊరుపై విద్యార్థుల ర్యాలీ

ఆలూరు, జనవరి 3: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై బుధవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పట్టణ వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 8 అంశాలపై ప్రచారం నిర్వహిస్తామన్నారు. హెచ్‌వోడీ సత్యనారాయణ, అధ్యాపకులు మద్దయ్య, విజయలక్ష్మి, పార్వతి, ఏవో సోమశేఖర్ పాల్గొన్నారు.



సంక్షిప్తం

'ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలి'



డిపో ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: రద్దైన ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ అన్నారు. బుధవారం రీజినల్ కమిటీ పిలుపు మేరకు డిపో ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె, ఎమ్మిగనూరు బస్సు సర్వీసులలో లాభాల బాటన నడుస్తున్న యాజమాన్యం నిర్లక్ష్యధోరణితో రద్దు చేశారన్నారు. సహాయ కార్యదర్శి ఉలిగప్ప, రాముడు, రంగస్వామి, సుధాకర్, కేఎస్ రెడ్డి, బీవీ రాముడు పాల్గొన్నారు.

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్పస్వాములు

ఆస్పరి(ఆదోని), జనవరి 3: మండలంలోని తంగరడోన గ్రామంలో అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. గురుస్వామి గోవిందుస్వామి ఆధ్వర్యంలో మాలాధారణ స్వాములు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు.

'విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల కన్వీనర్ ఉచ్చారెడ్డి, ప్రధాన కార్యదర్శి బీమేష్‌చౌదరి, చైర్మన్ వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ విద్యుత్ సంస్థలోకి విలీనం చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు మహానందరెడ్డి, కాంట్రాక్ట్ కార్మికులు ప్రవీణ్, ఆంజనేయ, కృష్ణ, మద్దిలేటి, దత్తాత్రేయ, రసూల్, మహమ్మద్, ఫిరోజ్ పాల్గొన్నారు.

'అంబులెన్స్ పేరుతో దోపిడీ'

ఆదోని టౌన్, జనవరి 3: ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు అంబులెన్స్ ఏర్పాటు చేసే విషయంలో అక్కడి సెక్యూరిటీ సిబ్బంది రోగుల బంధువుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆమ్‌ఆద్మీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నూర్‌అహమ్మద్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆరోగ్యం విషమంగా ఉన్న రోగులను కర్నూలు కేంద్రానికి తరలించడానికి అంబులెన్స్ బాడుగ విషయంలో అధిక మొత్తం వసూలు చేయడంతో పేద, మధ్య తరగతికి చెందిన రోగులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. అధికారులు వెంటనే ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

'ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి'



రేషన్ కార్డులను అందజేస్తున్న వీరభద్రగౌడ్

డివిజన్‌లోని పలు గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన పథకాల గురించి వివరించారు.

ఆదోని(అగ్రికల్చర్)లో.. జన్మభూమితోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. మండలంలోని చిన్నపెండేకల్లు గ్రామంలో ఎంపీడీవో రామాంజనేయులు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి కానుక, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఏఈ రామచంద్ర, ఏవో పాపిరెడ్డి, వీఆర్వో బాబు పాల్గొన్నారు.

ఆలూరు రూరల్‌లో.. మండలంలోని అరికెర గ్రామంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ హాజరై మాట్లాడారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు వారు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రాజశేఖర్, జడ్పీటీసీ రాంభీనాయుడు, ఎంపీడీవో విజయభాస్కర్, సీడీపీవో కోటేశ్వరి, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఈవోఆర్డీ మంజుల, ఏపీవో చక్రవర్తి, సర్పంచ్ వెంకటేష్‌నాయక్, వెలుగు ఏపీవో అశోక్, టీడీపీ నాయకులు కురువ జయరామ్, నారాయణరెడ్డి, బొగ్గుల రాముడు, వెంకటేష్, నర్సప్ప, నారాయణ పాల్గొన్నారు.

చిప్పగిరిలో.. మండలంలోని నగరడోన గ్రామంలో సర్పంచ్ నాగేంద్ర అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎంపీపీ పాముల పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేశులు, సొసైటీ అధ్యక్షుడు నిరంజన్‌ప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ భీమలింగప్ప పాల్గొని మాట్లాడారు. గ్రామంలో నెల రోజుల నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు ఎవరూ ఇటు వైపు రావడంలేదని జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, మండల స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, ఎంపీడీవో అల్లాబకాష్, తహసీల్దార్ వలీబాషా, పీఆర్ ఏఈ అన్వర్‌హుసేన్, ఈవోఆర్డీ భాస్కర్‌రావు, ఎంపీటీసీ నర్సిహులు, టీడీపీ నాయకులు సన్నప్ప, రంగన్న, ఆర్ తిమ్మప్ప, విశ్వన, శీన, ఎంఈవో నారాయణస్వామి, వీఆర్వో రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆస్పరి(ఆదోని)లో.. సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి చెంగల్‌రాయుడు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సలీమ్‌బాషా కోరారు. బుధవారం మండలంలోని నగరూరు, చిగిలి గ్రామాలలో సర్పంచ్‌లు రామకృష్ణప్ప, పద్మావతి అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వైద్యాధికారి రఘురామిరెడ్డి, ఎంఈవో లక్ష్మణరావు, ఈవోఆర్డీ వీరరాజు, ఏవో మునెమ్మ, ఎంపీటీసీలు చిన్న ఎల్లప్ప, ఎర్రిస్వామి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పుష్పావతి పాల్గొన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో.. మండలంలోని ఎండీహళ్లి, పద్దగోనేహాల్ గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి మాట్లాడారు. సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఏఈలు బాలచంద్ర, నాగరాజు, మాణిక్యరావు, ఆదినారాయణ, ఏపీఎం అంజినయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర



నగరడోనలో మాట్లాడుతూ మీనాక్షినాయుడు

పేద కుటుంబాలు ఆర్థికంగా బలపడాలి

» ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు



చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న కేఈ ప్రభాకర్, మీనాక్షినాయుడు

ఆదోని, జనవరి 3: నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలపడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. బుధవారం పట్టణంలోని బావాజీ పేట 2వ వార్డులో కౌన్సిలర్ తిమ్మప్ప అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ పేదల కోసం సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చంద్రన్న బీమా నిరుపేదలకు వరంలాటిందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశామన్నారు. నూతనంగా 1,433 మందికి కొత్త పింఛన్లు వచ్చాయని, వారికి ఉగాది నుంచి పింఛన్లు అందజేస్తామన్నారు. పట్టణ ఎన్‌క్రోజ్‌మెంట్‌కు రూ.50 కోట్లు అవసరమవుతున్నట్లు సీఎంకు ప్రతిపాదనలు పంపామన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ చంద్రన్న సంక్రాంతి కానుకలను సక్రమంగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, నోడల్ అధికారి నారాయణరెడ్డి, కమిషనర్ రామలింగేశ్వర్, ఈఈ విశ్వనాథ్, సీడీపీవో సపురన్నీసాబేగం, టీడీపీ మండల అధ్యక్షుడు దేవేంద్రప్ప, తెలుగుయువత నాయకులు బత్తిన కుబేర్‌నాథ్, సంజీవ్, రంగస్వామి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'పత్తి కొనుగోళ్లకు అనుమతి ఇవ్వండి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: వ్యాపారులతోపాటు తాము కూడా టెండర్లలో పాల్గొంటామని పత్తి కొనుగోళ్లకు అనుమతి ఇవ్వాలని సీసీఐ మేనేజర్ తిరుమలరావు కోరారు. బుధవారం యార్డు కార్యదర్శి లావణ్యను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కాటన్ కార్పొరేషన్ టెండర్ల ద్వారా కొనుగోళ్లకు అనుమతి ఇచ్చిందన్నారు. ప్రైవేటు వ్యాపారులతో పాటు ప్రస్తుతం ధరలతో పోటీపడి కొనుగోలు చేయాలని సూచించిందని తెలిపారు. అనంతరం యార్డు కార్యదర్శి లావణ్య మాట్లాడుతూ ఈవిషయాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.



యార్డు కార్యదర్శితో చర్చిస్తున్న సీసీఐ మేనేజర్

'ఆటో డ్రైవర్లపై వేధింపులు ఆపాలి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: ఆటో డ్రైవర్లపై పోలీసులు వేధింపులు ఆపాలని బుధవారం రాత్రి ఆటో డ్రైవర్లు ఆందోళన చేశారు. భీమాస్ కూడలిలో సాయంత్రం పట్టణ, వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు భారీగా తరలివచ్చి రోడ్డుపై బైఠాయించారు. వీరికి సీఐటీయూ, ఏఐటీయూసీ, వైఎస్సార్‌టీయూ యూనియన్లు మద్దతు పలికాయి. ఈ సందర్భంగా సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు మహానందరెడ్డి, ఏఐటీయూసీ నాయకుడు వీరేష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రమాదాలకు ఆటో డ్రైవర్లను బాధ్యులు చేస్తూ జరిమానా వేయడం తగదన్నారు. దీంతో గంట పాటు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ట్రాఫిక్ సీఐ శంకరయ్య అక్కడికి చేరుకొని ఆటో డ్రైవర్లతో చర్చించారు. సానుకూలంగా స్పందించడంతో ధర్నాను విరమించారు.



భీమాస్ కూడలిలో రోడ్డుపై బైఠాయించిన ఆటో డ్రైవర్లు

వైభవంగా సుంకులమ్మవ్వ దేవర





కుంభోత్సవంలో పాల్గొన్న మహిళలు, ఉత్సవాలకు హాజరైన టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆలూరు, జనవరి 3: మండలంలోని తుంబళబీడు గ్రామంలో సుంకులమ్మవ్వ దేవర ఉత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే మహిళలు కుంభాలను ఊరేగించారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, ఎమ్మెల్యే గుమ్మనూరుజయరామ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆదోని, బళ్లారి, ఆలూరు ప్రాంతాల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలి రావడంతో గ్రామం కిక్కిరిసిపోయింది.



ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే జయరామ్

విద్యార్థులకు బహుమతి ప్రదానం



హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 3: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కస్తూర్బా పాఠశాలల్లో స్వేరోస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు స్వేరోస్ రాయలసీమ జోనల్ కార్యదర్శి దుర్గప్రసాద్ బహుమతులను అందజేశారు. సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

'మహిళలకు ఆదర్శం సావిత్రీబాయి పూలే'





సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న గుడిసె కృష్ణమ్మ, బీసీ ఫెడరేషన్ నాయకులు

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: మహిళలకు ఆదర్శప్రాయురాలు సావిత్రీబాయి పూలే అని ఏపీ ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోటి, స్వప్న, అశోక్, రమేష్, సూర్య, రవి, అశ్విని, జ్యోతి, వనజాక్షి, రంగమ్మ, జయమ్మ, అంబిక పాల్గొన్నారు.

బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో.. భీమాస్ ఫంక్షన్ హాల్‌లో సావిత్రీబాయి పూలే జయంతిని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ చిన్నపిల్లలు, మహిళల ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమలో డివిజన్ ఉపాధ్యక్షుడు మరియాని చెన్నబసప్ప, మోహన్‌ప్రసాద్, మళేకార్ శ్రీనివాస్, దేవిశెట్టిప్రకాష్, ఢానాపురం శేషన్న, మురళి, రంగస్వామి, మంజు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్‌లో.. మున్సిపల్ హైస్కూల్‌లో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్దప్ప మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్‌లో.. సావిత్రీబాయి పూలే జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మళేకార్ శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కిశోర్‌కుమార్, మహిళా మోర్చా నాయకురాలు ఇందుమతి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి కుందన్ ప్రసాద్, మండల అధ్యక్షుడు బసిరెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు ఖలీల్, అజీజ్, బాషా పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. సావిత్రీబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నీలకంఠప్ప అన్నారు. ఉపాధ్యక్షుడు ఎంసీ ఆదిమూర్తి, ప్రకాష్‌రావు, రామచంద్రనాయుడు, ఎండీ బసవరాజస్వామి, ఎం.వెంకటస్వామి, గోవిందరావు, సాయినాథ్ పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

స్వకుళసాలే సమాజ్ ఆధ్వర్యంలో.. మహిళల్లో అక్షరాస్యత పెంచడానికి సావిత్రీబాయి పూలే చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని స్వకుళసాలే సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మళేకార్ శ్రీనివాస్ అన్నారు. స్వకుళసాలే సమాజ్ ఆధ్వర్యంలో గురుదత్తాత్రేయ కళ్యాణ మండపంలో పూలే జయంతిని జరుపుకున్నారు. సమాజ్ అధ్యక్షుడు గణేషి నాగరాజు, కార్యదర్శి కృష్ణ, గోవిందరాజ్, మహాదేవ, హరిబ, మహిళా మండలి అధ్యక్షురాలు లోకేశ్వరి, రాష్ట్ర కోశాధికారి సీమ ఏలిగే, విశ్వనాథ్‌రావు పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీల్లో ఆర్‌కేడీ విద్యార్థుల ప్రతిభ

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: ఆదోని డివిజన్ స్థాయి జోనల్ క్రీడా పోటీల్లో టీజీకే ఆర్‌కేడీ విద్యార్థినులు త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబరచినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ టీజీ అరవింద్‌గుప్తా తెలిపారు. బుధవారం ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రకుమార్, పీఈటీ ప్రతాప్, ఉపాధ్యాయులు వీరేష్, పాండురంగ పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ విడుదల

చిప్పగిరి, జనవరి 3: స్థానిక ఎంఈవో కార్యాలయంలో యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో నారాయణస్వామి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

కోసిగి ఎక్సైజ్ సీఐగా నాగ సునీత

కోసిగి రూరల్, జనవరి 3: కోసిగిలోని ఎక్సైజ్ శాఖ సీఐగా నాగ సునీత బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దహరివాణం నుంచి ఇక్కడికి వచ్చానని అన్నారు. బెల్లుపాపులు కర్ణాటక మద్యం సరఫరా చేసినా చర్యలు తీసుకుంటానన్నారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న సునీత

సంక్షిప్తం

పరిమితికి మించితే కేసులు


డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ

మంత్రాలయం, జనవరి 3: వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ రాము, ఎస్ఐలు శ్రీనివాసనాయక్, రాజారెడ్డి హెచ్చరించారు. బుధవారం మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఆటో, వాహనచోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆటోల్లో డ్రైవర్ పక్క సీటును తొలగించాలని, తాగి నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు.

మినుముపంట పరిశీలన

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 3: బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం గోనెగండ్లలో మినుము పంటను పరిశీలించారు. శాస్త్రవేత్త జయలక్ష్మి మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు టీబీజీ-104రకం మినుములను అందజేశామన్నారు. సాగు చేసిన రైతులకు పంటలో తీసుకోవాల్సిన మెలకువలు, పిచికారీ మందులను వాడే విధానాన్ని వివరించామని తెలిపారు. విస్తరణ అధికారి కె. రాఘవేంద్ర పాల్గొన్నారు.

'వర్మీకంపోస్టు యార్డును అడ్డుకుంటాం'


పనులను అడ్డుకుంటున్న కాలనీ వాసులు

కోసిగి రూరల్, జనవరి 3: కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆవరణలో నిర్మిస్తున్న వర్మీ కంపోస్టు యార్డును అడ్డుకుంటామని కాలనీ వాసులు, విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. బుధవారం మాట్లాడుతూ యార్డును పాఠశాల ఆవరణలో నిర్మించరాదని, ఇక్కడ అంగన్‌వాడీ భవనం, స్కూల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బాలికల ఉన్నత పాఠశాల గృహాలు ఉన్నా యన్నారు. యార్డును మరో ప్రాంతంలో నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రకాష్, రాజు, లోకరెడ్డి, రాంబాబు, కాలప్ప పాల్గొన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: కోటేకల్లు మలుపు వద్ద మంగళవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదస్థలాన్ని ఎస్పీ గోపీనాథ్‌జెట్టి బుధవారం రాత్రి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్, సీఐ ప్రసాద్ పాల్గొన్నారు.

మరుగు దొడ్లు సరే.. తాగునీటి సంగతేంటి..!

- నీటి ట్యాంకుల శుభ్రతపై నిర్లక్ష్యం
- కలుషిత నీటితో రోగాల బారిన పడుతున్న గ్రామాల ప్రజలు

గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులను, గుమ్మీలను శుభ్రం చేయకపోవడంతో పాచిపట్టాయి. అలాగే తాగునీరు సరఫరా చేస్తుండడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. పారిశుధ్య నిర్వహణ సైతం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 3: వ్యక్తిగత మరుగుదొడ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించటంలో లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు మండలంలోని గ్రామాల్లో అధికారులు, సర్పంచ్‌లు తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తోంది. నక్కలమిట్ట, వెంకటగిరి, పెలదిన్నె, గార్లదిన్నె గ్రామాల్లో ట్యాంకులను శుభ్రం చేయక పోవడంతో కలుషి తనీరే శరణ్యమవుతోంది.

మజరా గ్రామంపై నిర్లక్ష్యం..

నక్కలమిట్ట మజరా గ్రామం కావడంతో సిబ్బంది, అధికారులు తొంగి చూడడం లేదని ప్రజలు అంటున్నారు. నీటి గుమ్మీ మొత్తం పాచి పట్టి చూడడానికే అసహ్యంగా ఉంది. దీంతో ఇక దీని ద్వారా సరఫరా చేసే తాగునీరు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. గ్రామంలో పారిశుధ్య పనులు సైతం చేపట్టక పోవడంతో అపరిశుభ్రత నెలకొంది.


శుభ్రం చేయని నీటి గుమ్మీ


కలుషిత తాగునీరు

రోగాలబారిన ప్రజలు

క్లోరినేషన్ చేయక, ట్యాంకులను శుభ్రం చేయక పోవడంతో కలుషిత నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నెలకు రెండు సార్లు ట్యాంకులు, గుమ్మీలను శుభ్రం చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చి, నిధులు కూడా కేటాయించింది.

పట్టించుకోని సర్పంచ్‌లు

నెలలో రెండుసార్లు ట్యాంకులను, గుమ్మీలను శుభ్రం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేస్తున్నా సర్పంచ్‌లు పట్టించుకోవడంలేదని సమాచారం. అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లపై శ్రద్ధ పెట్టి తాగునీరు సరఫరాపై నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలున్నాయి. స్పందించాలని కోరుతున్నారు.

శుభ్రం చేయిస్తాం



గుమ్మీలను శుభ్రం చేయాలని సర్పం చ్‌లను ఆదేశించాం. నెలలో తప్పకుండా రెండుసార్లు శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలి.
- వెంకటరమణ, ఈవోఆర్డీ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: బీటీ నాయుడు


మాట్లాడుతున్న బీటీ నాయుడు

కోసిగి రూరల్/ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జుమ్మాలదిన్నె, కామన్‌దొడ్డి గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సర్పంచ్ ఈడిగ నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తామన్నారు. సమస్య పరిష్కారానికి ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పించన్లను పంపిణీ చేశారు. అనంతరం కార్డుదారులకు సంక్రాంతి కిట్లను అందజేశారు. మండల నోడల్ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ రజినీకాంత్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ సాయి సరస్వతి, వైస్ చైర్మన్ వైపీఎం కొండయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 6,7,13,14,15,16వ వార్డుల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుల్లో నిర్వహించిన సభల్లో వారు మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి


ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: సావిత్రీబాయి పూలే స్త్రీ విద్యకోసం, వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత మహిళ అని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి నరసింహ అన్నారు. బుధవారం స్థానిక సోమప్ప సర్కిల్‌లో జయంతి నిర్వహించారు. అంతకు ముందు స్థానిక బాలికల కళాశాల నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్, ఉపాధ్యక్షుడు శేఖర్, మహిళ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, మద్దిలేటి, చంటి, పాల్గొన్నారు. స్థానిక వైష్ణవి జూనియర్ కళాశాలలో బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వ హించారు. లింగప్ప, బతకన్న, దేవదానం, మద్దిలేటి పాల్గొన్నారు.

నందవరంలో

నందవరం, టి. సోమలగూడూరు గ్రామాల్లో సావిత్రీబాయి పూలే 187వ జయంతి జరుపుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జిల్లా కన్వీనర్ ఫక్రుద్దీన్ బాషా, జాగృతి యూత్ అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ భారత సంఘసంస్కర్త, రచయిత, బడుగుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. 1984లో మొదటి సారి బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. సోమలగూడూరు సర్పంచ్ పెద్దరాముడు, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ టి. సుందరం, నందవరం రఫిక్, వలి, ప్రసాద్, నజీర్, లోకేష్, మల్లేష్, సత్యన్నలు పాల్గొన్నారు.

గోనెగండ్లలో..

మండలంలోని పెద్దమర్రివీడు గ్రామం ఎంపీయూపీ పాఠశాలలో సావిత్రీ బాయి పూలే 187వ జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరాచారి భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అని అన్నారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: మండలంలోని కోటేకల్లు మలుపు వద్ద మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మృతులకు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం మృతదేహాలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. మంగళవారం కోటేకల్లు గ్రామంలో బోయ బండ్రు అంజినమ్మకు కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించగా బుధవారం కోటేకల్లుకు చెందిన హరిజన కర్రెమ్మ, బనవాసి ఫారంకు చెందిన ఖాదర్‌బాషా, ఎమ్మిగనూరుకు చెందిన ఆటో డ్రైవర్ భీమలింగారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతదేహాలను కనులారా చూసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకులో 6,060 మంది ఓటర్లు

- 20వ తేదీన ఎన్నికలు
- బ్యాంకు ఎన్నికల అధికారి నాగరాజు

ఎమ్మిగనూ, జనవరి 3: ఎమ్మిగనూరు కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో 6,060 ఓటర్లు ఉన్నాయని డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి, బ్యాంకు ఎన్నికల అధికారి యం. నాగరాజు తెలిపారు. బుధవారం విలేఖరుల సమావేశంలో ఎన్నికల నోటీసును, ఓటర్ల తుది జాబితా విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు తొమ్మిది స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని, రహస్య బ్యాలెట్ ఉంటుందన్నారు. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందన్నారు. నామినేషన్ల పరిశీలన 12వ తేదీ, ఉపసంహరణ 13వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. నామినేషన్లు తొమ్మిది స్థానాలకు మించి వస్తే ఎన్నికలు జరుపుతామని, అంతలోపు వస్తే ఏకగ్రీవం చేస్తామని అన్నారు. ఎన్నికలు ఈనెల 20న బ్యాంకు సమీపంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తామని అన్నారు. నామినేషన్లు వేసేవారు నామినేషన్ ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా కావాల్సిన వారు బ్యాంకులో రూ.వెయ్యి చెల్లించి జాబితా పొందవచ్చునన్నారు. ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు. బ్యాంకు సీఈవో వాసుదేవరావు, అధికారులు పాల్గొన్నారు.

ఆటోలు స్వాధీనం

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 3: పట్టణ పరిధిలో బుధవారం సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళుతున్న 60కి పైగా ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. సీఐ ప్రసాద్ మాట్లాడుతూ సామర్థ్యానికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ఎస్ఐలు హరి ప్రసాద్, వేణుగోపాల్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 4
కర్నూలు • గురువారం 4 జనవరి 2018
www.andhrajyothy.com

శ్రీశైలం

మల్లన్న సేవలో దివ్యదర్శనం భక్తులు



శ్రీశైలం, జనవరి 3: శ్రీశైలమహాపుణ్యక్షేత్రాన్ని కడప జిల్లా వేముల మండలానికి చెందిన దివ్యదర్శన భక్తులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సదరు భక్తులు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన దివ్యదర్శన భక్తబృందానికి దేవస్థానం అధికారులు ప్రధాన గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

'ఆరోగ్య సూత్రాలు పాటించాలి'



ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 2: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, కుటుంబం, సంక్షేమంపై అవగాహన పెంచుకొని ఆరోగ్య సూత్రాలు పాటించాలని శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.మాల్యాద్రి తెలిపారు. శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఆరోగ్యం అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అలాగే జన్మభూమి కమిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధ్యాపకులు సీహెచ్.రాజ్‌కుమార్, పి.సౌజన్య విద్యార్థులతో కలిసి రాజీవ్‌గాంధీ నగర్ కాలనీని సందర్శించి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

'ఇళ్లపట్టాలు పంపిణీ చేయాలి'

పాములపాడు, జనవరి 3: మిట్టకందాల గ్రామంలో 10న జరిగే జన్మభూమి కార్యక్రమంలో ఇళ్లపట్టాలు పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాములు డిమాండ్ చేశారు. బుధవారం పాములపాడులో మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నంబర్ 568, 569లలో 9.50ఎకరాల భూమి ఉందని ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఐదు నెలలుగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. జన్మభూమిలో దళితులకు ఇళ్లస్థలాలను మంజూరు చేసి పట్టాలను పంపిణీ చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆనందం, వెంకటరాముడు, జయరాజ్, తిరుపాల్, రమేష్ ఉన్నారు.

ముసలిమడుగు వాగ్వావాదం

కొత్తపల్లి, జనవరి 3: మండలంలోని ముసలిమడుగులో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వైస్ఎంపీపీ, అధికారుల మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. వైస్ఎంపీపీ మహెబూబ్‌బాషా మాట్లాడేందుకు అధికారులు అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు, తహసీల్దార్ రామకృష్ణుడు సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్ ఏవో నాగేంద్రప్రసాద్, పీఆర్ఏఈ రామచంద్రయ్య, ఎంఈవో శ్రీరాములు, సర్పంచ్ శకునాబీ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జనవరి 3: కొత్తపల్లిలో పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్‌ను జడ్పీటీసీ పురుషోత్తంరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. అనం తరం పీఆర్‌టీయూ మండలాధ్యక్షులు ఇదురూస్ మాట్లాడుతూ.. పీఆర్‌టీయూ ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారానికై నిరంతర పోరాటాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఖాజా మోద్దీన్, సాంబశివుడు, సలీం, సయ్యద్ ఇబ్రహీం, నూర్‌అహ్మద్, చాంద్‌బాషా తదితరులు ఉన్నారు.



అపరిశుభ్రంగా ఉన్న బస్టాండ్ షెడ్డు



బస్టాండ్ వద్ద చిన్న పిల్లలతో ఎండలో బాలింతలు

సున్నిపెంట బస్టాండ్‌కు మహర్దశ

- ఆర్టీసీకి తాత్కాలిక బస్టాండ్ షెడ్డును ఇరిగేషన్ శాఖ నుంచి బదలాయింపు
- ప్రయాణికుల సౌకర్యార్థం అభివృద్ధి చేయనున్న ఆర్టీసీ
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 3: సున్నిపెంట ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ పట్టనుంది. శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులతో సున్నిపెంట గ్రామం ఏర్పడింది. వీరి కోసం తాత్కాలికంగా బస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. అయితే రానురాను జనాభా 30వేలకు పైగా పెరిగింది. బస్టాండ్‌లో సౌకర్యాలు కూడా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అలాగే శ్రీశైలానికి వేలాది మంది భక్తులు సున్నిపెంట బస్టాండ్ నుంచే వెళ్లాలి. సౌకర్యాలు కల్పించాలని ప్రజలు, ప్రజాసంఘ నాయకులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. ఎట్టకేల కు ఆర్టీసీ అధికారులు అభివృద్ధికి చర్యలు చేపట్టారు.

ఇరిగేషన్ షెడ్లు, ఆర్టీసీకి బదలాయింపు

సున్నిపెంట తాత్కాలిక బస్టాండ్‌లో ఉన్న రేకులషెడ్డు, స్థలం ఇరిగేషన్ శాఖకు చెందినది కావడంతో ఇంతవరకు ఆర్టీసీ అదికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయలేదు. అయితే ఎట్టకేలకు ఇరిగేషన్ శాఖ తాత్కాలిక బస్టాండ్ వద్ద షెడ్లు ఆర్టీసి బదలాయించింది. బస్టాండ్ వద్ద ఉన్న దుకాణాలు ఖాళీ చేయాలని ఇరిగేషన్ అధికారులు ఆయా దుకాణాదారులకు ఆదేశించారు. ఈ క్రమంలో తాత్కాలిక బస్టాండ్‌ను అభివృద్ధి చేసేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధమయ్యారు. నాలుగు రోజుల క్రితం ఆత్మకూరు డివిజన్ మేనేజర్‌ను, ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. బస్టాండ్‌లో పది రోజుల్లో ప్రయాణికులు వేచి ఉండేందుకు బెంచీలు, కుర్చీలు, రూఫ్ ఫెన్సింగ్, ఫ్లాన్లు, తాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేయనున్నారు. ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపి అనుమతి మేరకు పనులు ప్రారంభించనున్నారు.

ఆర్టీసీ అధికారుల తీరు హర్షణీయం



సున్నిపెంట బస్టాండ్‌ను అభివృద్ధి చేసేందుకు సిద్ధమైన ఆర్టీసీ అధికారుల తీరు హర్షణీయం. తాత్కాలిక బస్టాండ్ వద్ద సౌకర్యాలు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనుంచి ఇబ్బందులు తీరనున్నాయి.

- గంగుమాల మరియబాబు, మాలమహానాడు మండల అధ్యక్షుడు

సౌకర్యాలు కల్పించాలి



బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. ప్రయాణికుల సౌకర్యం కోసం టేబుల్స్, కుర్చీలు, ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యంతో పాటు సర్వీసుల సమయ వేళలు తెలిపేలా, కార్గో కార్యాలయం ఉండేలా అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలి.

- బి.లక్ష్మయ్య, ఏఐవైఎఫ్ కార్యదర్శి

స్థలాన్ని ఆర్టీసీ బదలాయించాం



సున్నిపెంటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో ఉన్న రేకుల షెడ్డు, స్థలం మొత్తం ఇరిగేషన్ శాఖకు చెందినదే. అయితే ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులకు లిఖితపూర్వకంగా బదలాయించాం. బస్టాండ్‌లో ఉన్న ఏఎన్ఎల్, ఇతర దుకాణాలు కూడా తొలగించాలని నోటీసులు అందిస్తాం.

- రవీంద్ర, ఇరిగేషన్, డీఈ

10రోజుల్లో పనులు ప్రారంభిస్తాం



సున్నిపెంట తాత్కాలిక బస్టాండ్‌లో ప్రయాణికులు బస్సుల కోసం వేచిఉండేందుకు, అక్కడ కావాల్సిన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం. మరో 10రోజుల్లో ఈ పనులు ప్రారంభిస్తాం. ఇక్కడ ఏయే పనులు చేపట్టాలో ప్రతిపాదనలు తయారు చేశాం. ఉన్నతాధికారుల అనుమతితో పనులు ప్రారంభిస్తాం.

- శ్యాంసుందర్, ఆత్మకూరు ఆర్టీసీ డీఎం

స్వచ్ఛతపై నిర్లక్ష్యం వహించకండి: డీఐజీ

ఆత్మకూరు, జనవరి 3: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములైన స్వచ్ఛతపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని గుంటూరు ఇంటెలిజెన్సీ డీఐజీ గోపాల్‌రావు సూచించారు. బుధవారం ఆత్మకూరులోని 3వ వార్డులో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పల్లెలు, పట్టణాలు స్వచ్ఛతతోనే అభివృద్ధికి నోచుకుంటాయని అన్నారు. తద్వారా ఆరోగ్యం, ఆనందంగా గడుపుతారని ఆకాంక్షించారు. ప్రభుత్వం పారిశుధ్య పరిరక్షణకు ఎంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి రాష్ట్రా భివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అర్హులైన లబ్దిదారులకు రేషన్‌కార్డులను, సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్‌కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్, మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్‌మహ్మద్, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు డిప్యూటీ తహసీల్దార్ లోకేష్, వైద్యాధికారి మోతిలాల్‌నాయక్, పశుసంవర్ధకశాఖ ఏడీ జయరామిరెడ్డి, వార్డు కౌన్సెలర్లు సుగుణమ్మ, సలాం,



జన్మభూమి - మాఊరు ప్రతిజ్ఞలో పాల్గొన్న గుంటూరు ఇంటెలిజెన్సీ డీఐజీ గోపాల్‌రావు

మాజీ ఎంపీపీ వంగాల శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జెడ్.శ్రీనివాసరెడ్డి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు గౌస్‌ఆజం ఉన్నారు.

ఆత్మకూరురూరల్‌లో: మండలంలోని కురుకుంద గ్రామంలో ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెలియపర్చి వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండల స్థాయి అధికారులు గ్రామానికి రాకపోవడంతో ఎంపీటీసీ శివమ్మ, సర్పంచ్ రమణమ్మలు సదస్సు బహిష్కరించారు. ఆ తర్వాత అధికారులు వారికి నచ్చజెప్పి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సౌజన్య, జెడ్పీటీసీ వెంకటరాముడు, ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య, ఏవో సురేష్‌బాబు, హౌసింగ్ ఏఈ రామయ్య తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

పాములపాడు: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని సీపీఎం నాయకులు రామేశ్వరరావు, వెంకటేశ్వరరావు, స్వామన్న నిరసన చేపట్టారు. బుధవారం లింగాల, చెలిమిల్ల గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు సుశీలమ్మ, ఆదినారాయణ అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లింగాల గ్రామంలో రుణమాఫీ 3వ విడత కింద సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ కాలేదని సీపీఎం నాయకులు ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. క్రమంలో టీడీపీ నాయకులు జంబులయ్యకు, సీపీఎం నాయకులకు మధ్య స్వల్ప వాగ్వావాదం చోటు చేసుకుంది. నోడల్ అధికారి మస్తాన్‌వలి ఇరు వురికి సర్దిచెప్పి సమస్యను సద్దుమణించారు. అయితే గ్రామంలో రేషన్‌కార్డులు, పెన్షన్లు, గృహనిర్మాణాలు ఎప్పుడు మంజూరు చేస్తారని ఆ విషయంపై స్పష్టత ఇవ్వాలని సీపీఎం నాయకులు లింగాల హైస్కూల్ ఆవరణలో పాఠశాల గేట్లను మూసిఆందోళన చేపట్టారు. అన్ని సమస్యలపై నోడల్ అధికారి మస్తా న్‌వలి హామీఇవ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దశరథరామయ్య, తహసీల్దార్ నాగేంద్రరావు, మండల స్థాయి అధికారులు, జడ్పీటీసీ దుష్యంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వెలుగోడులో : మండలంలోని మోతుకూరు గ్రామంలో బుధవారం జరిగిన ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి గుం టూరు రేంజ్ ఇంటెలిజెన్సీ డీఐజీ గోపాల్‌రావు పాల్గొన్నారు.

ఆత్మకూరు

'మొక్కజొన్న ధాన్యం సొమ్ము చెల్లించాలి'

పాములపాడు, జనవరి 3 : ఐకేపీ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి ఇంత వరకు బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేయలేదని పాములపాడు, వేంపెంట రైతులు మునేష్, నబిసా, ప్రవీణ్, సాయి, శ్రీనులు ఆరోపించారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్సై సుధాకరరెడ్డి రైతులను స్టేషన్‌కు పిలిపించి సర్దిచెప్పారు. ఖరీఫ్‌లో పండించిన ధాన్యాన్ని వెలుగు అధికారులు కొనుగోలు చేసి ఇంతవరకు బ్యాంకు ఖాతాలో జమ చేయకపోవడంతో పెట్టుబడులు భారమై ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు వాపోయారు.

వామ్మో.. స్పీడ్ బ్రేకులు!

- కేజీరోడ్డుపై విచ్చలవిడిగా ఏర్పాటు
- హడలెత్తుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు



తెలుపు రంగు మార్కింగ్ లేని స్పీడ్‌బ్రేకర్

ఆత్మకూరు, జనవరి 3: కేజీ రోడ్డుపై అడుగడుగునా స్పీడ్‌బ్రేకర్లు వేశారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మకూరు నుంచి కర్నూలు వరకు 67కిమీల దూరం ఉంటే సుమారు 36కిపైగా స్రీడ్‌బ్రేకర్లు ఉన్నాయి. అలాగే ఆత్మకూరు నుంచి దోర్నాలకు వెళ్లే అటవీ ప్రాంతంలో కూడా లెక్కలేనన్ని స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేశారు. మలుపుల వద్ద, అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్లను ఎక్కడబడితే అక్కడ ఏర్పాటు చేయడం వల్ల వాహన చోదకులు అల్లాడిపోతున్నారు. ఆయా రహదారిపై డ్రైవింగ్ చేయడం వల్ల వెన్నెముక నొప్పి వస్తోందని డ్రైవర్లు వాపోతున్నారు. అలాగే ప్రయాణికులు కూడా స్పీడ్‌బ్రేకర్ల వద్ద వాహనాలు ఎక్కిదిగడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. వీటికి తోడు వాహనాలు కూడా దెబ్బతింటున్నాయని వాహన యజమానులు ఆందోళన చెందుతున్నారు. అనవసరమైన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని అనేక మార్లు సంబంధిత అధికారులకు కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని వాహన చోదకులు ఆరోపిస్తున్నారు. స్పీడ్‌బ్రేకర్ల వద్ద తెలుపు రంగు మార్కింగ్ చేయకపోవడం వల్ల ఎక్కడ స్పీడ్ బ్రేకర్ ఉంటుందో గుర్తించలేక ప్రమాదాల బారినపడున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన కేజీ రహదారిపై ఇబ్బందికరంగా ఉన్న స్పీడ్‌బ్రేకర్లను తొలగించడమే కాకుండా అవసరమైన ప్రదేశాల్లో తెలుపురంగు మార్కింగ్ వేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.



నల్లమలలో స్పీడ్ బ్రేకర్ల దుస్థితి



కేజీ రోడ్డుపై అనవసరంగా ఉన్న స్పీడ్‌బ్రేకర్

'కేజీ రోడ్డుపై అనవసర స్పీడ్ బ్రేకర్లను తొలగించండి'

ఆత్మకూరు, జనవరి 3: కర్నూలు-గుంటూరు అనవసరంగా ఉన్న స్పీడ్‌బ్రేకర్లను తొలగించాలని దిలాంగ్‌లారీ ఓనర్స్ అసోషియేషన్ నాయకులు మస్తాన్‌వలి, ఎన్ఎస్.అన్వర్, షేక్షావలి, ఎన్ఎస్.ఉమర్, ఆంజనేయరెడ్డి, రమేష్‌లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కర్నూలు-గుంటూరు రహదారిపై విచ్చలవిడిగా స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు, వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. వాహనాలు దెబ్బతినడమే కాకుండా ఇంధనం కూడా వృథా అవుతోందని వాపోయారు. ఈ విషయంపై అనేకమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పైగా స్పీడ్‌బ్రేకర్ల వద్ద మార్కింగ్ చేయకపోవడం వల్ల బ్రేకర్లను గుర్తించలేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు వివరించారు. అదేవిధంగా కాలుష్యం కూడా పెరుగుతోందని చెప్పారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న దిలాంగ్ లారీ అసోసియేషన్ నాయకులు

6న సిద్ధాపురంలో క్రికెట్ టోర్నమెంట్

ఆత్మకూరురూరల్, జనవరి 3: మండలంలోని సిద్ధాపురం గ్రామంలో 6న క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లక్ష్మణ్, శ్రీధర్, దర్గయ్య, సురేష్, వెంకటేష్, ఉపేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. దివంగత బొమ్మన సాంబశివారెడ్డి జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.10016, ద్వితీయ బహుమతిగా రూ.5016 ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9553 537517, 7036496166 సంప్రదించాలని సూచించారు.

'ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమాలు'

ఆత్మకూరు, జనవరి 3: ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో దశల వా రిగా ఉద్యమాలను నిర్వహించేందుకు ప్రజలు సిద్ధం కావాలని నాయకులు ఏసురత్నం, రణధీర్‌లు పిలుపునిచ్చారు. బుధవారం కార్యాలయంలో 21వ సీపీఎం మహాసభ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో జనం అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కల్పిస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం మోసగించినట్లు చెప్పారు. 10 నుంచి 12 వరకు ఆలూరులో జరిగే 21వ జి ల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, శంకర్, అలిబాషా, ఇస్మాయిల్, రామ్‌నాయక్ ఉన్నారు.

కబడ్డీ విజేత బండి ఆత్మకూరు జట్టు

పాములపాడు, జనవరి 3: మండలంలోని ఇస్కాల గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో బండిఆత్మకూరు జట్టు విజేతగా నిలిచింది. బుధవారం విజేతలకు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ప్రథమ బహుమతి బండిఆత్మకూరు జట్టుకు రూ.20016, రెండో బహుమతి గొందిపర్ల జట్టుకు రూ.12016లు, మూడో బహుమతి నందికొట్కూరు జట్టుకు రూ.6016, నాల్గో బహుమతి కాకనూర్ జట్టుకు రూ.2016లను అందజేశారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

ఆత్మకూరు, జనవరి 3: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు నరహరి విజయలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మంటపంలో 9 వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా వాసవీ అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు చిత్రాల జీవరత్నమ్మ, బళ్లాని శ్రీదేవి తదితరులు ఉన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే

ఆత్మకూరు, జనవరి 3: మండలంలోని సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని జాతికి అం కితం చేసేందుకు 7న వస్తున్న సీఎం చంద్రబాబు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎత్తిపోతల ద్వారా పంటపొలాలకు సాగునీరందితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌ను పూర్తిచేసేందుకు అవసరమైన నిధులన్ని సమకూర్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపేందుకు నియోజకవర్గ ప్రజలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిద్ధాపురం చెరువు కట్ట వద్దకు చేరుకుని సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్‌మహ్మద్, మాజీ ఎంపీపీ వంగాల శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జెడ్.శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు కృష్ణగౌడ్, వరాల మాలిక్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

'సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయం'

ఆత్మకూరు, జనవరి 3: భారతీయ సంఘ సంస్కరణ, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రీబాయి పూలే చేసిన సేవలు యావత్ దేశానికి చిరస్మరణీయమని యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు జనార్దన్‌రావు పేర్కొన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పట్టణంలోని సెంట్రల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి తదితరులు ఉన్నారు.

'క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం'

వెలుగోడు, జనవరి 3: జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగుగంగ అతిధిగృహంలో ఇటీవల గోవాలో స్వే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పథకాలు సాధించిన బృందావన్, మోడల్ స్కూల్ విద్యార్థుల నీలవేణి, రేష్మా, ఈశ్వర్‌లను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు శేషిరెడ్డి, మాస్టర్ జోష్నా, బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ పాల్గొన్నారు.

బనగానపల్లె టౌన్

చంద్రన్న బీమా తక్షణ ఆర్థిక సాయం పంపిణీ

కొలిమిగుండ్ల, జనవరి 3: మండల పరిధిలోని గొర్విమానుపల్లెలో రామదాసు రత్నమ్మ భర్త కృష్ణరంగయ్యకు చంద్రన్న బీమా తక్షణ ఆర్థిక సాయంగా రూ.5వేలను టీడీపీ మండల అధ్యక్షుడు రామేశ్వర రెడ్డి అందజేశారు. రత్నమ్మ డిసెంబర్ 24న అనారోగ్యంతో చనిపోయింది. ఆమె చంద్రన్న బీమా పాలసీదారురాలు కావడంతో భర్త కృష్ణరంగయ్యకు ఆర్థిక సహాయం అందింది.

నేడు మంగంపేటకు ఎమ్మెల్యే రాక

అవుకు, జనవరి 3: మండలంలోని మంగంపేటలో గురువారం జరిగే జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి వస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మంగంపేటలో రూ.24 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైన్ నిర్మాణం, రూ.7.60 లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు గదిని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

10న వేలంపాటలు

బనగానపల్లె, జనవరి 3: యాగంటి క్షేత్రంలో ఈ నెల 10న దేవాదాయ శాఖాధికారుల సమక్షంలో వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఆదిశేషనాయుడు బుధవారం తెలిపారు. పండ్లు, బొమ్మల అంగడి, తలనీలాలు, కొబ్బరి చిప్పలను పోగు చేసుకొనే హక్కు, ఐస్‌క్రీమ్‌లు, టెంకాయలు అమ్ముకొనే హక్కు, చెప్పుల స్టాండు నిర్వహణకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాటదారుడు వారు రూ.50వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని, హెచ్చుపాటాదారుడు వెంటనే పూర్తి డబ్బు చెల్లించాలని సూచించారు. వేలంపాట జరుపుట, నిలుపుటకు కార్యానిర్వహణాధికారికి అధికారం ఉంటుందన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

అవుకు, జనవరి 3: పట్టణానికి చెందిన ప్యాపిలి శ్రీను, ఏదుల మధుబాబు ఏదుల శంకర్, నీలి వెంకటేశ్వర్లు అనే వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. తనను కులంపేరుతో దూషించి గాయపరచడంతో అవుకుకు చెందిన బాధితుడు ఎరుకలి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరి అరెస్టు

కొలిమిగుండ్ల, జనవరి 3: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పసురపాడుకు చెందిన పెనుగొండ దూదేకుల బాబయ్య, ఉత్తరప్రదేశ్‌కు చెందిన దయాశంకర్ యాదవ్‌ను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. వీరి మద్యం తాగి వాహనాలు నడుపుతుండడంతో పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి బనగానపల్లె కోర్టులో హాజరుగా మెజిస్ట్రేట్ నెల రోజుల పాటు జైలు శిక్ష విధించారు.

వాహనాల తనిఖీ
రూ.32,870 జరిమానా



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ

కోవెలకుంట్ల, జనవరి 3: పట్టణంలోని వివిధ కూడళ్లలో పోలీసులు బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. 88 మంది వాహనదారులకు రూ.32,870 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ మంజునాథ్ తెలిపారు. హెల్మెట్లు ధరించాలని, అధిక లోడుతో వెళ్లరాదని, ఆటోడ్రైవర్లు తమ పక్కన ప్రయాణికులను కూర్చొబెట్టరాదని సూచించారు.

అది రెఫరల్ ఆసుపత్రి.. అంతే!

» అందుబాటులో ఉండని వైద్యులు » నర్సుల ద్వారా పిలిపించుకోవాల్సిన దుస్థితి » ఏడాదిగా పనిచేయని ఎక్స్‌రే యూనిట్

బనగానపల్లె, జనవరి 3: బనగానపల్లె ప్రభుత్వాసుపత్రి రెఫరల్ ఆస్పత్రిగా మారింది. బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల మండలాల ప్రజలకు వైద్య సేవలందించేందుకు ఈ ఆస్పత్రి ఏర్పాటు చేశారు. నియోజక వర్గంలో ఎక్కువగా ఉన్న నాపరాతి గనులు జరిగే ప్రమాదాల్లో కార్మికులు గాయపడుతుంటారు. అతికష్టం మీద క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తీసుకొస్తే వైద్యులు ప్రథమ చికిత్స చేసి కర్నూలు ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేస్తారు. చేసేదేమీ లేక కర్నూలుకు తరలించడం గాయపడ్డ వారి కుటుంబసభ్యుల వంతైంది.



బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాల

ఏడాది నుంచి పనిచేయని ఎక్స్‌రే యూనిట్

వైద్యశాలలో జనవరి 2017 నుంచి ఎక్స్‌రే యూనిట్ పనిచేయడం లేదు. ఇటీవల రాయలసీమ ఐజీ ఆసుపత్రిని సందర్శించినపుడు ఎక్స్‌రే యూనిట్‌ను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఎక్స్‌రే యూనిట్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో సభ్యులు తీర్మానించారు కూడా. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత ఎక్స్‌రే యూనిట్ త్వరగా పంపాలని ఉన్నతాధికారులను కోరినా నేటికి రాలేదు. దీంతో ఎక్స్‌రే కోసం ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. వారి అందినకాడికి దోచుకుంటున్నారు.

రెఫర్ ఆస్పత్రిగా ప్రభుత్వ వైద్యశాల

వైద్యశాలకు రోజు 400 మందికి పైగా రోగులు వస్తుంటారు. 50 పడకల ఈ ఆసుపత్రి 24 గంటలు రోగులకు సేవలందించాలి. ఆస్పత్రిలో డాక్టర్ల కొరత వల్ల వైద్యం సరిగా అందడం లేదని రోగులు పేర్కొంటున్నారు. ప్రమాదంలో గాయపడి వైద్యశాలకు వస్తే కర్నూలు ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. దీంతో క్షతగాత్రులను అద్దెవాహనాల్లో కర్నూలుకు తరలిస్తున్నారు. రాత్రివేళ ప్రమాదాలు జరిగితే డ్యూటీ వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. నర్సుల ద్వారా ఫోన్‌చేసి డ్యూటీ డాక్టర్‌ను పిలిపించుకోవాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు.

అత్యవసరమైతేనే రెఫర్ చేస్తాం

క్షతగాత్రులు, రోగులకు సాధ్యమైనంతవరకు ఇక్కడే వైద్యం చేస్తాం. ఎక్స్ రే యూనిట్ సంవత్సరం నుంచి పనిచేయక పోవడంతో తప్పని సరి పరిస్థితిల్లో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి రెఫర్‌చేస్తున్నాం.

- డాక్టర్ సుజాత

‘సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి’



పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

బేతంచెర్ల, జనవరి 3: ఆలూరులో 21వ తేదీ జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎల్లయ్య, మండల కార్యదర్శి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. మహాసభలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గఫూర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు షడ్రక్, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రామాంజనేయులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వేణుగోపాల్, రామాంజనేయులు, వెంకటసుబ్బయ్య, నీలకంఠం, రహ్మతుల్లా పాల్గొన్నారు.

సీతా రామాపురంలో వైద్యశిబిరం

బేతంచెర్ల, జనవరి 3: మై క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సీతారామాపురంలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ రాజునాయక్ 90 మందికి బీపీ, షుగర్, ఇతర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావంతో సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మైక్యూర్ హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రోగిని పరీక్షిస్తున్న రామునాయక్

విద్యార్థులకు అభినందన



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బనగానపల్లె, జనవరి 3: బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయుడు రమణయ్య తెలిపారు. అవుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కోవెలకుంట్ల జోనల్ స్థాయి క్రీడల్లో అండర్-17 విభాగంలో బనగానపల్లె బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీలో విన్నర్స్‌గా, వాలీబాల్‌లో రన్నర్స్‌గా, అండర్-14 విభాగంలో వాలీబాల్‌లో విన్నర్స్‌గా, సాఫ్ట్‌బాల్‌లో రన్నర్స్‌గా, అండర్-17 క్రీడల్లో శ్రీనివాసులు 400 మీటర్ల పరుగు పందెంలో నాలుగవ బహుమతి, రిలే రేస్‌లో 3వ బహుమతి అందుకున్నారన్నారు. విద్యార్థుల విజయానికి కారణమైన బాస్కర్‌రెడ్డిని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, కొండయ్య, రామచంద్రమూర్తి, యాగంటప్ప, నాగరాజు, మాధవస్వామి, గోవింద పాల్గొన్నారు.

జోనల్ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

ఇటీవల అవుకులో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో కైప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని హెచ్‌ఎం సోమశేఖర రెడ్డి తెలిపారు. అండర్-17 విభాగంలో బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను హెచ్‌ఎం అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు హరికృష్ణ, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్ రావు, రామకోటి, ఖాన్, ఉపాధ్యాయినులు కృష్ణవేణి, సంయుక్తరాణి పాల్గొన్నారు.

జోనల్ క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

అవుకు, జనవరి 3: జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో అవుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు జోనల్ చైర్మన్ నాగమణి తెలిపారు. డిసెంబర్ 29, 30, 31వ తేదీల్లో అవుకులో నిర్వహించిన అండర్-14 హ్యాండ్‌బాల్ విభాగంలో విన్నర్స్‌గా, ఫుట్‌బాల్, హాకీ, చెస్ విభాగాల్లో రన్నర్స్‌గా, అండర్ -17 హాకీ విభాగంలో విన్నర్స్‌గా, సాఫ్ట్‌బాల్ విభాగంలో రన్నర్స్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

'సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి'

బనగానపల్లె, జనవరి 3: మండలంలోని యనకండలో సర్పంచు పద్మావతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో మండల ప్రత్యేక అధికారి సోమశేఖర రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివలక్ష్మి, ఎంపీడీవో వెంకటరెడ్డి, వ్యవసాయాధికారి విజయకుమార్, మండల ఇంజనీర్ నాగ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ పుల్లయ్య, ఈ సందర్భంగా గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీసీ

సంజామల, జనవరి 3: అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తిస్తాయని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కమలపురిలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు అయిన సమావేశంలో మాట్లాడారు. కమలపురిలో నీరు-చెట్టు పథకానికి రూ.70లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20లక్షలు వెచ్చించామన్నారు. రూ.80 లక్షలతో గ్రామంలో మరికొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయిస్తామన్నారు. చంద్రన్న బీమాను చాలా మంది ప్రజలకు బీమా చేయించకపోవడంపై మండిపడ్డారు. పనితీరు మార్చుకోకపోతే వేటు తప్పదని వెలుగు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ రామకృష్ణారెడ్డి, నోడల్ అధికారి సత్యనారాయణ రావు, తహసీల్దారు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దారు విజయకుమార్, ఎంపీడీవో మురళీకళ్యాణి, ఆయా శాఖలాధికారులు, మండల టీడీపీ కన్వీనర్ మద్దిలేటిరెడ్డి, జయమ్మ, సర్పంచులు తులసిరెడ్డి, హుస్సేని పాల్గొన్నారు.

బనగానపల్లె మండలంలో..



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె రూరల్, జనవరి 3: మండలంలోని ఎర్రగుడి, హుస్సేనాపురం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ముందుగా ఎర్రగుడికి చేరుకున్న ఎమ్మెల్యే ఎస్సీ కాలనీలో రూ.6లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, మురుగు కాలువలను ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడారు. గ్రామంలో రూ.1.50 కోట్లతో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తామన్నారు. అనంతరం ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ సాలమ్మ, జడ్పీటీసీ రాజగోపాల్, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సోమశేఖర రెడ్డి, తహసీల్దారు నూకరాజు, సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలో..



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ

కోవెలకుంట్ల, జనవరి 3: మండలంలోని లింగాల, వల్లంపాడు గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ కొండారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ మాట్లాడుతూ లింగాలలో 12, వల్లంపాడులో 7 రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. వాటికి సంక్రాంతి చంద్రన్న కానుక అందజేశారు. అనంతరం పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో లింగాల సర్పంచు అరుంధతి, వల్లంపాడు సర్పంచు బాల తిమ్మయ్య, ఎంపీటీసీ రమాదేవి, టీడీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, నాయుడు, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అవుకు మండలంలో..



ఉప్పలపాడులో గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి

అవుకు, జనవరి 3: మండలంలోని ఉప్పలపాడులో ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, శింగనపల్లెలో తహసీల్దారు సంజీవయ్య న్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పలపాడులో పింఛన్ల కోసం 23, గృహాల కోసం 32, రేషన్‌కార్డుల కోసం 10 దరఖాస్తులు వచ్చాయి. శింగనపల్లెలో గృహాల కోసం 78, పింఛన్ల కోసం 28, రేషన్‌కార్డుల కోసం 17, వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం ఒక దరఖాస్తు అందాయి. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సుభద్ర, ఈవోపీఆర్డీ వెంకటరంగ నాయక్, వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బేతంచెర్ల మండలంలో..



గుడ్లు ఇవ్వడం లేదని నోడల్ అధికారికి ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బేతంచెర్ల, జనవరి 3: మండల పరిధిలోని తవిశికొండ, గూటుపల్లెలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు బాలామృత, పోషకాహారం సరిగా వస్తున్నాయా? అని అంగన్‌వాడీ కార్యకర్తలు అరుణకుమారి, రాజేశ్వరిలను అడిగారు. తమ కేంద్రాలకు కోడిగుడ్లు వారానికి 600 రావాల్సి ఉండగా కేవలం 250 మాత్రమే వస్తున్నాయన్నారు. మొత్తం 28 మంది కొత్త రేషన్‌కార్డులకు, 45 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరయ్యాయని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు అంజనాదేవి, ఎంపీడీవో మోహన్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌కుమార్ జడ్పీటీసీ పద్మావతి, ఎంపీపీ క్రిష్ణమ్మ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల, జనవరి 3: మండల పరిధిలోని బెలుంశింగవరంలో ఎంపీడీవో శోభారాణి, బెలుంలో తహసీల్దారు ఆంజనేయులు ఆధ్వర్యంలో జన్మభూమి- గ్రామ సభలు నిర్వహించారు. బెలుం గ్రామ సభకు ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కారానికే ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. బెలుంలో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో శ్మశానం అభివృద్ధి చేయిస్తున్నారు. అర్హులకు ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయిస్తానన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మాణం, తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రధానోపాధ్యాయురాలు వినతిపత్రం అందించారు. గర్భిణులకు సీమంతం చేశారు. చిన్న పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. కొత్తగా మంజూరు అయిన రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు లక్ష్మమ్మ, ఎంపీటీసీ శీలయ్య, డిప్యూటీ తహసీల్దారు పకూర్అహ్మద్, ఆర్ఐ శివరామారావు, వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ వాసుదేవరెడ్డి, పశువైద్యాధికారి రాఘవేంద్ర, ఈవోఆర్డీ విజయరాజు పాల్గొన్నారు.



బెలుం జన్మభూమిలో మాట్లాడుతున్న పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి

వాహనాలు ఢీ కొట్టడంతో 19 గొర్రెలు మృతి

కోవెలకుంట్ల, జనవరి 3: కోవెలకుంట్ల - జమ్మలమడుగు రహదారిలోని గుళ్లదుర్తి గ్రామ రహదారిలోని మలుపు వద్ద బుధవారం తెల్లవారుజామున సుమో ఢీ కొని 10 గొర్రెలు, లారీ ఢీ కొని 9 గొర్రెలు మృతి చెందాయి. ఉయ్యాలవాడ మండలం సర్వీపల్లె గ్రామానికి చెందిన మద్దిలేటి, బేతంచెర్ల మండలం తవిశికొండ గ్రామం నుంచి గొర్రెల మందతో స్వగ్రామం సరిపల్లెకు రహదారి వెంట వెళ్తుండగా గుళ్లదుర్తి గ్రామ జమ్మలమడుగుకు వెళ్లే సుమో ఢీ కొని 10 గొర్రెలు, జమ్మలమడుగు నుంచి కోవెలకుంట్లకు వెళ్లే లారీ ఢీ కొని 9 గొర్రెలు మృతి చెందాయి. సుమో వాహనదారులు గొర్రెల యజమాని మద్దిలేటికి డబ్బు చెల్లించారు. ఎస్ఐ శ్రీధర్ ఘటనా స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయ బృందం

అవుకు, జనవరి 3: మండలంలోని కునుకుంట్ల ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు శివరంగయ్య బుధవారం తెలిపారు. ఆమె చిత్రపటానికి టీడీపీ గ్రామ నాయకుడు శివారెడ్డి, ఉపాధ్యాయ బృందం పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శివరంగయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసిన సావిత్రిబాయి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు రేణుకబాయిని సత్కరించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం రఘునాథ్, ఉపాధ్యాయుడు రమేష్ పాల్గొన్నారు.

సంజామల మండలంలో..

సంజామల, జనవరి 3: మండలంలోని నొస్సం, సంజామల ఉన్నత పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయి పూలేజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నొస్సం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు అయిన సమావేశంలో ఉపాధ్యాయుడు బాబు మాట్లాడారు. భారతదేశం మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె అభ్యుదయరాలు, సంఘ సంస్కర్తగా సమాజానికి విశేష సేవలందించారన్నారు. ఆమె జన్మదినాన్ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు పూలు, పండ్లు, బహుమతులతో సత్కరించారు. సంజామలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, రాఘవయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.